RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 350, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 25 - మార్చి - 2026 , వెల రూ.5/-

## తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో

# ముందుకు వెళుతున్నాం

### మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు పునరావాసం కల్పిస్తాం

- ఉసిగొల్పే వాళ్ల ఉచ్చులో పడొద్దు.. పార్టీలు అపోహలు సృష్టించకూడదు
- మీరు సలహాలు ఇస్తే తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాం..
- అందరం కలిసి హైదరాబాద్‌ను అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం



హైదరాబాద్: ఎంతో ఘన చరిత్ర ఉన్న హైదరాబాద్‌లో మానవ తప్పిదాలతో సమస్యలు వస్తున్నాయి. నగరంలో వాహనాల సంఖ్య పెరిగింది. అందుకు తగ్గట్టుగా పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. సికింద్రాబాద్, చర్లపల్లి రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేశాం. తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అని మూడు జోన్లుగా మిగతా.. 2లో



2లో

## ఆంబోతుల కొట్లాటలో సామాన్యులే బలి: కేటీఆర్

- రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ సిలిండర్ల కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది
- అంతర్జాతీయ పరిణామాల సాకుతో సామాన్యులకు సిలిండర్లు దొరకకుండా చేస్తున్నారు
- కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని అబద్ధాలు చెబుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం పెట్రోలియం శాఖ తమ పరిధిలో లేదని తప్పించుకుంటోంది

## పశ్చిమాసియా పరిస్థితులు... రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రకటన

ఆయా దేశాల్లో చిక్కుకున్న మనవారిని సురక్షితంగా తీసుకువచ్చాం

- అక్కడ యుద్ధం జరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక సమస్యలు వస్తున్నాయి
- ఇంధన సంక్షోభానికి దారితీసిందని ఆందోళన వ్యక్తం
- ప్రస్తుతం మనకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయి



ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆయా దేశాల్లో చిక్కుకున్న మనవారిని సురక్షితంగా తీసుకువచ్చామని తెలిపారు. మిగతా.. 2లో

## మతం మారితే ఎస్సీ, ఎస్టీ హోదా రద్దు..

### సుప్రీంకోర్టు కీలక తీర్పు



ఢిల్లీ: షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ) లేదా షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) చెందిన వారు క్రైస్తవం, ఇస్లాం వంటి ఇతర మతాల్లోకి మారితే, వారికి రాజ్యాంగబద్ధంగా లభించే కుల హోదా, రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించవని మిగతా.. 2లో



2లో

## 'జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్రంతో ఏపీ ప్రభుత్వం ఎంఓయూ...

ఎన్నికల హామీల్లో ఇది కూడా ఒకటన్న చంద్రబాబు

- 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 'హర్ ఘర్ జల్' (ప్రతి ఇంటికి కుళాయి నీరు) లక్ష్యం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి

# మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం

### ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఓ దిక్సూచి

- ★ డబుల్ ఇంజన్ సర్కారుతోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ సాధ్యం
- ★ ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రతీ రంగంలో, ప్రతీ ప్రాంతంలో మార్పు తెచ్చి చూపిస్తున్నాం
- ★ ఉత్తరాంధ్రలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ రాకతో గొప్ప ముందడుగు వేశాం



అమరావతి: ఏపీలో ప్రతిష్ఠాత్మకమైన ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద శంకస్థాపన జరగడం తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు మిగతా.. 2లో

## మోదీ నిర్ణయాధికారంపై ట్రంప్ కు కూడా అవగాహన ఉంది: రాహుల్ గాంధీ వ్యంగ్యం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు



జాతీయ ప్రయోజనాలకు బదులుగా అది ప్రధాని "వ్యక్తిగత విదేశాంగ విధానం"గా మారిపోయింది

'ప్రధాని రాజీపడితే, మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్లే. ఈ విషయం అందరికీ స్పష్టంగా కనిపిస్తోంది"

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మిగతా.. 2లో

## ఎల్బీనగర్-హయత్‌నగర్ ఎలివేటెడ్ కారిడార్..

- హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉంది
- తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం
- ఎల్బీనగర్ దాటిన తర్వాత పనామా వద్ద ఫ్లైఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధన్యవాదాలు



హైదరాబాద్: ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తర్వాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ మిగతా.. 2లో

## అమెరికా మా షరతులకు అంగీకరిస్తేనే యుద్ధం ఆగుతుంది: ఇరాన్



2లో

అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల విషయంలో కీలక పరిణామం

అమెరికా మెత్తబడినప్పటికీ ఇరాన్ మాత్రం తన వైఖరిని స్పష్టం

## అగ్నిప్రమాదాల వెనుక కుట్ర?

### సీఎం చంద్రబాబు వ్యక్తం చేసిన ప్రధాన సందేహాలు

- ★ రాయపూడి ఘటనపై సీఎం చంద్రబాబు హైలెవల్ రివ్యూ!
- ★ రాజధాని ప్రాంతంలో సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేసేలా ఈ భేటీలో కీలక నిర్ణయాలు



అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగవంతం అవుతున్న తరుణంలో, వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. రాయపూడిలోని హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ ప్రాంతంలో మేఘా సంస్థకు చెందిన భారీ ప్లాస్టిక్ పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... మిగతా.. 2లో



## ఆర్డీటీ సేవలపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన

- (ఆర్డీటీ) సేవలు ఇకపై నిరంతరాయంగా కొనసాగనున్నాయి
- ఆర్డీటీకి విదేశీ విరాళాల స్వీకరణకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి
- పేదల ఇళ్ల నిర్మాణం, నిరుపేద పిల్లల చదువు, ఉపాధి, వైద్యం వంటి రంగాల్లో ఆర్డీటీ చేస్తున్న కృషిని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలకు వివరించాం
- ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు ప్రధాని మోదీకి, హోంమంత్రి అమిత్ షాతో పాటు కేంద్ర ప్రభుత్వ అధికారులకు లోకేశ్ కృతజ్ఞతలు మిగతా.. 2లో

2లో

## అసెంబ్లీ ఎన్నికల పోరు

బెంగాల్‌లో దీదీ హ్యాట్రిక్.. తమిళనాట స్టాలిన్ జోరు!




- దేశంలోని నాలుగు కీలక రాష్ట్రాలు, యూటీ అసెంబ్లీ ఎన్నికల వేడి
- కేరళలో మాత్రం హోరాహోరీ పోరు తప్పదని ఈ సర్వేలు స్పష్టం
- పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అధికార పార్టీలే తిరిగి పీఠం

## 'జల్ జీవన్ మిషన్ 2.0'పై కేంద్రంతో
# ఏపీ ప్రభుత్వం ఎంఓయూ...

ఎన్నికల హామీల్లో ఇది కూడా ఒకటన్న చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించే బృహత్తర లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'జల్ జీవన్ మిషన్ (జేజేఎం) 2.0' అమలు కోసం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 'హర్ ఘర్ జల్' (ప్రతి ఇంటికీ కుళాయి నీరు) లక్ష్యాన్ని సాకారం చేసేలా కేంద్రం, ఏపీ మధ్య ఈ ఒప్పందం జరిగింది. ఢిల్లీలోని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ హాజరుకాగా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ ద్వారా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి అశోక్ కుమార్ మీనా, ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. జల్ జీవన్ మిషన్ 2028 వరకు పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రతి ఇంటికీ సురక్షితమైన, స్థిరమైన తాగునీటిని అందించాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు" అని అన్నారు. ఇదే సమయంలో, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ వర్చువల్‌గా మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు జేజేఎం 2.0కు అనుమతి ఇచ్చామని తెలిపారు. "ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంపై ప్రధాని మోదీతో సంప్రదించారు. ఈ మిషన్ పొడిగింపు కోసం ఆయన చేసిన ప్రతిపాదనకు ధన్యవాదాలు. మొదటి దశలో 16 కోట్ల గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇచ్చాం. మిగిలిన 3 కోట్ల ఇళ్లకు సురక్షిత నీటిని అందించాల్సి ఉంది" అని ఆయన వివరించారు. ఏపీలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు ద్వారా మహిళల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ తాజా ఎంఓయూతో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో కుళాయి నీటి నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయనున్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థల ఆపరేషన్, మెయింటెనెన్స్‌కు ఏపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగానే నిర్వహణ బాధ్యతలను పంచాయతీలకు అప్పగించనుంది. త్వరలోనే ఏపీలోని జిల్లా కలెక్టర్లతో వర్చువల్ సమావేశం ఏర్పాటు చేసి, ప్రాజెక్టు లక్ష్యాలను నిర్దేశించనున్నామని కేంద్ర మంత్రి పాటిల్ తెలిపారు. జల్ జీవన్ మిషన్ విజయవంతానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని, దీనిని ఏపీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2047 నాటి 'వికసిత భారత్' లక్ష్యం నెరవేరాలంటే ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు చేరడం అత్యంత కీలకమని ఆయన నొక్కిచెప్పారు.

# అగ్నిప్రమాదాల వెనుక కుట్ర?

మొదటి పేజి తరువాయి

ఇది కేవలం ప్రమాదమా లేక ఎవరైనా కావాలని చేస్తున్న కుట్రనా అనే కోణంలో సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు.

సీఎం చంద్రబాబు వ్యక్తం చేసిన ప్రధాన సందేహాలు

రాజధాని ప్రాంతంలో గత కొద్ది రోజులుగా మూడు సార్లు ఇలాంటి ప్రమాదాలు జరగడం యాదృచ్ఛికం కాదని సీఎం అభిప్రాయపడ్డారు. వివిధ కాంట్రాక్టు సంస్థలకు చెందిన కోట్లాది రూపాయల విలువైన నిర్మాణ సామగ్రి కాలిపోవడం వెనుక ఏదైనా లోతైన కుట్ర ఉందేమో తేల్చాలని చెప్పారు. వెలగపూడి సీడ్ యాక్సిస్ రోడ్ వద్ద కూడా గతంలో ఇలాగే పైపులు అగ్నికి ఆహుతయ్యాయని, ఇప్పటి వరకు ఇలాంటి ఘటనలు మూడు జరిగాయని, ఇది ఉద్దేశపూర్వక చర్యగా కనిపిస్తోందని అధికారులు ప్రాథమిక సమాచారం అందించారు. సీఆర్డీఏ అధికారులు, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాజధాని ప్రాంతంలో సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేసేలా ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

రాయపూడిలో అసలేం జరిగింది?

అఖిల భారత సర్వీస్ అధికారుల కోసం నిర్మిస్తున్న నివాస సముదాయాల సమీపంలో నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా తగులబడ్డాయి. ఆకాశాన్ని అంటేలా ఎగిసిపడిన మంటలను చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఫైర్ ఇంజన్లు రంగంలోకి దిగి మంటలను అదుపు చేసినప్పటికీ, అప్పటికే భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.

# మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం



అమరావతి: ఏపీలో ప్రతిష్ఠాత్మకమైన ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద శంకస్థాపన జరగడం తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు నేడు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఓ దిక్సూచి అని అభివర్ణించారు. డబుల్ ఇంజన్ సర్కారుతోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ సాధ్యమైందంటూ ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. "మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం. ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రతీ రంగంలో, ప్రతీ ప్రాంతంలో మార్పు తెచ్చి చూపిస్తున్నాం. ఉత్తరాంధ్రలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ రాకతో గొప్ప ముందడుగు వేశాం. 21 నెలల క్రితం కబ్జాలు, కూల్చివేతలు, కేసులతో అభద్రత, భయం, మానసిక క్షోభతో అల్లాడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో... నేడు అభివృద్ధి, అవకాశాలు, ఆకాంక్షలతో అన్ని చోట్లా ఆనందాన్ని, భవిష్యత్ పై భరోసాను తీసుకువచ్చాం. ఆంధ్రుల హక్కు అని పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ మన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిస్తే... ఇప్పుడు అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు అవుతున్న ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా పరిశ్రమ ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు నూతన దిక్సూచి అవుతుంది. రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏర్పాటు అవుతున్న ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్రను ఉక్కు ఆంధ్రాగా మారుస్తుంది. ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో ఉక్కు రంగంలో ఏపీ దేశంలో అత్యున్నత స్థానానికి చేరుకుంటుంది. గౌరవ ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లనే 21 నెలల్లో ఇంత పెద్ద ప్లాంట్‌ను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. ప్లాంట్‌కు అవసరమైన ముడి ఖనిజం సరఫరా నుంచి అనుమతుల వరకు కేంద్రం వేగవంతమైన, సానుకూల నిర్ణయాలతో ప్రతి దశలోనూ ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది. డబుల్ ఇంజన్ సర్కారు ప్రగతిశీల నిర్ణయాల వల్లనే ఈ ప్రాంతంలో ఒక స్టీల్ సిటీ నిర్మితమవుతోంది. యువతకు లక్షల సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయి. వచ్చే మూడేళ్లలోనే ఈ ప్రాంతంలో అన్ని రంగాల్లో, అన్ని విధాలా అభివృద్ధి ఫలాలు అందుతాయి. భారతదేశంలోనే అతి పెద్ద స్టీల్ ప్లాంట్‌కు అడుగులు పడిన సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు" అంటూ సీఎం చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.

## మోదీ నిర్ణయాధికారంపై ట్రంప్ కు
## కూడా అవగాహన ఉంది: రాహుల్ గాంధీ వ్యంగ్యం

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా బలహీనపడిందని, జాతీయ ప్రయోజనాలకు బదులుగా అది ప్రధాని "వ్యక్తిగత విదేశాంగ విధానం"గా మారిపోయిందని ఆయన ఆరోపించారు. మంగళవారం నాడు పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రధాని రాజీపడితే, మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్లే. ఈ విషయం అందరికీ స్పష్టంగా కనిపిస్తోంది" అని రాహుల్ అన్నారు. ప్రధాని మోదీ నిర్ణయాధికారంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వంటి ప్రపంచ నాయకులకు కూడా అవగాహన ఉందని ఆయన ఎద్దేవా చేశారు. పార్లమెంటులో ప్రధాని చేసిన ప్రసంగం అసంబద్ధంగా ఉందని, దేశ ప్రధాని హోదాకు తగ్గట్లుగా అది లేదని విమర్శించారు. ప్రభుత్వ విధానాల వల్ల రాబోయే రోజుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనున్నారని రాహుల్ హెచ్చరించారు. "ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఎల్‌పీజీ, పెట్రోల్, ఎరువులు.. ఇలా అన్నింటి ధరలు పెరిగి ప్రజలు నష్టపోతారు" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేస్తూ, ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొన్నారో వారు మర్చిపోయారని విమర్శించారు. బుధవారం జరగనున్న అఖిలపక్ష సమావేశాన్ని స్వాగతించినప్పటికీ, కేరళలో ముందే ఖరారైన కార్యక్రమం ఉన్నందున తాను హాజరు కాలేనని రాహుల్ స్పష్టం చేశారు. "అమెరికా, ఇజ్రాయెల్ ఏం చెబితే ప్రధాని మోదీ అదే చేస్తారని నేను రాసివ్వగలను. ఆయన ఎప్పటికీ భారత ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోలేరు" అని రాహుల్ గాంధీ తీవ్రంగా ఆరోపించారు. ఇదే విషయాన్ని ఆయన తన 'ఎక్స్' ఖాతాలో కూడా పోస్ట్ చేశారు.

# మతం మారితే ఎస్సీ, ఎస్టీ హోదా రద్దు..

మొదటి పేజి తరువాయి

సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మత మార్పిడి తర్వాత కూడా పాత కుల హోదాను కొనసాగించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎస్సీ హోదా అనేది కేవలం హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలకు చెందిన వారికే వర్తిస్తుందని ధర్మాసనం గుర్తు చేసింది. చారిత్రకంగా ఎదుర్కొన్న సామాజిక వెనుకబాటుతనం, అంటరానితనం వంటి తీవ్రమైన వివక్ష ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఒక వ్యక్తి వేరే మతంలోకి మారినప్పుడు, అతను ఆ మతంలోని సామాజిక నిర్మాణంలోకి వెళతాడని, పాత కులంతో ముడిపడిన వివక్షకు గురయ్యే అవకాశం ఉండదని కోర్టు అభిప్రాయపడింది. ఈ తీర్పు నేపథ్యంలో, ఇకపై మత మార్పిడి చేసుకున్న ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో జనరల్ కేటగిరీ కిందనే పరిగణించబడతారు. వారికి ప్రత్యేక రిజర్వేషన్ ప్రయోజనాలు లభించవు. చట్ట ప్రకారం మతం మారడం అంటే, ఆ వ్యక్తి తన పూర్వపు కుల మూలాలను వదులుకున్నట్లేనని కోర్టు తేల్చి చెప్పింది. ఈ తీర్పు రిజర్వేషన్ల అమలుపై భవిష్యత్తులో గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనివల్ల రిజర్వేషన్ల దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని కొందరు భావిస్తుండగా, మతం మారినంత మాత్రాన వ్యక్తుల ఆర్థిక, సామాజిక స్థితిగతుల్లో మార్పు రాదని, వారికి రిజర్వేషన్లు కొనసాగించాలనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

## అమెరికా మా షరతులకు అంగీకరిస్తేనే యుద్ధం ఆగుతుంది

ఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌లోని ఇంధన మౌలిక సదుపాయాలపై పక్కా ప్రణాళికతో చేయాలనుకున్న సైనిక దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే, అమెరికా మెత్తబడినప్పటికీ ఇరాన్ మాత్రం తన వైఖరిని స్పష్టం చేసింది. తమపై విధించిన అన్ని ఆంక్షలను ఎత్తివేసి, జరిగిన నష్టానికి పరిహారం చెల్లించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేసింది. ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "గత రెండు రోజులుగా ఇరాన్‌తో జరిపిన చర్చలు ఫలవంతంగా సాగుతున్నాయి. ఈ చర్చల స్ఫూర్తితో ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై చేపట్టాల్సిన సైనిక దాడులను 5 రోజుల పాటు వాయిదా వేయాలని ఆదేశించాను" అని ట్రంప్ పేర్కొన్నారు. చర్చల పురోగతిని బట్టి తదుపరి నిర్ణయం ఉంటుందని ఆయన సంకేతాలిచ్చారు. ట్రంప్ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే ఇరాన్ సుప్రీం లీడర్ సైనిక సలహాదారు మొహ్సెన్ రెజాయీ స్పందించారు. 'న్యూస్18' కథనం ప్రకారం... "మాపై విధించిన ఆంక్షలు పూర్తిగా ఎత్తివేసి, మాకు జరిగిన నష్టాన్ని పరిహారంగా చెల్లించే వరకు యుద్ధం కొనసాగుతుంది" అని ఆయన అన్నారు. అంతేగాక ఇరాన్ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోదని అంతర్జాతీయ హామీ కూడా కావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య శాంతి స్థాపన ప్రక్రియ సంక్లిష్టంగానే ఉందని స్పష్టమవుతోంది.

## ఆంబోతుల కొట్లాటలో సామాన్యులే బలి: కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ సిలిండర్ల కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ క్రమంలో గన్‌పార్కు వద్ద కేటీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో వినూత్నంగా నిరసన తెలిపారు. అంతర్జాతీయ పరిణామాల సాకుతో సామాన్యులకు సిలిండర్లు దొరకకుండా చేస్తున్నారని, గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి దాపురించిందని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని అబద్ధాలు చెబుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం పెట్రోలియం శాఖ తమ పరిధిలో లేదని తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. వీరిద్దరి వైఖరి "ఆంబోతుల కొట్లాటలో లేగదూడలు బలైనట్లు" సామాన్య ప్రజల పాలిట శాపంగా మారిందని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో గ్యాస్ సిలిండర్ బరువును 14 కిలోల నుంచి 10 కిలోలకు తగ్గించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, ఇది ప్రజల జేబులకు చిల్లు పెట్టడమేనని ఆయన ఆరోపించారు. గ్యాస్ సరఫరాపై నెలకొన్న అయోమయాన్ని తొలగించేలా ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, కేంద్రం వెంటనే జోక్యం చేసుకుని కొరత తీర్చాలని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను
## సిగ్గులేకుండా వారి ఖాతాలో వేసుకుంటున్నారు

హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గులేకుండా తమ ఖాతాలో వేసుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక దానికి పాతరేశారని మండిపడ్డారు. తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నయవంచన చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందన్న డిమాండ్లతో అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీఆర్ఎస్ విద్యార్థి నేతలను అరెస్టు చేయడం దుర్మార్గమని కేటీఆర్ అన్నారు. బడ్జెట్ సమావేశాల సమయంలోనైనా నిధులు విడుదల చేయాల్సిందిపోయి, ప్రశ్నించిన గొంతుకలపై ఉక్కుపాదం మోపడం రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణాన్ని తలపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీల అమలు కోసం విద్యార్థులు అసెంబ్లీని ముట్టడించాల్సిన దుస్థితిని కల్పించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలని హితవు పలికారు. విద్యాశాఖ మంత్రిగా కూడా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యం వల్లే రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పేద విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో 127 మంది విద్యార్థులు మరణించినా ముఖ్యమంత్రిలో కనీస చలనం లేదని, ఇప్పటివరకు దానిపై స్పందించకపోవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

## తప్పుడు కేసులు పెరిగిపోతున్నాయి...
# కేంద్ర, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు

ఢిల్లీ: దేశవ్యాప్తంగా క్రిమినల్ న్యాయ వ్యవస్థలో పెరుగుతున్న తప్పుడు ఫిర్యాదులు, కల్పిత ఆరోపణలు, నకిలీ సాక్ష్యాల సమస్యపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం.. న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై విచారణ జరిపి ఈ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసులో తదుపరి విచారణ మే 11న జరిగే అవకాశం ఉంది. భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), 2023లోని సెక్షన్లు 215, 379లను ఉన్నది ఉన్నట్లుగా అన్వయించడం వల్ల పలు శిక్షాస్మృతి నిబంధనలు నీరుగారిపోతున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనివల్ల కొందరు వ్యక్తులు పోలీస్ స్టేషన్లను తప్పుడు ఎఫ్ఐఆర్‌లతో, కోర్టులను తప్పుడు కేసులతో ముంచెత్తుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం తప్పుడు కేసుల బాధితులు నేరుగా న్యాయపోరాటం చేసేందుకు కోర్టు నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి కావడం, జవాబుదారీతనానికి ఇది అడ్డంకిగా మారిందని పిటిషనర్ వాదించారు. తప్పుడు కేసుల బెదిరింపుల వల్ల అమాయకులు తీవ్రంగా నష్టపోతున్నారని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని పిటిషన్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లాలో ఒక కుటుంబం తప్పుడు కేసుల బెదిరింపులతో ఆత్మహత్య చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో, తప్పుడు కేసుల బాధితులు నేరుగా కోర్టు అనుమతితో ఫిర్యాదు చేసేలా బీఎన్ఎస్ఎస్ చట్టంలోని నిబంధనలకు సరైన భాష్యం చెప్పాలని పిటిషనర్ కోరారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా అడ్డుకోవాలని, అమాయక పౌరులను కాపాడేందుకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పశ్చిమాసియా సంక్షోభం...
## పాకిస్థాన్ మధ్యవర్తిత్వం అంతా వట్టిదేనా..!

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలను చల్లార్చేందుకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహిస్తోందంటూ వస్తున్న వార్తలను రాజకీయ విశ్లేషకుడు తెహసీన్ పూనావాలా తీవ్రంగా ఖండించారు. ఇదంతా పూర్తిగా 'ఫేక్ న్యూస్' అని ఆయన కొట్టిపారేశారు. ఇలాంటి నిరాధార వార్తలను ఎవరూ నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ, "పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేస్తుందనే వార్తను ప్రచురించిన వారు పాక్ కు చెందిన వారై ఉంటారు. ఇది నమ్మశక్యం కాని విషయం" అని పూనావాలా ఘాటుగా వ్యాఖ్యానించారు. ఓవైపు అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) నుంచి ఆర్థిక సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్న పాకిస్థాన్, ఇంతటి పెద్ద వివాదంలో మధ్యవర్తిగా ఎలా వ్యవహరిస్తుందని ఆయన ప్రశ్నించారు. అమెరికా, చైనా, సౌదీ అరేబియా వంటి దేశాలపై పాక్ ఆధారపడి ఉందని, అలాంటిది ఈ దేశాల మధ్య ఉన్న విభేదాల్లో తలదూర్చే స్థాయి పాకిస్థాన్ కు ఉందా?" అని సందేహం వ్యక్తం చేశారు. "కొన్నేళ్ల క్రితం ఇరాన్, పాకిస్థాన్‌లు ఒకరిపై ఒకరు క్షిపణులు ప్రయోగించుకున్నాయి. ఇటీవలే రంజాన్ మాసంలో ఆఫ్ఘనిస్థాన్‌పై పాక్ బాంబుల వర్షం కురిపించింది. ఇలాంటి చరిత్ర ఉన్న దేశం శాంతి కోసం మధ్యవర్తిత్వం ఎలా చేస్తుంది?" అని పూనావాలా విమర్శించారు. ఒకవేళ నిజంగా మధ్యవర్తిత్వం చేస్తుంటే, దాన్ని బహిరంగంగా ఎందుకు ప్రచారం చేసుకుంటారని ఆయన నిలదీశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మధ్యవర్తిత్వం వహించే సత్తా కేవలం ఖతార్, ఒమన్, భారత్‌లకు మాత్రమే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ప్రపంచం కోరుకోవడం లేదని, చమురు సంక్షోభానికి ముగింపు పలికేందుకు భారత్ సహా అన్ని దేశాలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అసెంబ్లీ ఎన్నికల పోరు

బెంగాల్‌లో దీదీ హ్యాట్రిక్.. తమిళనాట స్టాలిన్ జోరు!

ఢిల్లీ: దేశంలోని నాలుగు కీలక రాష్ట్రాలు, యూటీ అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ, పలు సంస్థలు నిర్వహించిన ఒపీనియన్ పోల్స్ ఆసక్తికర ఫలితాలను వెల్లడించాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అధికార పార్టీలే తిరిగి పీఠమెక్కనుండగా, అస్సాంలో బీజేపీ కూటమి అధికారాన్ని నిలబెట్టుకోనుంది. అయితే, కేరళలో మాత్రం హోరాహోరీ పోరు తప్పదని ఈ సర్వేలు స్పష్టం చేస్తున్నాయి.

బెంగాల్‌లో మమత హ్యాట్రిక్..

'వోట్ వైబ్' సంస్థ సర్వే ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోంది. మొత్తం 294 స్థానాలున్న రాష్ట్రంలో టీఎంసీ 184 నుంచి 194 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేసింది. గట్టి పోటీ ఇస్తుందనుకున్న బీజేపీ 98 నుంచి 108 స్థానాలతో సరిపెట్టుకోవచ్చని, లెఫ్ట్ పార్టీలు 1 నుంచి 3 సీట్లకే పరిమితమవుతాయని పేర్కొంది.

తమిళనాట డీఎంకే క్లీన్ స్వీప్..

'అగ్ని న్యూస్ సర్వీస్ (ఏఎన్ఎస్)' సర్వే ప్రకారం, తమిళనాడులో ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే కూటమి క్లీన్ స్వీప్ చేయనుంది. మొత్తం 234 స్థానాలకు గానూ డీఎంకే కూటమి ఏకంగా 180 సీట్లు కైవసం చేసుకుంటుందని తెలిపింది. ప్రతిపక్ష అన్నాడీఎంకే-బీజేపీ కూటమి 50 నుంచి 60 స్థానాలకే పరిమితం కానుంది. ఇదే సమయంలో, రాజకీయ రంగ ప్రవేశం చేసిన నటుడు విజయ్ 'టీవీకే' పార్టీ సుమారు 10 శాతం ఓట్లను చీల్చనుండటం గమనార్హం.

అస్సాం, కేరళలో ఇలా..

ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి తన అధికారాన్ని నిలబెట్టుకోనుంది. 'వోట్ వైబ్' సర్వే ప్రకారం.. 126 సీట్లలో ఎన్డీయే 80 నుంచి 90 స్థానాల్లో గెలుపొందనుంది. విపక్ష ఇండియా కూటమికి 29 నుంచి 39 సీట్లు దక్కవచ్చని అంచనా. మరోవైపు, కేరళలో మాత్రం అధికార, విపక్ష కూటముల మధ్య నువ్వా? నేనా? అన్నట్లుగా పోరు సాగనుంది. 'మ్యాట్రిజ్-ఐఏఎన్ఎస్' సర్వే ప్రకారం, 140 స్థానాలున్న కేరళలో అధికార ఎల్డీఎఫ్ కూటమికి 61-71 సీట్లు, యూడీఎఫ్‌కు 58-69 సీట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది.

## ఆర్డీటీ సేవలపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో దశాబ్దాలుగా సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సేవలు ఇకపై నిరంతరాయంగా కొనసాగనున్నాయి. ఈ సంస్థకు ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్ఏ) కింద లైసెన్స్ రెన్యువల్ పూర్తయినట్లు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దీంతో ఆర్డీటీకి విదేశీ విరాళాల స్వీకరణకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు లోకేశ్ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఆర్డీటీ సేవలు నిలిచిపోవని గతంలోనే మాట ఇచ్చానని, ఆ మేరకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపినట్లు వివరించారు. పేదల ఇళ్ల నిర్మాణం, నిరుపేద పిల్లల చదువు, ఉపాధి, వైద్యం వంటి రంగాల్లో ఆర్డీటీ చేస్తున్న కృషిని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలకు వివరించినట్లు తెలిపారు. తమ విజ్ఞప్తి మేరకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని, దీంతో ఆర్డీటీ రెన్యువల్ ప్రక్రియ పూర్తయిందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు ప్రధాని మోదీకి, హోంమంత్రి అమిత్ షాతో పాటు కేంద్ర ప్రభుత్వ అధికారులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే దశాబ్దాలుగా సేవా స్ఫూర్తితో పనిచేస్తున్న ఆర్డీటీ నిర్వాహకులు మాంచో ఫెర్రర్‌కు అభినందనలు తెలిపారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఎల్బీనగర్-హయత్‌నగర్ ఎలివేటెడ్ కారిడార్..

హైదరాబాద్: ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తర్వాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తర్వాత ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో.. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై నారాయణరెడ్డి ప్రశ్నించారు. తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ దాటిన తర్వాత పనామా వద్ద ఫ్లైఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. విజయవాడకు రెండు, మూడు గంటల్లో చేరే విధంగా.. డబుల్‌డెక్కర్ రోడ్డును మంజూరు చేయించుకున్నామన్నారు.

## పశ్చిమాసియా పరిస్థితులు...
## రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రకటన



ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆయా దేశాల్లో చిక్కుకున్న మనవారిని సురక్షితంగా తీసుకువచ్చామని తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ, పశ్చిమాసియా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని అన్నారు. అక్కడ యుద్ధం జరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక సమస్యలు వస్తున్నాయని, ఇంధన సంక్షోభానికి దారితీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. మన దేశంలో ముడి చమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం మనకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపారు. మరోవైపు, హార్మూజ్ జలసంధి మీదుగా భారత చమురు నౌకలు వస్తున్నాయని వెల్లడించారు. ఆ నౌకలు సురక్షితంగా మన పోర్టులకు చేరేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా అక్కడి నుంచి 3.54 లక్షల మంది భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చామని అన్నారు. ఈ దాడుల్లో కొంతమంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారని సభకు తెలిపారు. గల్ఫ్ దేశాలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. సమస్యలకు చర్చలు, సంప్రదింపులే ఏకైక పరిష్కారమని ప్రధాని మోదీ అన్నారు.

# తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం

మొదటి పేజి తరువాయి



రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అని మూడు జోన్లుగా విభజించాం. క్యూర్ పరిధిని సేవా రంగంగా, ప్యూర్‌ను తయారీ కేంద్రంగా, రేర్‌ను వ్యవసాయ ప్రాధాన్యతగా అభివృద్ధి చేయబోతున్నాం. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతం (క్యూర్)లోని కాలుష్య కారక పరిశ్రమలను బయటకు తరలిస్తేం నగరం నివాస యోగ్యంగా మారుతుంది. అందుకే హిల్ట్ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్‌ను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేసే క్రమంలో ఒకే విధమైన పరిపాలన విధానం కోసం మూడు మున్సిపల్ కార్పొరేషన్లు, నాలుగు పోలీసు కమిషనరేట్లు ఏర్పాటు చేశాం. భవిష్యత్ అభివృద్ధి కోసం ఒక రోడ్‌మ్యాప్‌ను తయారు చేశాం..'అని సీఎం తెలిపారు. నల్లగొండ జిల్లా ప్రజల కష్టాలను చూస్తే మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును ఎవరూ అడ్డుకోరు. రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ నగరంలో కాలుష్యం, జంతువుల కళేబరాలు, మనుషుల శవాలతో ఆ నీళ్లు వారికి ప్రాణాంతకంగా మారాయి. ఆ ప్రాంతంలో పండిన పంటలు, బోర్లలో నీళ్లు కూడా పిల్లలపైన విపరీతమైన ప్రభావం చూపిస్తున్నాయి. ఆ సమస్యల నుంచి స్థానికులకు విముక్తి కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాం. మూసీలో శుభ్రమైన నీరు ప్రవహించేలా గోదావరి జలాలు తెస్తున్నాం..'అని ముఖ్యమంత్రి చెప్పారు. 'మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలెవ్వరికీ నష్టం చేయం. నిరాశ్రయులను చేయం. పునరావాసం కల్పిస్తాం. మెరుగైన వసతులు ఏర్పాటు చేసి తరలిస్తాం. ప్రాజెక్టును నిర్మిస్తూనే అక్కడ నష్టపోయే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. విద్య, వైద్యం వంటి సదుపాయాలు కల్పిస్తాం. బఫర్ జోన్‌లో ఉండే వారికి ఏ రకంగా సహాయం అందించాలో అందిస్తాం. రాజకీయ ప్రయోజనాల కోసం మిమ్మల్ని ఉసిగొల్పే వాళ్ల ఉచ్చులో పడొద్దు. రాజకీయ పార్టీలు కూడా ప్రజల్లో అపోహలు సృష్టించకూడదు. అందరం కలిసి హైదరాబాద్ నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీలు మహేశ్‌కుమార్‌గౌడ్, అద్దంకి దయాకర్ సోమవారం శాసనమండలిలో అడిగిన ప్రశ్నకు సీఎం సుదీర్ఘంగా సమాధానమిచ్చారు. 'మూసీ ప్రాజెక్టును ఆపాలన్న ఆలోచన నుంచి బయటకు రండి. ముందుకు తీసుకెళ్లడానికి సలహాలు ఇవ్వండి. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రారంభించింది తామే అని సిరిసిల్ల ఎమ్మెల్యే చెప్పారు. మూసీ నది వెంట 50 మీటర్ల బఫర్ జోన్ కూడా మీరు నిర్ణయించిందే. మీరు ప్రారంభించి అర్థాంతరంగా వదిలేసిన పనినే మేం ముందుకు తీసుకెళుతున్నాం. ఈ విషయంలో మీరు ఏ సూచన చేసినా పరిగణనలోకి తీసుకుంటాం. ప్రజలకు ఉపయోగపడేవి అయితే 100% అమలు చేస్తాం. నాకు సూచనలు ఇవ్వడానికి ఏదైనా ఇబ్బంది ఉంటే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లతో కేబినెట్ సబ్ కమిటీ వేస్తాం. ఆ కమిటీకి మీ సూచనలు చెప్పొచ్చు. 'గాంధీసరోవర్ నిర్మించేందుకు 98 ఎకరాల రక్షణ శాఖ భూమిని కేంద్రం ఇస్తుంది. టూరిజం శాఖ దగ్గర ఇంకో 100 ఎకరాలు ఉన్నాయి. ఆ అపార్ట్‌మెంట్‌ల (మధుపార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్‌ల అంశాన్ని ఉద్దేశించి) భూమి తీసుకోకపోయినా పరవాలేదు. కానీ ఆ అపార్ట్‌మెంట్‌లలో ఉండే మిత్రులు 200506లో 9 మీటర్ల బఫర్ జోన్ చూపించి అనుమతులు తీసుకున్నారు. అయితే 2016లో మూసీ బఫర్ జోన్ 50 మీటర్లు అయ్యింది. ఆ ప్రకారం మార్క్ చేస్తే సగం అపార్ట్‌మెంట్‌లు బఫర్ జోన్‌లో ఉంటాయి. భవిష్యత్తులో వాటిని అమ్ముకోవడానికి వీలుకాదు. అందువల్ల నష్టం జరుగుతుందని మాత్రమే చెబుతున్నాం. మీకు ఇష్టమైతే, ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం ఆ భూమిని ఇప్పుడు ఇస్తే నష్టపరిహారం ఇస్తాం. ప్రత్యామ్నాయం చూపడానికి కూడా అభ్యంతరం లేదు. 'ప్రజల సౌకర్యం కోసం ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి జైపాల్‌రెడ్డి ఉన్న సమయంలోనే హైదరాబాద్ నగరానికి మెట్రో రైలు సదుపాయం వచ్చింది. ఆనాడు దేశంలో రెండో స్థానంలో ఉన్న మన మెట్రో గత పదేళ్లలో నిర్లక్ష్యంతో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రో విస్తరణకు ఎల్‌అండ్‌టీ అనుకూలంగా లేకపోవడంతో మెట్రోను రూ.15 వేల కోట్లు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోంది. ఏప్రిల్ వరకు ఈ ప్రక్రియ ముగుస్తుంది. ఆ తర్వాత లాస్ట్‌మైల్ కనెక్టివిటీ వచ్చేలా మెట్రో రైలును నాగోల్ నుంచి ఎయిర్‌పోర్టుకు, గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్ట, రాయిదుర్గం నుంచి నియోపోలీస్ వరకు మొత్తం 76 కిలోమీటర్ల మార్గాన్ని రూ.24 వేల కోట్లతో నిర్మించేందుకు అన్ని ప్రణాళికలు పూర్తయ్యాయి. మెట్రో విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా ఉంది. 'హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు.. రోడ్లను అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్ అని మూడు రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం. బేగంపేట్ ఎయిర్‌పోర్టు మధ్యలో రన్‌వే కింది నుంచి అండర్‌పాస్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతి తెచ్చాం. పనులు జరుగుతున్నాయి. దేశంలో ఇలాంటి రోడ్డు ఎక్కడా లేదు. నల్లగొండ, విజయవాడ రోడ్డులో ఎలివేటెడ్ కారిడార్లను జూలై వరకు పూర్తిచేస్తాం. ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలనుకుంటున్నాం. ఫుట్‌పాత్ వ్యాపారులకు ఎక్కడైనా స్థలాన్ని కేటాయించి ప్రోత్సహిస్తాం. మల్టీలెవల్ పార్కింగ్ విధానాన్ని అందుబాటులోకి తెస్తున్నాం..' అని సీఎం తెలిపారు.

## ప్రజలకు అవసరాలకు అనుగుణంగా గ్యాస్ ను అందుబాటులో ఉంచాలి : సిపిఐ డిమాండ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: వినియోగదారులు అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని గ్యాస్ ను అందుబాటులో ఉంచాలని వినియోగదారులకు అందించాలని, బ్లాక్ మార్కెట్ నుంచి గ్యాస్ ను రక్షించాలని బ్లాక్ లో అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు కోరారు. గ్యాస్ బుకింగ్ ను అందుబాటులో ఉంచాలని కమర్షియల్ గ్యాస్ అందుబాటులో ఉంచి వ్యాపారస్థులు, చిరు వ్యాపారస్తులకు అందించాలని కొన్ని లక్షల మంది ఉపాధి గ్యాస్ పై ఆధారపడి ఉన్నదని యుద్ధాన్ని ఆసరా చేసుకుని ప్రజల్లో భయ బ్రాంతులు సృష్టించి దానిపై విపరీతంగా ధరలు పెంచి బ్లాక్ మార్కెటింగ్ చేయటం వల్ల సామాన్యులకు అందుబాటులో దొరికే పరిస్థితి లేదు అని చెప్పారు. పూర్తిగా నిత్యావసర ధరలు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచటం వలన సమస్యతో ప్రజలు బ్రతికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బైపాస్ రోడ్డులో గల ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ని పరిశీలించి అక్కడ ప్రజల తో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ సలాం మాట్లాడారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యానాల సాంబశివరెడ్డి, నగర నాయకులు షేక్ సైదా, షేక్ చానా, జాల నరసింహారావు, డి.శేఖర్ , అల్లుడు దుర్గ, ముహమిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత వరంగల్ జిల్లాగా తీర్చిదిద్దాలి

**: కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**

**నగరంలో ఘనంగా ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం**

**'ఎస్..! వి కెన్ ఎండ్ టిబి' థీమ్‌తో అవగాహన ర్యాలీ**




వరంగల్ ప్రతినిధి : మార్చి 24 నేటి శుభోదయ :క్షయవ్యాధి (టీబీ) నియంత్రణలో ముందస్తు గుర్తింపు, స్క్రీనింగ్, ప్రజల్లో అవగాహన పెంపు పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు.మంగళవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా 'ఎస్..! వి కెన్ ఎండ్ టిబి' అనే నినాదంతో నిర్వహించిన అవగాహన ర్యాలీని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆమె జెండా ఊపి ప్రారంభించారు. సికెఎం కాలేజ్ జంక్షన్ నుండి దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ఈ ర్యాలీ కొనసాగింది.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. క్షయ వ్యాధి అంటువ్యాధి అయినప్పటికీ, సరైన సమయంలో గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని తెలిపారు. "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కల్పించి, బాధితులకు తక్షణ పరీక్షలు, ఉచిత చికిత్స అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వరంగల్ జిల్లాను టీబీ రైతు జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు రోగులకు 'పోషణ అభియాన్' కింద అందాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందించాలని సూచించారు.



అదేవిదంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజల అవగాహన పెరగడం వల్ల క్షయ కేసులు తగ్గుముఖం పడుతున్నాయని వివరించారు. గత ఏడాది 1,263 కేసులు నమోదు కాగా,ఈ ఏడాది ఇప్పటి వరకు 298 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. వైద్య సిబ్బంది నిరంతరం శ్రమిస్తే జిల్లాను టీబీ రహితంగా మార్చడం సాధ్యమేనని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం క్షయ వ్యాధి నివారణ కోసం పాటుపడాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు కావేటి కవిత రాజు, సురేష్ జోషి, బస్వరాజ్ కుమారస్వామి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, డాక్టర్ అరుణ్ జోషి, డాక్టర్ విజయకుమార్,వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, టీబీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సురేందర్, ఆశా కార్యకర్తలు,మేధా నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మి భజన బృందం యాదగిరిగుట్ట



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 24 (నేటి శుభోదయ)పోచంపల్లి శ్రీ పుండరీక సేవ సమాజం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం యాదగిరిగుట్ట శ్రీ భాగ్యలక్ష్మి భజన బృందం వారు పోచంపల్లి మహిళలు గోటి ద్వారా ధాన్యాన్ని సీతారాముల స్వామివారికి తలంబ్రాలుగా శ్రీరామ జయ రామ భక్తి కీర్తనలతో అందజేయడం జరిగినది బొమ్మ భాగ్యలక్ష్మి బొమ్మగాని రాజమణి విజయలక్ష్మి పావని అరుణ హైమావతి అనంతలక్ష్మిపద్మ శ్యామల రమ

## విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ జిల్లా అధికారులని కలిసిన గ్రామస్తులు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి 24.:సిరికొండ మండలం న్యావనంది గ్రామ పంచాయితీ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక నాయకులు మైపాల్, హాజీ భాయ్, సలీం భాయ్, మంగళవారం ఎన్పీడీసీఎల్ సంస్థ ఎస్సీని, డిఈ, టెక్ డిఈ, పలు అధికారులను కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలను విన్నవించారు. గ్రామంలో విద్యుత్ అంతరాయం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. దీనిపై ఎస్సీ సానుకూలంగా స్పందిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యల పరిష్కారానికి, నిరంతర విద్యుత్ సరపరకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మామిడికింది మహిపాల్, హాజీ సలీం, తదితరులు పాల్గొన్నారు.



## మెగా జాబ్ మేళా కు విశేష స్పందన

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఎస్.ఆర్.బి.జి. ఎన్.ఆర్ కళాశాల లో మంగళవారం



కెరీర్ గైడెన్స్ ప్లేస్ మెంట్ సెల్ -టీ.ఎస్.కే.సి సంయుక్త ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ఇండియా ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు 423 మంది ఉద్యోగార్థులు నమోదు చేసుకోగా, వివిధ కంపెనీల కు214 మంది ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి,డా.సి.హెచ్.శ్రీనివాస్, ప్లేస్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా.చందాసుధాకర్, టీ.ఎస్.కే.సి కోఆర్డినేటర్ ఎం.మాధవి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.రమాసత్యవతి, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద , మెంటార్ యాలాద్రి, మ్యాజిక్ బస్ఇండియా ప్లేస్ మెంట్ ఆఫీసర్స్ వై.రమేష్,నరేష్,మోజెస్, వివిధ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.చివరగా ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు.

## రూరల్ శాసనసభ్యులను కలిసిన సిరికొండ మండల కాంగ్రెస్ నాయకులు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి 24.:నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని మంగళవారం హైదరాబాదులోని తన నివాసంలో సిరికొండ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బకారం రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేట్ల గణేష్, నాని, సతీష్, రమేష్, ఎర్రన్న, తదితరులు కలసి మండలంలోని పలు అభివృద్ధి పనులు గురించి చర్చించడం జరిగింది. అందుకుగాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించాడని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బకరం రవి తెలిపారు.

## ద్రవ్యోల్బణ ప్రభావంపై విస్తృతోపన్యాసం

**మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం**



నేరెడ్ మెట్ , మార్చి 24 :ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరిలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణ ప్రభావం" అంశంపై విస్తృతోపన్యాస కార్యక్రమం నిర్వహించారు. విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎడ్ల ప్రదీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నారాయణగూడలోని బాబూ జగ్జీవన్ రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర ఆచార్యులు కలువల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ద్రవ్యోల్బణం ఏర్పడే కారణాలు, దాని ప్రభావం సామాన్య ప్రజల జీవన విధానంపై ఎలా ఉంటుందో వివరించారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ధరల పెరుగుదలను నియంత్రించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వ్యక్తిగతంగా ఖర్చులను నియంత్రించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు.కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ గుణాకర్ మాట్లాడుతూ ఇటువంటి శాస్త్రీయ కార్యక్రమాలు విద్యార్థుల్లో విశ్లేషణాత్మక దృష్టిని పెంపొందిస్తాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు ప్రస్తుత పరిస్థితుల్లో ద్రవ్యోల్బణంపై అవగాహన అత్యవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఏ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పిడుగు పాటుకు ఎద్దు మృతి రైతు కు భారీ నష్టం



నారాయణఖేడ్ మార్చి 24 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ మండల పరిధిలోని అక్లీయి తండా గ్రామ పంచాయతీకి చెందిన జాదవ్ వసరం నాయక్ వారి కుటుంబానికి మంగళవారం అనుకోని నష్టం కలిగింది. మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా వర్షం పడుతూ మెరుపులు, గర్జనలు కొనసాగుతున్న సమయంలో పిడుగు పడడంతో వారి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. వ్యవసాయ పనులలో కీలక పాత్ర పోషించే ఎద్దు కోల్పోవడం వల్ల వారికి ఆర్థికంగా కూడా పెద్ద దెబ్బ తగిలింది. గ్రామస్థులు ఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ప్రభుత్వం తరపున తగిన నష్ట పరిహారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## టీబీ నిర్మూలనకు సంగారెడ్డి ముందడుగు

**: జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**



సంగారెడ్డి మార్చ్ 24 నేటి శుభోదయ ప్రతినిధి :టీబీ రహిత జిల్లానే లక్ష్యంగా ముందుకు సాగాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి సబ్ సెంటర్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించి, 100 రోజుల "టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఎ2.0" కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. టీబీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని,ప్రజల్లో అవగాహన పెంచితే దీన్ని పూర్తిగా నిర్మూలించడం సాధ్యమని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీబీ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాయని తెలిపారు.జిల్లాలో మే 15 వరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, అధిక కేసులు ఉన్న ప్రాంతాల్లో ఇంటింటికీ సర్వేలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.14 సంవత్సరాల పైబడినవారితో పాటు గర్భిణీలు,రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ,మొబైల్ ఎక్స్-రే వాహనాల ద్వారా వెంటనే ఫలితాలు అందజేస్తున్నారు.అవసరమైన వారికి ఉచిత చికిత్స, మందులు అందిస్తున్నామని తెలిపారు. టీబీ లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి పూర్తి చికిత్స తీసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ ర్యాలీలో విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది,ఆశా వర్కర్లు పాల్గొని నినాదాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించారు.



# నకిలీ డెంటిస్టు అరెస్ట్

**డీఎస్ అర్హత లేకుండా వైద్యం..**

**20 ఏళ్లుగా క్లినిక్ నిర్వహణ రాత్రివేళల్లోనే చికిత్స..**

**సోదాల్లో బయటపడిన నిజాలు**

నేరెడ్ మెట్,హైదరాబాద్, , మార్చి 24 :అర్హతలు లేకుండా డెంటిస్టుగా నటిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యుడిని నేరేడ్మెట్ పోలీసులు, రాచకొండ ఎస్ఓటీ, మల్కాజిగిరి పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన గుప్తా రమేష్ కుమార్ అనే వ్యక్తి బీడీఎస్ అర్హత లేకపోయినా, తాను డాక్టర్ అని తప్పుడు ప్రచారం చేస్తూ దాదాపు రెండు దశాబ్దాలుగా డెంటల్ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 24న మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో ఓల్డ్ నేరేడ్మెట్‌లో శ్రీ టెంపుల్ సమీపంలోని పాత సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం కింది షేటర్ లో ఉన్న "అంజాలిక" డెంటల్ క్లినిక్ అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు సమాచారం అందింది. విశ్వసనీయ సమాచారం ఆధారంగా మధ్యాహ్నం 2 గంటలకు పోలీసులు సత్య ఆదిత్య టవర్స్‌లో ఉన్న క్లినిక్‌పై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తనిఖీ సమయంలో గుప్తా రమేష్ కుమార్, తండ్రి కిషన్ లాల్ గుప్తా, ఎటువంటి గుర్తింపు పొందిన బీడీఎస్ అర్హతలు లేకుండా ఆధునిక వైద్యాన్ని ప్రాక్టీస్ చేస్తున్నట్లు గుర్తించారు. తన వద్ద




ఎలాంటి విద్యార్హతలు లేకపోయినా, తాను బీడీఎస్ డాక్టర్‌గా ప్రచారం చేసుకుంటూ అమాయక రోగులను మోసం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.విచారణలో మరింత సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రమేష్ కనీసం పదో తరగతి కూడా పూర్తి చేయలేదని, అయినప్పటికీ దాదాపు 20 ఏళ్లుగా క్లినిక్ నిర్వహిస్తూ స్థానికులకు వైద్య సేవల పేరుతో చికిత్సలు అందిస్తున్నట్లు తెలిసింది. అనుమానాలు రాకుండా ఉండేందుకు రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము వరకు మాత్రమే క్లినిక్ నడిపేవాడని పోలీసులు తెలిపారు.ఎస్ఐ చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

### అనధికార వైద్యంపై కఠిన హెచ్చరిక

అర్హతలు లేకుండా వైద్యం చేయడం తీవ్రమైన నేరమని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. అనుమానాస్పదంగా నడుస్తున్న క్లినిక్‌లపై సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### నగరంలో నకిలీ క్లినిక్‌లపై దృష్టి

నగరంలో అనధికారంగా నడుస్తున్న క్లినిక్‌లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు మరింత కఠినతరం చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.




## పెట్రోల్ బంక్ లలో పవర్ స్టాక్ తో దగా

**- నార్మల్ లేదని పవర్ పెట్రోల్ సిండికేట్ తో అమ్మకం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో యుద్ధాన్ని సాకుగా చూపి నార్మల్ పెట్రోల్ లేదని, పెట్రోల్ బంక్ ల యజమానులు సిండికేట్ గా మారి బలవంతంగా పవర్ పెట్రోల్ అంటగడుతున్నారు. దింతో వాహనదారులపై లీటర్ పెట్రోల్ పై రూ.10 లు అదనపు బాదుడు చేస్తున్నారు.దింతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వాహనాదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు.పౌరసరఫరాల శాఖ అధికారులు కన్నెత్తి చూడక పోవడంతో పవర్ పెట్రోల్ వ్యాపారాన్ని సజావుగా సాగిస్తున్నారు. బంక్ లోకి పెట్రోల్ నిమిత్తం వచ్చే వాహనదారులు నార్మల్ పెట్రోల్ లేదని, బంక్ లో వర్కర్లు చెప్పడంతో చేసేదేమీ లేక వెనక్కి తిరిగి వెళ్లలేక ఆర్థిక భారం ఉన్నప్పటికీ పవర్ పెట్రోలు బండ్లల్లో పోయించుకుని వెళ్తున్నారు.ఒక్క బంక్ లో నార్మల్ పెట్రోల్ లేదంటే పర్వలేదనుకోవచ్చు.కానీ అన్ని పెట్రోల్ బంక్ లలో ఇదే తంతు కొనసాగుతోంది. ప్రధానంగా పాండురంగ పురం లోని హెచ్ పి,భారత్ రెండు పెట్రోల్ బంక్ లలో కూడా పవర్ పెట్రోల్ వ్యాపారం సాగిస్తున్నారు. పవర్ పెట్రోల్ పోయించుకున్న వాహనదారులకు పాయింట్లు తగ్గడంతో పాటు డబ్బులు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిటీలోని అన్ని బంక్ లలో పవర్ పేరుతో యజమానులు ఇబ్బందులకు గురిచేయండం విస్మయం కలిగిస్తోంది.అవసరం లేకున్నా పవర్ పెట్రోల్ కొనుగోలు చేయాల్సి వస్తోందని బండ్ల యజమానులు ఆలోచనలో పడుతున్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా నార్మల్ పెట్రోల్ దిగుమతి చేసుకోకుండా,బంక్ ల యజమానులు ఇలాంటి ధోరణికి తెరలేపడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే సివిల్ సప్లై అధికారులు బంక్ లు తనిఖీ చేసి,నార్మల్ పెట్రోల్ స్టాక్ వివరాల పై ఆరా తీయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనంపై పోలీసుల పర్యవేక్షణ నేరాలకు అడ్డుకట్ట

**-ప్రతి ద్విచక్ర వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి**

**-ప్రమాదాలలో ప్రాణ రక్షణకు హెల్మెట్ కీలకం**

**-హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.**



నారాయణఖేడ్ మార్చి 24 నేటి శుభోదయ ప్రతినిధి:గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల ఎస్సై కోటేశ్వరరావు ఆదేశాల మేరకు మంగళవారం మనూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు పోలీసులు ద్విచక్ర వాహనంపై హెల్మెట్లు ధరించి గ్రామ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గస్తీ నిర్వహించారు. ప్రధాన రహదారులు, కాలనీలు, చెరువు పరిసరాలు వంటి ప్రాంతాలను పరిశీలిస్తూ ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు ఉన్నాయా అని గమనించారు.ఈ గస్తీ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భద్రతా భావం పెరగడంతో పాటు, నేరాలకు పాల్పడే వారిలో భయం నెలకొంటుంది. హెల్మెట్ వినియోగంపై కూడా అవగాహన కల్పిస్తూ, రోడ్డు భద్రతకు సంబంధించిన సూచనలు ప్రజలకు అందించారు. పోలీసులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, అవసరమైన సలహాలు ఇస్తూ విశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు.ఇలాంటి నిరంతర పర్యవేక్షణ వల్ల గ్రామాల్లో చట్టవ్యవస్థ మరింత బలపడటమే కాకుండా, చిన్నచిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందుగానే పరిష్కారం పొందుతున్నాయి. నేరాల నివారణలో పోలీసుల ఈ చురుకైన చర్యలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.ప్రజలు కూడా పోలీసులతో సహకరిస్తూ, ఎలాంటి అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిస్తే సమాజం మరింత సురక్షితంగా, ప్రశాంతంగా మారుతుంది.

## జి పి ఎల్ ఫైవ్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభం

**మ్యాచ్ ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి**

**మొదటి బహుమతి 20000 రూపాయలు రెండో బహుమతి 15 వేల రూపాయలు**



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని ఈరోజు జిపిఎల్ 5 క్రికెట్ మ్యాచ్ ప్రారంభం జరిగింది ఈ యొక్క క్రికెట్ మ్యాచ్లో గెలుపొందిన అభ్యర్థులకి మొదటి బహుమతిగా 20 వేల రూపాయలు షీల్డ్ బహుకరించబడును రెండో బహుమతిగా 15 వేల రూపాయలు షీల్డ్ బహుకరించబడును ఈ యొక్క బహుమతుల దాతలు గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి గారు 20వేల రూపాయలు మొదటి బహుమతిగా క్రికెట్ మ్యాచ్ కు ఇవ్వడం జరిగింది. అలాగే రెండో బహుమతిగా 15 వేల రూపాయలు ఎం రవికుమార్ సాగర్ క్రికెట్ మ్యాచ్ కు బహుమతిగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా షీల్డ్ స్పాన్సర్ దాత డాక్టర్ ఎం కృష్ణ యాదవ్ 11500 ఇవ్వడం జరిగింది. అలాగే మాజీ సర్పంచ్ మావిళ్ళపల్లి చక్రవర్తి గారు పదివేల రూపాయలు దాతగా ఇవ్వడం జరిగింది ఈ యొక్క మ్యాచ్ మూడు రోజులపాటు కొనసాగుతుంది 27వ తేదీ శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఈ మ్యాచ్లో గెలుపొంది అభ్యర్థులకు 27వ తేదీ శ్రీరామ పండుగ రోజు బహుమతులు అందజేయబడునని క్రీడా పోటీల



మెయింటెనెన్స్ అధికారులు తెలియజేశారు ఈ మ్యాచ్లు గత ఐదు సంవత్సరాల నుండి శ్రీరామనవమి పండగ పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం క్రికెట్ మ్యాచ్ పలు క్రీడా మ్యాచులు ప్రారంభం జరిగాయి ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి గారు ప్రారంభించారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బత్తుల మోహన్. శ్రీరాములు సాగర్ .పెద్ద నరసింహ. మక్బుల్ పాషా. మురళీధర్ సాగర్. ఆర్ఎంపీ కృష్ణ యాదవ్. భగవాన్ సాగర్. ప్రవీణ్ సాగర్. సురేందర్ యాదవ్. అల్లం శివడు. కురుమయ్య యాదవ్. చిన్న నరసింహ. గోపాల్ యాదవ్. చిన్న ఉషన్. బాలకృష్ణ. శేఖర్ యాదవ్. చిన్న భాష. చాంద్ పాషా. చిరంజీవి.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## సదాశివపేటలోవిజిలెన్స్ దాడులు..

## హోటళ్లపై ఆకస్మిక సోదాలు..22 గ్యాస్ సిలిండర్లు సీజ్!



సదాశివపేట మార్చి 24 నేటి శుభోదయ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, సివిల్ సప్లై అధికారులు మంగళవారం మెరుపుదాడులునిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాలకు వాడే (డొమెస్టిక్) గ్యాస్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు వాడుతున్నారన్న సమాచారంతో పలు హోటళ్లు, బేకరీలు, స్వీట్ హోంలలో సోదాలు చేపట్టారు.6 ఏఇసి యాక్ట్ ప్రకారం6 కేసులు నమోదు చేసి, 22 గ్యాస్ సిలిండర్లు సీజ్ చేశారు.గృహ అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించే సిలిండర్లను వ్యాపారాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీటీసిఎస్ స్వరూప హెచ్చరించారు. సదాశివపేట పట్టణంలో గ్యాస్ కొరత ఏమీ లేదని, తగినంత స్టాక్ అందుబాటులో ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ బృందం సభ్యులు డి.ఎస్.పి వెంకటేశం,సిఐ పండరి, ఎస్సై సాంబశివమరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గంట తండలో సిసి రోడ్డు నిర్మాణ పనులను

## ప్రారంభించిన తాండవాసులు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి 24.:సిరికొండ మండలం గోప్యతాండ గ్రామపంచాయతీ పరిధిలోగల గంట తండాలో మంగళవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోప్య తండ సర్పంచ్ భూక్య మంజులసంతోష్ నాయక్, ఉపసర్పంచ్ రమేష్, గ్రామ వీడీసీ చైర్మన్ శివరాం, గ్రామస్తులు సుమన్, దేశీయ సంతోష్, సురేందర్, గంట రాములు, మాజీ సర్పంచ్ రామ్ చందర్, భాస్కర్ లతో పాటు యువకులు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గృహ అవసరాలకు వినియోగించే (డొమెస్టిక్) సిలిండర్లను

**హోటలలో వినియోగించడం చట్ట విరుద్ధం,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్**



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ సిలిండర్ లను వ్యాపార సంస్థలలో మరియు హోటల్ రెస్టారెంట్లలో వినియోగించడం చట్టం నేరం అని సందర్భంగా అధికారులు అన్నారు. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్ హెచ్చరించారు. సోమవారం వనపర్తి పట్టణంలోని పలు హోటళ్లలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్ తమ బృందంతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటళ్లలో, గృహ అవసరాల వినియోగానికి ఉద్దేశించిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు, హోటళ్లకు, రెస్టారెంట్లకు, బార్లకు, ఉపయోగిస్తున్నట్లు తనిఖీలలో గుర్తించారు. తనిఖీలలో భాగంగా మొత్తం 19 గృహ వినియోగ (డొమెస్టిక్) సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. గృహ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై అధికారులు హెచ్చరించారు. హోటల్ యజమానులు తప్పనిసరిగా వాణిజ్య (కమర్షియల్) సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని సూచిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.



ఎలాంటి వ్యాపార సంస్థలు ఎవరైనా డొమెస్టిక్ సిలిండర్లు వాడితే వారిపై, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సివిల్ సప్లై అధికారులు వాణిజ్య సంస్థలకు, హోటళ్లకు, రెస్టారెంట్లకు, బార్లకు, వివిధ వాణిజ్య సంస్థలకు హెచ్చరికలు జారీ చేశారు.

## సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోండి

**ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ లక్ష్యం: డీఆర్వో చంద్రావతి**



మేడ్చల్మల్కాజిగిరి, మార్చి 24 :ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకాన్ని గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి చంద్రావతి సూచించారు. ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మేడ్చల్మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రచార వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గృహాలకు శాశ్వత విద్యుత్ పరిష్కారం కల్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఈ పథకం దోహదం చేస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకం కింద గృహాలపై రూఫ్టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని నెలకు 360 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.



కార్యక్రమంలో రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, పథకానికి సంబంధించిన వివరాల కోసం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హెల్ప్డెస్క్ నంబర్లు 080-46733622, 46733633 అందుబాటులో ఉంటాయని తెలిపారు. టారిఫ్, సబ్సిడీ, అదనపు ఆదాయం వటి వివరాలను ఃఃఃఃజూఎంబతీఝఱ్రస్తుఘతీ.స్రశీజ.ఱఅ-ల వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి శేఖర్, ఫీల్డ్ ఆఫీసర్లు ఓం ప్రకాష్, విలాస్ రావు, ఆనంద్, సంతోష్, మోహమ్మద్ మజర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ అవసరాలకు వినియోగించే (డొమెస్టిక్) సిలిండర్లను

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్**




వనపర్తి జిల్లా నేటి శుభోదయ: గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ సిలిండర్ లను వ్యాపార సంస్థలలో మరియు హోటల్ రెస్టారెంట్లలో వినియోగించడం చట్టం నేరం అని సందర్భంగా అధికారులు అన్నారు. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్ హెచ్చరించారు. సోమవారం వనపర్తి పట్టణంలోని పలు హోటళ్లలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్ తమ బృందంతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటళ్లలో, గృహ అవసరాల వినియోగానికి ఉద్దేశించిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు, హోటళ్లకు, రెస్టారెంట్లకు, బార్లకు, ఉపయోగిస్తున్నట్లు తనిఖీలలో గుర్తించారు. తనిఖీలలో భాగంగా మొత్తం 19 గృహ వినియోగ (డొమెస్టిక్) సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. గృహ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై అధికారులు హెచ్చరించారు. హోటల్ యజమానులు తప్పనిసరిగా వాణిజ్య (కమర్షియల్) సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని సూచిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి వ్యాపార సంస్థలు ఎవరైనా డొమెస్టిక్ సిలిండర్లు వాడితే వారిపై, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సివిల్ సప్లై అధికారులు వాణిజ్య సంస్థలకు, హోటళ్లకు, రెస్టారెంట్లకు, బార్లకు, వివిధ వాణిజ్య సంస్థలకు హెచ్చరికలు జారీ చేశారు.

# అందరి దృష్టి ఇంటర్ ఫలితాల పైనే

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి ఫలితాలపైనే ఉంది. విద్యార్థులు, తల్లిదండ్రుల నిరీక్షణకు తెరదించుతూ ఇంటర్ బోర్డు కసరత్తును ముమ్మరం చేసింది.ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళు_న్నారు.

**- ఏప్రిల్ 10 లోపు ఫలితాలు**

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం శరవేగంగా కొనసాగుతోంది. ఏప్రిల్ 3వ తేదీ నాటికి వాల్యుయేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని బోర్డు లక్ష్యంగా పెట్టుకుంది. ఆ తర్వాతి మూడు రోజుల్లో సాంకేతిక ప్రక్రియ, కోడింగ్, డీకోడింగ్ పనులను పూర్తి చేసి ఏప్రిల్ 6, 8 లేదా 9 తేదీల్లో ఫలితాలను విడుదల చేసే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుబాటును బట్టి ఈ తేదీల్లో ఒక రోజును ఖరారు చేయనున్నారు. మొత్తానికి ఏప్రిల్ 10 లోపు విద్యార్థుల చేతికి మార్కుల జాబితా అందనుంది.




**- ఈసారి డబుల్ వాల్యుయేషన్ తప్పులకు నో ఛాన్స్**

గతంలో ఫలితాల వెల్లడిలో ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి పేపర్ను రెండుసార్లు వాల్యుయేషన్ చేసేలా ఏర్పాట్లు చేసింది. తుది ఫలితాలను ప్రకటించే ముందు పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయి పరిశీలన జరిగాకే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది. వాల్యుయేషన్ కేంద్రాల్లో భారీ భద్రత ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్పాట్ ప్రక్రియ సాగుతోంది. వాల్యుయేషన్ కేంద్రాలను ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ఉన్నతాధికారులు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అనధికార వ్యక్తులకు ప్రవేశం నిషిద్ధం విధించారు వాల్యుయేషన్ విధుల్లో ఉన్న అధ్యాపకులకు ఇంటర్ బోర్డు ఈసారి రెమినరేషన్ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఒక్కో అధ్యాపకుడు రోజుకు 25 నుంచి 30 పేపర్లు దిద్దేలా క్రమబద్ధీకరించారు. దీనివల్ల పని భారం తగ్గడమే కాకుండా పేపర్లను నిశితంగా పరిశీలించే అవకాశం కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు. మొత్తానికి పక్కా ప్లానింగ్తో వెళ్తున్న ఇంటర్ బోర్డు, ఈసారి ఎటువంటి వివాదాలకు తావులేకుండా రికార్డు సమయంలో ఫలితాలను ఇచ్చేందుకు సిద్ధమైంది.

# ప్రపంచ బందిపోటుగా మారిన అమెరికన్ సామ్రాజ వాదాన్ని ఎదిరిద్దాం

**లౌకిక భారతదేశాన్ని కాపాడుకునేందుకు.. మతోన్మాద శక్తులను పెకిలిద్దాం**

**భగత్ సింగ్ కోరుకున్న సమసమాజం కోసం ఉద్యమిద్దాం**

**సిపిఎం ఆధ్వర్యంలో సదాశివపేటలో భగత్ సింగ్ వర్ధంతి**

**సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి జయరాజ్**

సదాశివపేట మార్చి 24 నేటి శుభోదయ ప్రతినిధి :ప్రపంచ బందిపోటుగా మారిన అమెరికన్ సామ్రాజ వాదాన్ని ఎదిరిద్దామని, లౌకిక భారతదేశాన్ని కాపాడుకునేందుకు.. మతోన్మాద శక్తులను పెకిలిద్దామని భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి జయరాజు అన్నారు. ఈరోజు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సదాశివపేట పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ కోరుకున్న సమసమాజం కోసం కార్మికులు, యువత పోరాడాలన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట వారసత్వాన్ని కొనసాగించేందుకు మనమంతా ముందు నిలవాలన్నారు. భగత్ సింగ్ చిన్న వయసులోనే దేశం పట్ల ప్రజల పట్ల మక్కువ పెంచుకున్నాడని తెలిపాడు. స్వాతంత్ర్యం అంటే బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొందడమే కాదు, సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలి. ప్రజలందరూ సామరస్యంతో మానసిక బానిసత్వం నుండి బయటపడిన రోజునే మనం సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించినట్లని భావించాడు భగత్ సింగ్ అని గుర్తుచేశారు.మతోన్మాదం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ దేశం లౌకిక దేశంగా ఉండాలని ఆయన పదేపదే ప్రస్తావించాడన్నారు. దోపిడీ పీడన లేని, అసమానతలు లేని సమాజాన్ని సోషలిజం మాత్రమే అందిస్తుందన్నారు. సంపద సృష్టి కర్తలైన కార్మిక, కర్షక వర్గాల ఐక్యత సాధించి దోపిడీ లేని సమసమాజ సమాజాన్ని నిర్మించుకవడం కోసం భగత్ సింగ్ మార్గంలో ప్రయాణిద్దామని కార్మికులు సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్పొరేట్ శక్తులకు మేలు చేసే



విధనాలు రూపొందిస్తున్న పాలకులపై పోరాడుదామని పిలుపుచ్చారు. సామ్రాజ్యవాదాన్ని ప్రథిఘటించి పోరాడిన భగత్ సింగ్ చైతన్య స్ఫూర్తి ఈ దేశానికి అవసరమన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం, ఆధిపత్యాన్ని ఎదిరిస్తున్న, దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తూ, విధ్వంసాలు సృష్టిస్తుంది. దేశాలను ఆక్రమించడమే కాదు, దేశాధ్యక్షులను సైతం ఎత్తుకెళ్లి బంధించడం,లేదా చంపడమే చేస్తుందన్నారు. అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘిస్తుందన్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే కాదు, ఈ దేశంలో సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పుడమే తమ అంతిమ లక్ష్యమని భగత్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశాడనీ గుర్తు చేశారు. దేశ పౌరులుగా నేడు దేశాన్ని పట్టిపీడిస్తున్న మతతత్వ, మతోన్మాద, కార్పోరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా, ప్రపంచాధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న సామ్రాజవాదానికి వ్యతిరేకంగా కలసికట్టుగా ఐక్యంగా పోరాడటమే భగత్ సింగ్ కు అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి జ ప్రవీణ్ కుమార్ ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్ భూషణం ఏ సబ్, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల వ్యవస్థలో నిర్లక్ష్యం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు

**హాస్టల్ లో నమోదు అయిన విద్యార్థుల సంఖ్య రోజు హాజరు అయ్యే విద్యార్థుల సంఖ్య భోజన నాణ్యతా ప్రమాణాల తనిఖీ ఒక్కో విద్యార్థి పై ప్రభుత్వ ఖర్చు ఎంత ఖర్చుకు తగిన సదుపాయాలు ఉన్నాయా**

నేటి శుభోదయ వికారాబాద్ జిల్లా ప్రతినిధి 24 మార్చి :వికారాబాద్ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ వసతి గృహాల రూపంలో భోజనం, నివాసం, విద్యకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కానీ వికారాబాద్ ప్రాంతంలో వాస్తవ పరిస్థితులు చూస్తే, ఈ లక్ష్యం కాగితాలకే పరిమితమైందనే అనుమానం బలపడుతోంది. వసతి గృహాల్లో నిజంగా ఎంతమంది విద్యార్థులు ఉంటున్నారు? ఎంతమంది పేరు నమోదు అయి, వాస్తవానికి ఇంటికి వెళ్లిపోతున్నారు? అనే ప్రాథమిక అంశంపైనే స్పష్టత లేకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోంది. ప్రభుత్వం ప్రతి విద్యార్థిపై ఖర్చు చేస్తున్న నిధులు నిజంగా వారి



అభ్యున్నతికి వినియోగమవుతున్నాయా, లేక కేవలం లెక్కల్లోనే తిరుగుతున్నాయా అనే ప్రశ్న తల్లిదండ్రులు, ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా భోజన నాణ్యత విషయంలో వస్తున్న ఆరోపణలు మరింత ఆందోళనకరం. తనిఖీలకు అధికారులు వస్తారని ముందుగానే సమాచారం అందితే కొద్ది రోజుల పాటు మాత్రమే మంచి భోజనం పెట్టి, ఆ తరువాత మళ్లీ నాసిరకం ఆహారం అందించడం అనేది వ్యవస్థలో ఉన్న లోపాలను స్పష్టంగా చూపిస్తోంది.ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, వారి చదువుపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. సరైన ఆహారం లేకపోతే శారీరక, మానసికంగా బలహీనపడే విద్యార్థులు ఎలా తమ లక్ష్యాలను చేరుకుంటారు ఇది కేవలం ఒక చిన్న సమస్య కాదు భవిష్యత్తు తరాలను ప్రభావితం చేసే కీలక అంశం.ఇంకా బాధాకరమైన విషయం ఏమిటంటే, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ లేకపోవడం. ఆకస్మిక తనిఖీలు అరుదుగా జరగడం, జరిగినా కేవలం రూపకల్పనగా మిగిలిపోవడం వల్ల బాధ్యత లేని వ్యవహారం కొనసాగుతోంది. అధికారులు కఠినంగా వ్యవహరించి, నిజమైన హాజరు వివరాలు, భోజన నాణ్యత, సదుపాయాల స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తేనే మార్పు సాధ్యమవుతుంది.ప్రస్తుతం ఉన్న పరిస్థితిని చూస్తే "విద్యార్థుల కోసం ఉన్న వసతి గృహాలుడ లేక వసతి గృహాల పేరుతో నడుస్తున్న నిర్లక్ష్య యంత్రాంగమా?" అనే ప్రశ్నకు సమాధానం కోరాల్సిన అవసరం వచ్చింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, బాధ్యతాయుత చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వ నిధులకు సార్థకత కలుగుతుంది. లేదంటే ఈ నిర్లక్ష్యం విద్యార్థుల భవిష్యత్తును చీకటిలో నెట్టే ప్రమాదం ఉంది.

# మావోయిస్టు పార్టీ కీలక నేత పాపారావు లొంగుబాటు

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: మావోయిజం నిర్మూలనే లక్ష్యంగా కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరో వారంలో ముగుస్తుండగా చత్తీస్ గడ్ లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన బస్తర్లో పెను సంచలనం చోటుచేసుకోబోతోంది. మావోయిస్టు పార్టీలో దశాబ్దాలుగా అనేక దాడులకు సూత్రదారి గా వ్యవహారిం చిన అత్యంత కీలక నేత, పశ్చిమ బస్తర్ డివిజన్ ఇన్చార్జి పాపారావు అలియాస్ మంగు, సున్నం చంద్రయ్య దాదా లొంగుబాటుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఆయనతో పాటు మరో కీలక నేత, దాదాపు 35 మంది దళసభ్యులు జగదల్పూర్ కు వచ్చారు. వీరిలో ఏసీఎంలు మనీషా కొర్రం. మంగేష్ సర్పాపి, చందర్ కల్లం, దూప్, డీవీసీఎం విజయ్ హిమ్లా, రెండవ పీఎల్డీఏ కేశా సోడి తదితరులు ఉన్నారు. బస్తర్ రేంజ్ ఐజీ సుందర్రాజ్ ఎదుట ఈ రోజు లొంగిపో తున్నారు. అయితే, పాపారావుపై రూ. 25 లక్షల రివార్డు ఉంది. కాగా, దక్షిణ, పశ్చిమ బస్తర్ రీజియన్లలో మిగిలి ఉన్న చివరి కీలక నేతగా పేరున్న పాపారావు లొంగిపోవడం మావోయిస్టు నెట్ వర్క్ కు తీరని లోటుగా భద్రతా దళాలు భావిస్తున్నాయి.



**- వరుస దాడులకు వ్యూహకర్త**

రెండు దశాబ్దాలుగా ఇంద్రావతి అబూజ్ మడ్ అటవీ ప్రాంతం కేంద్రంగా పాపారావు తన కార్యక లాపాలను సాగిస్తున్నారు. గెరిల్లా యుద్ధతంత్రంలో ఆరితేరిన వ్యక్తుల్లో మడావి హిడ్మా,హర్చే దేవా తర్వాత పాపారావు ఉన్నారు. భద్రతా బలగాలపై జరిగిన భారీ ఎన్ కౌంటర్లు, మెరుపు దాడుల్లో ఆయన అత్యంత కీలక పాత్ర పోషించారు. బస్తర్ ప్రాంతంలో మావో యిస్టుల పట్టును కాపాడడంలో ఈయనదే ప్రధాన పాత్ర ఇప్పటికీ పలుమార్లు ఎన్ కౌంటర్ల నుండి తృటిలో తప్పించుకున్నారు. అయితే, పాపారావు స్థానిక జర్నలిస్టు ద్వారా అధికారులను సంప్రదించి సరెండర్ ప్రక్రియను పూర్తి చేసినట్లు సమాచారం.ఇది సానుకూల సంకేతం ఛత్తీస్ గఢ్ సీఎం పాపారావు సరెండర్ అవదానికి సిద్ధం కావడంతో ఛత్తీస్ గడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ఓ ప్రకటన విడుదల చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రం నక్సలిజంపై పోరాటం తీవ్రస్థాయిలో కొనసాగుతోందని, దాని ప్రభావాలు తాజాగా స్పష్టమవుతున్నాయని అన్నారు. మావోయిజం నిర్మూలనకు గడువు దగ్గర పడిందని, మావోయిస్టు కమాండర్లు లొంగిపోవడం సానుకూల సంకేతమని అన్నారు.



# పెద్దపల్లిలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవ ర్యాలీ నిర్వహణ

**జిల్లా వైద్య అధికారి ప్రమోద్ కుమార్**

పెద్దపల్లి,మార్చి -24 నేటి శుభోదయ: ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా పట్టణ కేంద్రంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి ప్రారంభమై పురవీధుల గుండా అమర్చంద్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. అనంతరం క్షయవ్యాధిపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ... ఈ సంవత్సరం "ఎస్ వుయ్ కేన్ ఎండ్ టిబి (అవును, మనం టిబిని అంతం చేయగలం)" అనే థీమ్తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్షయవ్యాధి మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే సూక్ష్మక్రిమి వల్ల వస్తుందని, టిబి రోగి దగ్గు, తుమ్ము, మాట్లాడినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా ఇతరులకు వ్యాపిస్తుందని వివరించారు.





**టిబి ముఖ్య లక్షణాలు:**

రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం రాత్రిపూట చెమటలు పడడం,బరువు తగ్గడం అని అన్నారు. ఈ లక్షణాలు ఉన్నవారు వెంటనే తెమడ పరీక్ష, ఛాతి ఎక్స్-రే వంటి పరీక్షలు వైద్యుల సూచన మేరకు చేయించుకోవాలని సూచించారు.

సాధారణ టిబి రోగులకు 6 నెలల పాటు ఉచిత చికిత్స అందిస్తారని తెలిపారు. మొదటి 2 నెలల ఇంటెన్సివ్ దశలో 4 రకాల మందులు ఇవ్వబడతాయి. అనంతరం మళ్లీ పరీక్షలు చేసి తదుపరి చికిత్స కొనసాగిస్తారు.డ్రగ్ రెసిస్టెంట్ టిబి (ముదిరిన టిబి) విషయంలో, గతంలో చికిత్సను పూర్తిగా చేయకపోవడం వల్ల క్రిమి మందులకు ప్రతిఘటన కలుగుతుందని, ఇలాంటి రోగులకు 8 రకాల శక్తివంతమైన మందులతో 1 నుండి 2 సంవత్సరాల పాటు చికిత్స అవసరమని తెలిపారు.నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమాన్ని 7 డిసెంబర్ 2025 నుండి 17 మార్చి 2026 వరకు నిర్వహించడం జరిగింది అని అన్నారు. లక్ష్యంగా పెట్టుకున్న 1,64,790 మందిలో 1,52,741 మందికి ఎక్స్-రే పరీక్షలు, 22,364 మందికి తెమడ పరీక్షలు నిర్వహించారు. వీరిలో 1,421 మందికి టిబి నిర్ధారణ అయిందని, వారికి ఉచితంగా మందులు అందిస్తున్నామని తెలిపారు. అన్నిప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, సి.హెచ్.సి లు, జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి మరియు రామగుండం జనరల్ ఆసుపత్రిలో టిబి తెమడ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. శ్రీరాములు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి కిరణ్ కుమార్, ఏఆర్టి మెడికల్ ఆఫీసర్ అలేఖ్య, ఐఆర్సిఎస్ అధ్యక్షులు రాజగోపాల్, డి. శ్రీనివాస్, ఎస్. వెంకటేశ్వర్లు, టిబి ఛాంపియన్స్, ఎన్జీవోలు, పీహెచ్సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది, తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



## జంగమయ్య గుట్టలో శివయోగి శివాచార్య మహాస్వామి జన్మదినోత్సవ వేడుకలు



సదాశివపేట మార్చి 24 నేటి శుభోదయ ప్రతినిధి :మండలంలోని తంగడపల్లి గ్రామంలో వెలిసినటువంటి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమ పీఠాధితులు ష.బ్ర.108 శ్రీ శ్రీ శివయోగి శివాచార్య మహా స్వాముల వారి 31వ జన్మదినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకల్లో భాగంగా స్వామి ఉదయము కోటి బిల్వ లింగేశ్వర మహాస్వామికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము తదుపరి అపగారి జన్మదిన వేడుకల్లో భాగంగా తెలుగు ,కర్ణాటక మహారాష్ట్ర భక్తుల చేత మంగళ స్నానము మరియు పట్టు వస్త్రాల సమర్పణ, మధ్యాహ్నము అన్న ప్రసాద వితరణ తదుపరి సాయంత్రము ధార్మిక సభ ఉధ్ఘాతన అప్ప చేతుల మీదుగా దీపారాధన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ధార్మిక ఉపదేశము అందజేశారు.ఈ కార్యక్రమంలో ష.బ్ర 108 శ్రీ కొట్టు కొట్టురేశ్వర శివాచార్య మహాస్వామి,ష.బ్ర.108శ్రీ వీరేశ్వర శివాచార్య మహా స్వామి ధనసిరి, శ్రీ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ బర్దిపూర్, జాకెట్ కల్ తాత, తెలంగాణ రాష్ట్ర,సంగారెడ్డి జిల్లా,



సదాశివపేట పట్టణ, మండల వీరశైవ సమాజ ప్రముఖులు,అర్చక పురోహితులు,జంగమ మహేశ్వరులు ,సదాశివపేట మండలంలోని పలు గ్రామాల సర్పంచులు సదాశివపేట పట్టణంలోనిప్రముఖులు ,రాజకీయ నాయకులు ,కర్ణాటక ప్రముఖులు తంగడపల్లి గ్రామ భరియు మండలంలోని భక్తులందరూ కూడా పాల్గొని అప్ప యొక్క ఆశీస్సులు అందుకున్నారు తదుపరి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.

## సంగారెడ్డిలో శ్రీరామనవమి ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి



సంగారెడ్డి మార్చ్ 24 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ లో శ్రీరామనవమి రోజు సీతారాముల కళ్యాణం, దర్శనానికి క్యూ లైన్ లో నిల్చున్న వారికి తొందరగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు పరిశీలించిన జగ్గారెడ్డి క్యూ లైన్ లో వచ్చే వారందరికీ ఎండ తగలకుండా సీలింగ్ టెంట్ ఏర్పాటు చేస్తున్నాందర్శనం చేసుకున్న భక్తులందరికీ ముత్యాల



తలంబ్రాలు అందిస్తాం శ్రీరామనవమి రోజు రామ మందిరానికి వచ్చే భక్తులకే తొలి ప్రాధాన్యంలైన్లో వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడడానికి అందరూ కృషి చేయాలి శ్రీరామ నవమి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాంగత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని దర్శనం ఆలస్యం కాకుండా ప్రత్యేక ఏర్పాట్లురామ మందిరంలో ఏర్పాట్లను పరిశీలిస్తూ స్పష్టం చేసిన జగ్గారెడ్డి

## చిన్నంబావి మండలానికి నూతన ఎస్సై రామన్ గౌడ్



నేటి శుభోదయ మార్చి 24:చిన్నంబావి వనపర్తి జిల్లాచిన్నంబావి మండలానికి నూతన ఎస్సైగా రామన్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలంలో ఎస్సైగా పనిచేసిన ఆయనను ఇటీవల చిన్నంబావికి బదిలీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ, మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.

## ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**రాజీ పడదగిన అన్ని కేసుల్లో కక్షిదారులు పరస్పర సమ్మతితో రాజీ కుదుర్చుకోవచ్చు. :జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,**



సంగారెడ్డి జిల్లా మార్చ్ 24 నేటి శుభోదయ ప్రతినిధి :ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకునేందుకు లోక్ అదాలత్ ఒక మంచి అవకాశమని తెలిపారు. అనవసర వివాదాలకు దూరంగా ఉండి, జీవితాలను ఇబ్బందులకు గురి చేయకూడదని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నమోదై, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మరియు రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న కేసులలో కక్షిదారులు పరస్పర అవగాహనతో రాజీ పడేందుకు లోక్ అదాలత్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 28న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాజీ పడదగిన కేసులు:క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు తదితరాల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీ కుదుర్చుకోవచ్చు.సైబర్ నేరాల విషయంలో, బాధితులు కోల్పోయిన డబ్బులను తిరిగి పొందేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రూ.25,000/- కంటే తక్కువ మొత్తాన్ని కోల్పోయిన సందర్భంలో లోక్ అదాలత్ లో ఫిర్యాదు చేసి, కోర్ట్ అనుమతితో ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే రీఫండ్ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు.జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి అధికారులు నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించాలని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా వేగవంతమైన మరియు సులభమైన పరిష్కారం లభిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## వర్షాధారిత పథకంతో రైతులకు ఆధునిక సాయం

**నల్లవెల్లిలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య క్షేత్ర పర్యటన**



సంగారెడ్డి, మార్చి 24 నేటి శుభోదయ ప్రతినిధి :వర్షాధారిత పథకంతో రైతులు సమగ్ర వ్యవసాయ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు, ఆదాయం సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. గుమ్మడిదల మండలం నల్లవెల్లి గ్రామంలో అమలవుతున్న వర్షాధారిత అభివృద్ధి పథకాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మంగళవారం పరిశీలించి, రైతులకు అందిస్తున్న ఆధునిక పరికరాలు, రాయితీల వినియోగాన్ని క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా రైతు కూర్మ కొమురయ్య కూరగాయల పొలాన్ని పరిశీలించి, పథకం కింద అందించిన వ్యవసాయ పరికరాల వినియోగాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ పథకం ద్వారా రైతులు పొందుతున్న లాభాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు, ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. వర్షాధారిత అభివృద్ధి పథకం కింద మొత్తం 115 మంది లబ్ధిదారులకు సుమారు రూ.32.10 లక్షల విలువైన రాయితీలు మరియు వ్యవసాయ పరికరాలు అందజేసినట్లు తెలిపారు. ఇందులో ప్లాస్టిక్ క్రేట్లు, వర్మీ బెడ్స్, తేనెటీగల పెంపక బాక్సులు వంటి పరికరాలు ఉన్నాయని తెలిపారు.రైతులు సమగ్ర వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ అధిక లాభాలను సాధించాలని కలెక్టర్ సూచించారు. అలాగే రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసుకొని, సమిష్టిగా పంటల విక్రయం చేయడంతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులను మార్కెటింగ్ చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సమీకృతంగా వినియోగించుకుంటే రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఉషారాణి, మండల రెవెన్యూ అధికారి పరమేశ్వర్, ఉద్యాన అధికారులు మౌనిక, అనూష, వ్యవసాయ అధికారి, హెచ్ఈఓలు విట్టల్, స్వామి, ఏఈ హౌసింగ్, సర్పంచ్ రాణి సురేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను భారాలు తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం

**: సిపిఎం నేత నున్నా నాగేశ్వరరావు**

**సిపిఎం ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ ఆఫీస్ ముందు భారీ ధర్నా**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర ప్రజలపై వేస్తున్న ఇంటి పన్ను ఆర్థిక భారాలను వెంటనే తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు మంగళవారం భారీ ధర్నా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ అనంత్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థకు ఆస్తి పన్నులు వేసే అధికారం కట్టబెట్టడం వెనుక మతలబు ఏమిటో ఖమ్మం నగర ప్రజలకు కమిషనర్, మేయర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో వేస్తున్న ఆస్తి పన్నులపై అనేక అవకతవకలు జరిగే అవకాశం ఉంది అని వెంటనే గత పాలసీ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఇంటి పన్నులపై పాత జిఓ ఉత్తర్వులను పక్కన బెట్టి మరీ క్రమబద్ధీకరణ పేరుతో ఎడాపెడా నగర ప్రజలపై ఇంటి పన్నులు వేసి వసూలు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రస్తుతం వస్తున్న ఇంటి టాక్స్ బిల్లులు చూసి సామాన్య, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. పన్నులు వేసే విధానాన్ని పలు సర్కిల్ గా విభజన చేసి మరీ టాక్స్ లు వేయడం అనాలోచిత నిర్ణయం అని దుయ్యబట్టారు. పన్నులపై వడ్డీ పేరుతో మరింతగా అపరాధ రుసుం వేయడాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. పైగా ఈ సంవత్సరం ఏప్రిల్ ఫస్ట్ నుంచి మరింత ఇంటి పన్నులు పెరుగుతాయి అని మీడియా వస్తున్న వార్తలపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు ఆమోదం తెలిపి క్రమక్రమంగా ప్రజలపై వివిధ రూపాల్లో ఆర్థిక భారాలు వేసే పనిలో పడింది అని ఆరోపించారు. చెత్త పన్ను, నీళ్ళు పన్ను, ఇంటి పన్ను ఇలా భారాలు వేయడం ప్రయివేటీకరణ లో భాగమే అని విమర్శించారు. తక్షణమే ఖమ్మం కార్పొరేషన్ అధికారులు, కమీషన్, మేయర్, మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని నగర ప్రజలకు ఇంటి పన్నుల భారాలు నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించకపోతే నగర ప్రజలను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాసురావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ధర్నా వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. వారు మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్య పరిష్కారం కోసం తమ ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, టి విష్ణు, ఎం ఏ జబ్బర్, భుక్యా శ్రీనువాసురావు, ఎస్ కే మీరా సాహిబ్, ఎస్ నవీన్ రెడ్డి, పి రమ్య , ఎస్ కే నాగులు మీరా , బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, కార్పొరేటర్లు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.




# ఆసక్తితో భారం కలిగి యేసు ప్రభువును సేవిస్తే ఆశీర్వాదాలు లభ్యం:దైవసేవకులు రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ళ

రాజేంద్రనగర్,మార్చి24(నేటి శుభోదయ):ఆసక్తి విషయంలో మాంద్యులు కాక,ఆత్మయందు తీవ్రత గలవారై ప్రభువును సేవించుడి..నిరీక్షణ గలవారై సంతోషించు,శ్రమయందు ఓర్పు గలవారై,ప్రార్థన యందు పట్టుదల కలిగి యుండుడి..అని రోమ 12:11,12 వచనాల్లో చెప్పిన విధంగా దైవ సేవకులైన వారు ఆసక్తితో ప్రభువును సేవించాలని జాషువా గుమ్మల్లా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ళ అన్నారు.మంగళవారం ఉప్పర్ పల్లి లోని రాక్ చర్చ్ లో రెవరెండ్ ఎన్ రాజారాం అధ్యక్షతన పాస్టర్ బట్టు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ళ పాల్గొని బైబిల్ సందేశాలను అందచేశారు.సేవకులుగా పనిచేస్తున్న వారు దేవుని కొరకు మండే విధంగా ఉండాలన్నారు.దేవుని సేవ చేయడం గొప్ప విషయమని, క్రమంగా దేవుని సేవ చేయాలన్నారు.దేవునిలో శ్రేష్టమైన సేవ జరిగించాలన్నారు.తాను నలభై రెండు సంవత్సరాలుగా యేసయ్య సేవలో ఉన్నానని,నేటికీ కూడా నూతన విషయాలను నేర్చుకుని సంఘ సభ్యులకు బోధిస్తానన్నారు.దేవుని సేవలో కొత్తదనం ఉండాలని, దేవుని సంతోషపెట్టే వారిగా సేవకుల పని విధానం ఉంటే మంచిదన్నారు.దేవుని సేవలో ఉన్న అనేకమంది ఆత్మల రక్షణ కోసం తపించేవారిగా పనిచేసి విజయం సాధించారని గుర్తు చేశారు.భారం కలిగి యేసు ప్రభువును వెంబడించాలని తెలిపారు.బానిసలు,కార్మికులు ఏ విధంగా పని చేస్తారో..ఆ విధంగా దేవుని సేవకులు ఆయనకు అంకితమయ్యి సేవ



జరిగించాలన్నారు.దేవుని సేవకులు సుఖ పడటానికి సేవలోకి రాలేదని గుర్తుంచుకోవాలన్నారు.ఆత్మల కోసం..సంఘం కోసం..నీతి కోసం భారం కలిగి ప్రార్థించాలన్నారు.నేడు ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు జరుగుతున్నా..కరువులు సంభవిస్తున్నా..అనేక ప్రమాదాలు జరుగుతున్న ప్రజలలో చలనం లేకుండా పోతుందని,దేవుడంటే భయం లేకుండా ఉందని,అలాంటి వారి కోసం దైవ సేవకులైన వారు భారంతో ప్రార్థనలు చేయాలని కోరారు.దైవ సేవకులకు ఓపిక,సహనం ఉండాలని నమ్మకంతో పట్టుదలగా ప్రార్థించాలని,ఆత్మలో ఆనందించే వారిగా ఉంటూ బలమైన ప్రార్థనా జీవితాన్ని కలిగి ఉండాలన్నారు.అప్పుడు సేవకులు అడుగుపెట్టే ప్రతి స్థలాన్ని ఏసుప్రభువు దీవిస్తాడని,ఆశీర్వదిస్తాడని గుర్తు చేశారు.సమావేశంలో రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె సుందర్ పాల్ మూడు సంవత్సరాలుగా సహకరించిన ప్రతి ఒక్క సేవకునికి ధన్యవాదాలు తెలియచేశారు.రెవరెండ్ దీవెన్ ఆరాధనలో నడిపించారు.మోజెస్ బండారి,ఎ డానియల్ లు సాక్ష్యం చెప్పి దేవుని మహిమ పరిచారు.రెవరెండ్ జె పీ పాల్ ప్రార్థనలో నడిపించారు.కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంకు చెందిన పాస్టర్లు, పాస్టరమ్మ లు పాల్గొన్నారు.నూతన కమిటీ..రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ళ ప్రకటించారు.ఫెలోషిప్ నూతన అధ్యక్షులుగా రెవరెండ్ సీ హెచ్ సునీల్ సామ్యూల్,ఉపాధ్యక్షులుగా రెవరెండ్ ప్రమోద్,ప్రధాన కార్యదర్శిగా రెవరెండ్ ప్రణీత్ బాబు,సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ సోమారం రాజ్ కుమార్,కోశాధికారిగా పాస్టర్ బట్టు శ్రీకాంత్,కమిటీ సభ్యులుగా రెవరెండ్ మొండితోక విజయ్ కుమార్,రెవరెండ్ యేసు రత్నం,బ్రదర్ రాజ్ కుమార్ ఇశ్రాయేల్,రెవరెండ్ గుంటి డానియల్,రెవరెండ్ గోపాల్ నాయక్ లు నియమితులైనారు.



# తెలంగాణలో ఫార్మా సెజ్‌లకు ప్రాధాన్యం

**– దేశంలో 15 ఎస్ఈజెడ్‌లు, అందులో రెండు తెలంగాణలోనే**

న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశంలో ఔషధ రంగ అభివృద్ధికి ప్రత్యేక ఆర్థిక మండలులు (ఎస్ఈజెడ్‌లు/సెజ్‌లు) కీలకంగా మారుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

### తెలంగాణకు రెండు ఫార్మా సెజ్‌లు

దేశవ్యాప్తంగా ప్రస్తుతం 15 ఫార్మా ఎస్ఈజెడ్‌లు నోటిఫై అయ్యాయని కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఫార్మా రంగ అభివృద్ధికి ఇవి కీలకంగా మారుతున్నాయి. ఈ సెజ్‌లలో మొత్తం 56 ఔషధ యూనిట్లు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. అదనంగా



దేశంలోని ఇతర ఎస్ఈజెడ్‌లలో ఫార్మా, బయోటెక్ రంగాలకు చెందిన 116 యూనిట్లు పనిచేస్తున్నాయి.

### పోలెపల్లి, లింగోజిగూడెం సెజ్‌లు కీలకం

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలెపల్లి గ్రామంలో టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో 101.17 హెక్టార్లలో ఫార్మా ఫార్ములేషన్ ఎస్ఈజెడ్ 2007లో ఏర్పాటు చేశారు. ఇందులో 14 యూనిట్లు పనిచేస్తున్నాయి. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజిగూడెంలో డివిస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో 50.946 హెక్టార్లలో మరో ఫార్మా సెజ్ 2019లో నోటిఫై అయింది. ఇందులో ఒక యూనిట్ కార్యకలాపాలు కొనసాగిస్తోంది.

### ప్రైవేటు పెట్టుబడులతో ఎస్ఈజెడ్‌ల ఏర్పాటు

ఎస్ఈజెడ్ చట్టం-2005, నిబంధనలు-2006 ప్రకారం ఈ సెజ్‌లు ప్రధానంగా ప్రైవేటు పెట్టుబడుల ఆధారంగా ఏర్పడుతున్నాయని మంత్రి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా వ్యక్తులు కూడా ఎస్ఈజెడ్‌లను స్థాపించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల సిఫార్సుల మేరకు బోర్డ్ ఆఫ్ అప్రూవల్ ప్రతిపాదనలను పరిశీలిస్తుందని వివరించారు.

# ప్రణాళిక ప్రకారం ఎస్సీ అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో వినియోగించాలి




**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**– వివిధ శాఖలలో ఎస్సీ అభివృద్ధి నిధుల వినియోగంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రణాళిక ప్రకారం ఎస్సీ అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో వినియోగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, వివిధ శాఖలలో ఎస్సీ అభివృద్ధి ఫండ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, మహిళా శిశు సంక్షేమ శాఖ, రోడ్లు భవనాల శాఖ, ప్లానింగ్, మిషన్ భగీరథ, ఎస్సీడీసీఎల్, ఎస్సీ అభివృద్ధి శాఖ, మొదలగు వివిధ శాఖల పరిధిలో ఎస్సీ అభివృద్ధి ఫండ్ నిధుల వినియోగంపై చర్చించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎస్సీ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి శాఖ పరిధిలో షెడ్యూల్ కులాల లబ్ధిదారు లకు ప్రాధాన్యత ఇవ్వడం కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ పరిధిలో సాగు ఆధునీకరణ, ఇతర అభివృద్ధి పథకాలు ఎస్సీ రైతులకు అమలు చేయడంలో కొంత వెనుకబడి ఉన్నామని, రాబోయే సంవత్సరంలో మరింత మెరుగ్గా ప్రణాళిక సిద్ధం చేసుకుని వచ్చిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హార్టికల్చర్ విభాగంలో ఆయిల్ పామ్, మైక్రో ఇరిగేషన్ పథకాలలో ఎస్సీలకు కేటాయించిన లబ్ధిదారులు 20 శాతం కూడా చేరుకోకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఆరోగ్య లక్ష్మీ స్కీంను మరింత మెరుగ్గా అమలు చేసి పూర్తి స్థాయిలో నిధులు వినియోగించాలని అన్నారు. ప్రతి శాఖకు విడుదల చేసే నిధులలో ఎస్సి లకు, ఎస్టీలకు తప్పనిసరిగా ఖర్చు చేయాలని అన్నారు. ఎస్సి అభివృద్ధి నిధుల వినియోగంపై రిపోర్ట్ పకడ్బందీగా తయారు చేసి పంపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఈడీ ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, సిపిఓ ఏ. శ్రీనివాస్, డిడబ్ల్యూఓ వేల్పుల విజేత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిఆర్డీవో కె. శ్రీరామ్, పిడి హౌసింగ్ బి. శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పోలీస్, విద్యుత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ మండల స్థాయి గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పలు హామీలు

:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, మార్చ్24(నేటి శుభోదయ):గౌడ సమాజం సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కరించేందుకు నా వంతు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.మంగళవారం శంషాబాద్ మండల పరిధిలోని తొండపల్లిలోని ఎంఎస్ గార్డెన్స్‌లో శంషాబాద్ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన గౌడ కులస్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కింది ముఖ్యాంశాలను ప్రస్తావించారు.గౌడ సోదరుల సంక్షేమానికి,వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,కుల వృత్తిని నమ్ముకున్న వారికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.సంఘటితంగా ఉండి కుల అభివృద్ధికి కృషి చేయాలని,సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండలంలోని గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి,వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల గౌడ సంక్షేమ సంఘం నాయకులు,ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో గౌడ కుల బాంధవులు పాల్గొన్నారు.ఎమ్మెల్యేను సంఘం తరపున ఘనంగా సన్మానించి,తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

## గుమ్మడిదలలో జిల్లాకలెక్టర్ విస్తృత పర్యటన



సంగారెడ్డి, మార్చి 24 నేటి శుభోదయ ప్రతినిధి :జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం గుమ్మడిదల మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియను పరిశీలించడంతో పాటు నల్లవల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహాన్ని సందర్శించి లబ్ధిదారుతో మాట్లాడారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ముందుగా గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలు, ల్యాబ్, ఫార్మసీని పరిశీలించి అక్కడి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. రోగుల ఆరోగ్య చరిత్రను డిజిటల్ రూపంలో భద్రపరచడం ద్వారా వైద్య సేవలు మరింత సమర్ధవంతంగా, వేగవంతంగా అందించ వచ్చని తెలిపారు. నెట్‌వర్క్, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యతపై ఆరా తీసి, అవసరమైన అన్ని ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తదనంతరం నల్లవల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహాన్ని సందర్శించిన కలెక్టర్, లబ్ధిదారుతో మాట్లాడి ఇంటి నిర్మాణ నాణ్యత, అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. బిల్లుల చెల్లింపులు సక్రమంగా జరిగాయా అని ఆరా తీసి, ఇల్లు చక్కగా నిర్మించుకున్నందుకు లబ్ధిదారును అభినందించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని జీవిత ప్రమాణాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. పిమ్మట గుమ్మడిదల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి, సిఎస్ఆర్ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై తహసిల్దార్‌తో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. రెవెన్యూ శాఖ ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించేలా కృషి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో తహసిల్దార్ పరమేశ్వర్, నల్లవల్లి సర్పంచ్ రాణి సురేష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యువత చెల్లింపు ఇంటర్న్‌షిప్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా పరిశ్రమల అధికారి ఎ. కీర్తి కాంత్

పెద్దపల్లి, మార్చి-24, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా పరిశ్రమల కేంద్రం పరిధిలోని అర్హత కలిగిన యువతకు ప్రైమ్ మినిస్టర్ ఇంటర్న్‌షిప్ స్కీమ్ (రౌండ్-3) కింద దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని




జిల్లా పరిశ్రమల అధికారి ఎ. కీర్తి కాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆధ్వర్యంలో అమలు చేయబడుతూ, దేశంలోని ప్రముఖ కంపెనీలలో చెల్లింపుతో కూడిన ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించబడుతున్నాయని, దీని ద్వారా యువతకు పరిశ్రమల అనుభవం మరియు నైపుణ్యాభివృద్ధి పొందే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద ఎంపికైన అభ్యర్థులకు చేరిక సమయంలో ఒకమారు ₹6,000 గ్రాంట్, ప్రతి నెల ₹9,000 ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. ఇంటర్న్‌షిప్ కాలం 6 లేదా 9 నెలలు ఉండి, ప్రముఖ సంస్థల్లో ప్రత్యక్ష అనుభవం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండాలని, పూర్తికాల ఉద్యోగంలో ఉండకూడదని సూచించారు. 2026-27 సంవత్సరానికి దరఖాస్తులు ప్రారంభమైనందున అర్హత కలిగిన యువత వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. మరింత సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800 116 090 ద్వారా సంప్రదించవచ్చని, జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పరచుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారి ఎ. కీర్తి కాంత్ ఒక ప్రకటనలో కోరారు.

## అంబేడ్కర్ భవన్,బుల్కాపూర్ నాలా,వీధి వ్యాపారస్తుల విక్రయ కేంద్రాల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలి :సీతారాం దూలపాళ



రాజేంద్రనగర్,మార్చి 24(నేటి శుభోదయ):భారత రాష్ట్ర సమితి మణికొండ నాయకులు సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ సంబంధిత అధికారులకు అంబేద్కర్ భవన్,బుల్కాపూర్ నాలా,వీధి వ్యాపారస్తుల విక్రయ కేంద్రాల ఏర్పాటు,పందెంవాగు బాక్స్ డ్రైన్ కట్టడం,టీం.4 బిల్డర్స్ పై చర్య,ఇండ్ల మధ్యలో రెడీమిక్స్ సిమెంట్ ప్లాంట్లకు అనుమతి నిరాకరణ, ట్రాఫిక్ సమస్య ఉన్న రహదారుల్లో వైన్ షాపులకు అనుమతి నిరాకరణ,సమీకృత సమగ్ర మార్కెట్ ఏర్పాటు తది తర అంశాలపై పలుమార్లు పిర్యాదు చేసినను స్థానిక అధికారుల నుండి స్పందన కరువైనదనీ,అధికారులు ప్రజా సౌకర్యార్థం సంబంధిత పనులు చేపట్టాలని లేనియెడల ప్రజా స్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపట్టగలమనీ హెచ్చరిస్తూ, మంగళవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయమునకు వెళ్లి మెమొరాండంను సమర్పించడం జరిగినదనీ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ పరచారు.అందులో భాగంగా మునిసిపల్ అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ అమృతను కలసి పార్కుల బాగోగులకు సంబంధించి మాట్లాడడంలో భాగముగా నెమిలి నగరు పార్క్,పుప్పాలగూడ బాలాజీ నగర్ లోని పివి నరసింహారావు పార్కు అభివృద్ధి విషయం చర్చించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాద్ రెడ్డి, యలాల కిరణ్,భాను చందర్,సుమనళిని,నూకల మంజు,దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత జిల్లా సాధన లక్ష్యంగా చర్యలు

: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

– 94 గ్రామాలలో వంద రోజుల పాటు ప్రత్యేక టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం

– ప్రపంచ టీబి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: టీబీ రహిత జిల్లాగా ఖమ్మంను తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా స్థానిక బాలాజీ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 100 రోజుల వ్యవధిలో హై రిస్క్ ఉన్న 94 గ్రామాలలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం చేపట్టి అనుమానితులను గుర్తించి అవసరమైన వైద్య పరీక్షల ద్వారా టీబీ వ్యాధి నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. టీబీ వ్యాధి నిర్ధారణ జరిగిన ప్రతి ఒక్కరికి వెంటనే చికిత్స ప్రారంభిస్తామని తెలిపారు. టీబీ ని గుర్తించి, చికిత్స అందించాలని అన్నారు. జాతీయ టీబీ కార్యక్రమం క్రింద గతంలో అనేక స్క్రీనింగ్ కార్యక్రమాలను జిల్లాలో అమలు చేశామని అన్నారు. ప్రస్తుతం జరిగే స్క్రీనింగ్ మరింత మెరుగ్గా జరగాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఈ స్క్రీనింగ్ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ, కార్పొరేషన్, పంచాయతీ పాలక వర్గాలు భాగస్వామ్యం కావాలని అన్నారు. పోలియో తరహాలో టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం విస్తృతంగా జరగాలని అన్నారు. 94 గ్రామాలలో 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి టీబీ స్క్రీనింగ్ నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చే టీబీ కేసులను ఏఐ ద్వారా విశ్లేషించి 94 హైరిస్క్ గ్రామాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ గ్రామాలలో స్క్రీనింగ్ విజయవంతం చేయడం ద్వారా టీబీని నిరోధించవచ్చని అన్నారు. టీబీ రహిత ఖమ్మం జిల్లా సాధన లక్ష్యంగా మనమంతా కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం ఇంటింటికీ చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ స్క్రీనింగ్ పర్యవేక్షణకు నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. టీబీ వ్యాధిపట్ల ఎటువంటి భయాందోళనలు ఉండాల్సిన అవసరం లేదని, దీనిని మనం నివారించవచ్చని, వ్యాధి వ్యాప్తి చెందినప్పటికి సరైన చికిత్సతో నయం చేసుకోవచ్చని అన్నారు.టీబీ వ్యాధి వ్యాప్తి చెందితే వెంటనే చికిత్స అందించాలని, బయటకు చెప్పకుండా ఆలస్యం చేస్తే పరిస్థితి ఆందోళనకర పరిస్థితికి చేరుకుంటుందని అన్నారు. పోలియో తరహాలో టీబీ ని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు. టీబి నిరోధకంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థాయిలో ఉంచిన వైద్యారోగ్య శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ టీబీ వ్యాధికి ప్రస్తుతం భయపడాల్సిన అవసరం లేదని, టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. టిబి చికిత్సకు సంబంధించిన మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, వైద్యుల సూచనల మేరకు మందుల కోర్సు పూర్తి స్థాయిలో తప్పనిసరిగా వాడాలని అన్నారు. టీబీ రహితంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని, దీని సాధన కోసం అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, వైద్యులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో డ్రగ్స్ అసోసియేషన్ వారు అందించిన నిక్క్షయ మిత్ర న్యూట్రీషన్ కిట్లను రోగులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్, జిల్లా టిబి నియంత్రణ అధికారి డా. సుబ్బారావు, వైద్యాధికారులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సి, ఎస్టీ పిసిఆర్, అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు

: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

– పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాలు ప్రతి నెల నిర్వహణ

-- కలెక్టరేట్ లో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో ఎస్సి, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ (పిఓఏ), పౌర హక్కుల పరిరక్షణ (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ -పిసిఆర్) యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వివిధ సమస్యలపై జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు అందించిన వివరాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమ్మ సేవ ఫౌండేషన్ వారు అందిస్తున్న సేవలు దృష్ట్యా అందులో ఉన్న నిరాశ్రయులకు, అనాథలకు గుర్తింపు పత్రాలు ఆధార్, ఇతరత్రా లభించేలా నిబంధన మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సభ్యులు తెలిపిన సమస్యల్లో జిల్లా స్థాయిలో ఉన్న సమస్యలు ఇక్కడే త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని, పింఛన్ల జారీ, అవుట్సోర్సింగ్ ఉద్యోగం, పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాలు ప్రతి నెల నిర్వహించడం, ఖమ్మం నగరం కార్పోరేషన్ 60వ డివిజన్ లో ఉన్న ఎస్సీ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని అన్నారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం అందించిన విధివిధానాల మేరకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పలు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీలు లబ్ధిదారులకు ప్రాధాన్యత లభించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఈడీ ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, సభ్యులు జె. దాస్ మహారాజ్, అన్నం శ్రీనివాసరావు, ఎం. అంజయ్య, జీవి. భద్రయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతమైన యూరాలజి శస్త్రచికిత్సలు



పెద్దపల్లి , మార్చి -24, నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా కొలనూరు కి చెందిన 27 సంవత్సరాల మహిళకు కడుపు నొప్పి తో బాధ పడుతూ జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి కి రాగ వైద్య పరీక్షలు నిర్వహించగా కిడ్నీలో పెద్ద రాయి 2 సీఎం ఉన్నట్లు గుర్తించారు. కొత్త పద్ధతిలో పద్ధతిలో ఎడమ వైపున పిసిఎన్ఎల్(పెర్కుతానేయస్ నీఫరోలితోటోమీ ) శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించి, డీజే స్టెంట్ అమర్చడం జరిగింది.అలాగే గోదావరిఖని కి చెందిన 45 సంవత్సరాల మహిళకు గతంలో కిడ్నీ రాళ్ల సమస్యతో బాధపడుతూ డీజే స్టెంట్ (ట్యూబ్) వేయించుకున్న ఈమెకు, మంగళవారం శస్త్రచికిత్స నిర్వహించి డీజే స్టెంట్‌ను తొలగించడం జరిగింది.ఇట్టి సర్జరీల లో పాల్గొన్న వైద్యుల బృందం, యూరో సర్జన్ డాక్టర్. సంతోష్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్. సాయి ప్రసాద్, అనేస్తేషియా డాక్టర్ భవాని. ఈ ఆపరేషన్ లలో సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు కూడా పాల్గొన్నారు. మరియు ఈ రెండు సర్జరీలు చేసిన వైద్య బృందాలను మరియు ఓటీ సిబ్బంది ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్



ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను,కంటి శస్త్ర చికిత్సలను, ఆర్థో సేవలను, ఫిజియోథెరపీ సేవలు ఉపయోగించుకోవాలని, ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ను నేరుగా కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ , ఆర్ ఎం ఓ ను నేరుగా సూపరింటెండెంట్ లను సంప్రదిశీచగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని ఆయన తెలియచేసారు.

## గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలు పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్

:పుస్తకాలు నర్సింగరావు.



రాజేంద్రనగర్,మార్చి 24 (నేటి శుభోదయ):ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలు పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్స్ తో నిర్వహించిన భారీ ధర్నాలో పాల్గొన్న సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాలు నర్సింగరావు,రాజేంద్ర నగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్,జిల్లా సమితి సభ్యులు జె.ఆనంద్ గౌడ్,జిల్లా సమితి సభ్యులు గండిపేట్ స్వామి,రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జె.విజయ్ గౌడ్,ఆనంద్ గౌడ్,మండల కౌన్సిల్ సభ్యులు జే.సదానంద గౌడ్,శ్రీరాములు,మధు, మహిళా సమైక్య నాయకురాలు కే వాణి తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ స్క్రాపేజీ పాలసీ పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ప్రభుత్వం 2024 సెప్టెంబరు నుండి స్క్రాపేజీ పాలసీ విజయవంతంగా అమలు చేస్తుంది అని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలో 3 వెహికిల్ స్క్రాపింగ్ సౌకర్యాలు ఉన్నాయి అని తెలిపారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు ,సిద్దిపేట జిల్లా వర్గల్,సంగారెడ్డి జిల్లా పాశమైలారం లో ఉన్నాయి అని వివరించారు. పాత వాహనాలు స్క్రాపింగ్ ప్రోత్సహించడానికి లయబిలిటీ మాఫీ , పన్ను రాయితీ లు కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుంది అని తెలిపారు. పాలసీ ద్వారా స్క్రాపేజీ ప్రోత్సహించడానికి పాత వాహనం పైన ఉన్న టాక్స్ బకాయిలు రద్దు, వాహనం కొన్నప్పుడు టాక్స్ కన్సెషన్ ఇవ్వబడుతుంది అని చెప్పారు. తెలంగాణ ఆర్టీసీ లో 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాపేజీ కి పంపిస్తున్నాం. వాటి ప్లేస్ లో ఎప్పటికప్పుడు కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాము.స్క్రాప్ లపై ఎప్పటికప్పుడు ఎప్పటికప్పుడు ప్రత్యేక డ్రైవ్ చేయ బడుతున్నాయి. 15 సంవత్సరాలు దాటిన స్కూల్ బస్సులకు అనుమతి లేదు.కొత్త వాహనాలు కొన్నప్పుడు టాక్స్ కాన్సేషన్ మోటార్ సైకిల్ కి 5 వేలు వరకు , కారులకు 50 వేల వరకు , ట్రాన్స్పోర్ట్ వాహనాలకు 19 శాతం టాక్స్ మినహాయింపు ఉంటుంది అని తెలిపారు. స్క్రాప్ పాలసీ వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 6278 వాహనాలు స్క్రాప్ చేయబడ్డాయి అని చెప్పారు. గ్రీన్ టాక్స్ 2006 లో అమలులోకి వచ్చింది.. 2022 లో పెంచడం జరిగింది అని తెలిపారు. 2025-26 లో గ్రీన్ టాక్స్ 71.14 కోట్లు వసూలు దాదాపు 2 లక్షల వాహనాలకు జరిగింది.2024-25 లో గ్రీన్ టాక్స్ 68.11 కోట్లు వసూలు చేయడం జరిగింది అని తెలిపారు. ఆర్ విఎస్ఎఫ్ లు 2025 నుండి పని చేస్తున్నాయి, ఇప్పటి వరకు 6278 వాహనాలు స్క్రాప్ చేయబడ్డాయి అని తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన ప్రభుత్వ వాహనాలు స్క్రాప్ తప్పనిసరి చేసింది. గత ఏడాది 4285 వాహనాలు స్క్రాప్ చేయబడ్డాయి. ప్రైవేట్ వాహనాలు దాదాపు 2 వేల వాహనాలు స్క్రాప్ చేయబడ్డాయి.15 సంవత్సరాలు దాటిన ప్రైవేట్ వాహనాలకు స్క్రాప్ తప్పనిసరి కాదు కండిషన్ లో ఉన్నంత వరకు వెహికిల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవచ్చు.రాష్ట్రంలో 15 సంవత్సరాలు కంటే పాత వాహనాలు 48 లక్షల 98 వేల వాహనాలు ఉన్నాయి. హైదరాబాద్ లో 16 లక్షలు ఉన్నాయి.గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా స్క్రాపేజీ పాలసీ ఎందుకు తీసుకురాలేదు అని తెలిపారు. రవాణా శాఖ అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.ప్రజా ప్రతినిదులకు ఎమ్మెల్యే , ఎమ్మెల్సీలకు ఈవి వాహనాలు కొనడానికి లోన్స్ ఇవ్వడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలి అని తెలిపారు. ఈరోజు నుండి ఈవీ పాలసీ లో బాగంగా వాహనాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వ ఉద్యోగులకు సైతం 15-20 శాతం డిస్కౌంట్ ఇచ్చేలా కంపెనీలు ముందుకు వస్తున్నాయి అని తెలిపారు.

## గురుకుల ప్రవేశ పరీక్షా ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ

నూరు శాతం సాధించిన టి.ఎల్. పేట విద్యార్థులు.



ఏన్కూరు , నేటి శుభోదయ:: ఏన్కూరు మండలం తూతక లింగన్నపేట గ్రామానికి చెందిన విద్యార్థులు గురుకుల విద్యాలయాలలో ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో తమ ప్రతిభను కనబరిచారు. టి.ఎల్ .పేట, అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 11 మంది విద్యార్థులు వివిధ గురుకుల విద్యాలయాలలో సీట్లు సాధించారు. ఏన్కూరు, వైరా (బాలికలు), వైరా (బాలురు) ,అన్నపురెడ్డిపల్లి గురుకుల విద్యాలయాలలో సీట్లు సాధించారు. వీరంతా టి.ఎల్. పేట గ్రామంలోని జుజ్జూరి కృష్ణమాచారి దగ్గర శిక్షణ పొందారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ గ్రామానికి చెందిన విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధిస్తూ జిల్లాలోనే మంచి గుర్తింపు తీసుకొచ్చారు. గత ఏడాది బాలికల విభాగంలో జిల్లా ప్రథమ స్థానం సాధించిన సంగతి తెలిసిందే .సీట్లు సాధించిన విద్యార్థులను ట్యూషన్ మాస్టర్ కృష్ణమాచారి (సీనియర్ రిపోర్టర్ )ని గ్రామస్తులు అభినందించారు.



## నారాయణఖేడ్ లో శ్రీ సీత రమవార్షిక బ్రహ్మోత్సవాలు, అఖండ హరినామ సప్త ప్రారంభం






నారాయణఖేడ్ మార్చి 24 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పట్టణంలో ని శ్రీ రామాలయంలో నిర్వహిస్తున్న సీతారామ చంద్ర వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు అఖండ హరినామ సప్త ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమం కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు.వారితోపాటు యువ నేత సాగర్ షేట్కార్ పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, పండు, ర్యకల వడ్ల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ఇంటి పన్ను చెల్లించి ప్రభుత్వం అందించే 90శాతం రాయతిని సద్వినియం చేసుకోవాలి

**:అత్తాపూర్ సర్కిల్ డిసి సమ్మయ్య.**




రాజేంద్రనగర్,మార్చి24(నేటి శుభోదయ):ఇంటి పన్ను సకాలంలో చెల్లించి జరగబోవు అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు.మంగళవారం అత్తాపూర్ సర్కిల్-20, రాజేంద్రనగర్ జోన్, జిహెచ్ఎంసి పరిధిలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఏఎంసీ నిర్మల ఆధ్వర్యంలో 24న ఎం.ఎం పహాడి ప్రాంతంలో ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్ల ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడిందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా, ఎం. ఎం క్యూ బ్యాంక్వెట్ హాల్ (డోర్ నెం..4-10-33/2/పి ఎచ్/,2 యజమాని సయ్యద్ అయూబ్ అలీ హుస్సేన్ కు చెందిన వాణిజ్య ఆస్తిపై రూపాయల11,39,149 ప్రాపర్టీ పన్ను బకాయిలు ఉండటంతో సీజ్ చేయబడిందన్నారు. ప్రజలకు విజ్ఞప్తి ఏమనగా,ప్రభుత్వం బకాయిలపై వడ్డీపై 90శాతం రాయితీ కల్పించిందన్నారు.కాబట్టి అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ బకాయిలను వెంటనే చెల్లించగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య,ఏఎంసీ నిర్మల,టి.ఐ హరికిషన్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం

**ఎంఎల్ఎఫ్ పీ జ్యోతి**

మంథని, మార్చి - 24, నేటిశుభోదయ : మంథని మండలంలోని ఏక్లాస్పూర్ గ్రామంలో మంగళవారం పల్లె దావఖాన వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఎఫ్ పి జ్యోతి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మార్చి 24ను ప్రపంచ క్షయ దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. టిబి ఒక సంక్రమణ వ్యాధి కాగా ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని చెప్పారు. రెండు వారాలకు పైగా దగ్గు, రక్తంతో దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు రావడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దగ్గేటప్పుడు నోరు మూసుకోవడం, శుభ్రమైన గాలి ఉండేలా చూసుకోవడం, పోషకాహారం తీసుకోవడం ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చని తెలిపారు. టిబి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందుబాటులో ఉందని చెప్పారు. మందులు పూర్తిగా తీసుకోవాలని, మధ్యలో ఆపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## న్యాయవాద రక్షణ చట్టం ఆమోదశీ

**మంథని బార్ అసోసియేషన్ మంత్రులకు కృతజ్ఞతలు**



మంథని, మార్చి-24, నేటిశుభోదయ :తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశంలో న్యాయవాద రక్షణ చట్టాన్ని ఆమోదించి, శాసనసభ మరియు మండలిలో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మంథని బార్ అసోసియేషన్ మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా సభ్యులు రాష్ట్ర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు చొరవతో ఈ చట్టాన్ని తీసుకువస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. న్యాయవాదుల భద్రత, హక్కుల పరిరక్షణకు ఈ చట్టం కీలకంగా ఉపయోగపడుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరిబాబు, ప్రధాన కార్యదర్శి సహేందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.

## అనుమానంతో భార్యను హతమార్చిన భర్త

**బైక్‌పై శవాన్ని తీసుకెళ్లి పొలాల్లో పడేసిన నిందితుడు!**

**హత్య వివరాలు మీడియాకు వెల్లడించిన ఏసీపీ నారాయణ.**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 24 :అనుమానం పెనుభూతమై ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. తన మాట వినడం లేదని, ఇతరులతో చనువుగా ఉంటోందని భార్యను అత్యంత కిరాతకంగా చంపిన ఘటన షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతదేహాన్ని బైక్‌పై తరలించి పొలాల్లో పడేసిన నిందితుడిని పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్టు చేశారు. హత్య కు సంబంధించిన పూర్తి వివరాలు షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏసిపి లక్ష్మీనారాయణ మీడియాకు వివరించారు. పోలీసులు తెలిపిన ప్రకారం ఘటన వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్‌నగర్ జిల్లా వీరన్నపేటకు చెందిన పానుగంటి నర్సింలు (31), అదే ప్రాంతానికి చెందిన శోభ అలియాస్ శోభారాణి (33)ని నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి మూడేళ్ల కుమార్తె మమత ఉంది. శోభకు అంతకుముందే వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. కొంతకాలం సజావుగా సాగిన వీరి సంసారంలో నర్సింలు మద్యానికి బానిస కావడంతో గొడవలు మొదలయ్యాయి. వేధింపులు భరించలేక శోభ తన కుమార్తెతో కలిసి రంగారెడ్డిగూడెంలోని తన తల్లి వద్ద నివసిస్తోంది. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న నర్సింలు, ఎలాగైనా ఆమెను అంతమొందించాలని పథకం వేశాడు.మాయమాటలతో పిలిపించి.. ఈ నెల 21న నీ కొడుక్కి సైకిల్ ఇప్పిస్తాను, మహబూబ్‌నగర్‌కు రా అని నర్సింలు శోభను నమ్మించి పిలిపించాడు. ఆమె తన కుమార్తెతో కలిసి రాగా, తన గదికి తీసుకెళ్లి మద్యం సేవించాడు. అక్కడ మళ్లీ గొడవ జరగడంతో, ముందే సిద్ధం చేసుకున్న గ్రానైట్ రాయితో ఆమె తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. హత్య చేసిన అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా రక్తపు మరకలను శుభ్రం చేశాడు. అర్ధరాత్రి సమయంలో శోభ మృతదేహాన్ని మూటకట్టి, బైకుపె పెట్రోల్ ట్యాంక్‌పై పెట్టుకున్నాడు. దానిపైనే తన మూడేళ్ల కుమార్తెను కూర్చోబెట్టుకుని, రంగారెడ్డిగూడెం శివారులోని ఓ పొలం గట్టున పడేసి పరారయ్యాడు. మరుసటి రోజు ఉదయం స్థానికుల సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను గమనించి, సోమవారం ఉదయం లింగంపల్లిలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. వారి విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక సెల్ ఫోన్, హత్యకు వాడిన రాయి, రక్తపు మరకలున్న దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ మీడియా కు వివరించారు.నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం, ఎస్‌ఐలు సుశీల, శ్రీకాంత్, రాజేశ్వర్, శివరెడ్డిలను ఫ్యూచర్ సిటీ కమిషనర్, షాద్‌నగర్ డీసీపీ అభినందించారు.

# అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- సిడిపిఓ లు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలి**

**- ఆర్.బి.ఎస్.కే. వైద్యుల ద్వారా సామ్, మ్యామ్ పిల్లలకు వైద్య పరీక్షల నిర్వహణ**

**- అంగన్వాడీల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: అంగన్వాడీ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీల పని తీరుపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి కేవలం 56 శాతం మంది పిల్లలు మాత్రమే 21 రోజుల కంటే ఎక్కువగా వస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం, మంచి పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నప్పటికీ పిల్లలు రాకపోవడానికి గల కారణాలను గమనించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ లోపం ఉంటే వెంటనే అవసరమైన పోషకాలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈ అంశాన్ని తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సిడిపిఓలు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ ప్రజలలో విశ్వాసం కల్పించి, అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రెగ్యులర్ గా వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, పిల్లల హాజరు చాలా కీలకమని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో రిజిస్టరైన పిల్లలు కనీసం 85 శాతం కంటే ఎక్కువ హాజరు కావాలని కలెక్టర్ సి.డి.పి.ఓ., అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు.గర్భిణీ స్త్రీలు, పిల్లలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే హాజరు శాతం ఖమ్మం అర్బన్, మధిర మండలంలో చాలా తక్కువగా ఉందని అన్నారు. నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో సహించమని, భవిష్యత్తులో ఇంప్రూవ్ కాకపోతే చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సూపర్ వైజర్ తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ పని తీరు ఇంప్రూవ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఏప్రిల్ నెలలో ఇంప్రూవ్ మెంట్ లేని పక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.మధిర ప్రాంతంలో గర్భిణీ మహిళలు, బాలింతలతో సమావేశం నిర్వహించి వారికి అవసరమైన వసతులు అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిడిపిఓ మండల పరిధిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నారో రిపోర్టు తయారు చేయాలని, ప్రతి నెలా కనీసం 15 రోజులు ఫీల్డ్ విజిట్స్ చేయాలని కలెక్టర్ అన్నారు. పిల్లల ఎదుగుదల రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ సామ్, మ్యామ్ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పోషకాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆర్.బీ.ఎస్.కే. వైద్యులు పంపుతున్నామని, పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు వైద్యులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆర్.బి.ఎస్.కే. వైద్య బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసే ముందే సమాచారం అందిస్తే సామ్, మ్యామ్ పిల్లలను వైద్య పరీక్షలకు అందుబాటులో పెడతారని, అంగన్వాడీ కేంద్రాలలో ఆర్.బీ.ఎస్.కే. వైద్యుల బృందం కనీసం రెండు గంటల సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో కనీసం 500 మంది పిల్లలు సామ్, మ్యామ్ నుంచి బయట పడేయడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పిల్లలందరికీ ఆభా, ఆధార్, అపార్ కార్డు 100 శాతం జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో మెనూ తప్పకుండా పాటించేలా చూడాలని, పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు రెగ్యులర్ గా కోడి గుడ్లు పంపిణీ చేయాలని అన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మేర టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ప్రదీప్ బాబు, సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే 1908 కు సమాచారం అందించాలి**

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పిల్లల భద్రత - డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సెయింట్ మేరిస్ స్కూల్ లో నిర్వహించిన పిల్లల భద్రత - డ్రగ్స్ కు అడ్డుకట్ట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మేయర్ పునకోల్లు నీరజ, ఈగిల్ టీమ్ ఎస్పీ గిరిధర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని, డ్రగ్స్ వాడకం వల్ల ఒకరి జీవితం మాత్రమే ప్రభావితం కాదని, కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం అధికారులు మాత్రమే చేయలేరని, ప్రజలంతా సమిష్టిగా ఉంటూ అధికారులకు సహకరిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ అన్నారు. డ్రగ్స్ వాడకం ప్రారంభించకముందే మనమంతా మేల్కొనాలని అన్నారు. డ్రగ్స్ వాడకం నివారణ కోసం విద్యా సంస్థలలో ఏర్పాటు చేసిన క్లబ్స్ బలోపేతం చేయాలని, డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను పిల్లల ద్వారా చెప్పించాలని అన్నారు. ప్రతి పేరెంట్, టీచర్ మీటింగ్ లో డ్రగ్స్ గురించి చర్చ జరగాలని అన్నారు. పాఠశాలకు అధికంగా గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమై పిల్లల ప్రవర్తన రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే దానికి కారణాలను పరిశీలించాలని, ఎక్కడైనా డ్రగ్స్ కు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే తగిన చికిత్స అందించి ఆ అలవాటు నుంచి బయట పడేయాలని అన్నారు.యువత డ్రగ్స్ వంటి వాటి వైపు వెళ్లకుండా చూసేందుకు క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వం నూతనంగా నిర్మించే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లలో కూడా క్రీడలకు సంబంధించి ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రతి ఒక్కరు డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ తెలిపారు. పరిసర ప్రాంతాలలో ఎవరైనా డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. 1908కు వచ్చిన సమాచారం పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. మాదకద్రవ్యాల సమస్య ఓ సామాజిక సమస్య అని, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ఆరోగ్యశాఖ, మాదకద్రవ్య నివారణ సంస్థలు, సమాజం అందరూ కలిసి సమష్టిగా చైతన్యం పెంచినప్పుడే మాదకద్రవ్యాల ప్రమాదం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలుగుతామన్నారు. డ్రగ్స్‌కు బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు.రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా సేవలు అందించి బాధితుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నామని అన్నారు. సమావేశంలో తెలుసుకున్న ప్రతి అంశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. సిగరెట్, మద్యం, గంజాయి డ్రగ్స్ సేవకం వల్ల మన ఆరోగ్యం పాడవుతుందని మేయర్ తెలిపారు. స్కూల్ స్థాయి నుంచి చాక్లెట్ల రూపంలో గంజాయి అలవాటు చేసేందుకు కొందరు దుర్మార్గులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. పాఠశాల వద్ద తెలియని వ్యక్తులు ఇచ్చే చాక్లెట్లు పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని మేయర్ సూచించారు. యువత బాగుంటేనే మన దేశం అభివృద్ధి చెందుతుందని, డ్రగ్స్ గంజాయి వంటి అలవాట్ల బారిన పడవద్దని మేయర్ విజ్ఞప్తి చేశారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం దేశంలో పెద్ద సమస్యగా మారిందని, డ్రగ్స్ నివారణకు పోలీసు, ఎక్సైజ్ శాఖలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ వాడకం వల్ల మన ఆరోగ్యం కుటుంబం అనేక సమస్యలు ఎదుర్కొంటుందని, దేశ భవిష్యత్తు యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డ్రగ్స్ నియంత్రణ పై రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, ఖమ్మం డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, విద్యా శాఖ సీఎంఓ ప్రవీణ్ కుమార్,అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సేవకుడు ప్రభుత్వ విప్ బీర్ల ని విమర్శిస్తే సహించేది లేదు

**మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 24 (నేటి శుభోదయ)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య గారిని విమర్శిస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి గారు ఘాటుగా హెచ్చరించారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ....గత పదేళ్లలో అధికారంలో లేకపోయినా రాష్ట్రంలో ఏ నాయకుడు కరోనా సమయంలో చేయలేని ప్రజా సేవా ప్రతి గామ గ్రామంలో ఆలేరు నియోజక వర్గ వ్యాప్తంగా గడప గడపకు కూరగాయాలు, నిత్యావసర సరుకులు, మాస్కులు ,వాటర్ ప్లాంట్ లు, మంచి నీళ్ల క్యాన్లు, ఆంబులెన్సు సౌకర్యం కల్పించిన మంచి మనసున్న నాయకుడు ఆలేరు అభివృద్ధి ప్రధాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు శ్రీ బీర్ల అయిలయ్య గారి పట్ల అనుచితంగా విమర్శించడం సరికాదని హెచ్చరించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ళ పాలనలో అరకొర నిధులతో సర్పంచులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యల పాలు చేసిన ఘనత బిఆర్ఎస్ పాలనది, ఆనాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు అదే అప్పటి ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారిని వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరితే లేదు అని మీరు గ్రామ పంచాయతీ తీర్మాణం ఇచ్చిన ఇవ్వకున్న తమ బి ఆర్ ఎస్ నాయకులకు కార్యకర్తలకు పనులు ఇస్తామని అవమానించారన్నారు కానీ మన కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో గౌరవ ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల అయిలయ్య గెలిచిన రెండు ఏళ్ళల్లో ఆత్మకూరు మండలానికి ఇప్పుడు వరకు దీ=సా సర్పంచు లు గా గెలిచిన దగ్గర పెట్టిన పలు అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులు ఆత్మకూరు టౌన్ కు 3 కోట్ల 50 లక్షలు పల్లెపహాడ్ కు 80 లక్షలు లింగరాజు పల్లి కు 1.35 లక్షలు కు 35 లక్షలు రాఘవపురం కు 30 లక్షలు పుల్లాయిగూడెం కు 30 లక్షలు రహీంఖాన్ పేట కు 40 లక్షలు ఖప్రాయిపల్లి కు 40 లక్షలు తుక్కాపురం కు 40 లక్షలు మొదుగుబావి గూడెం కు 10 లక్షలు కేటాయించగా ఇంకా ఇంతగా వ్యక్తిగతంగా విమర్శించడం తగదు అని అంతేగాకుండా గత ఏడాది ప్రస్తుత మండు వేసవి లో కూడా బిక్కెరు వాగు పరిసర ప్రాంత అన్నదాతల కోసం చెరువులు కుంటలు నింపిన అపర భగీరతుడు బీర్ల అయిలయ్య గారి గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని , గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో నిధులు ఇవ్వకపోగా అధికారుల తో వత్తిడులకు గురిచేసి సొంత డబ్బులతో పనులు చేయించి ఆత్మహత్యలకు గురి చేసింది బి ఆర్ ఎస్ కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం గెలిచిన బి ఆర్ ఎస్ సర్పంచులు నోరు అదుపులో పెట్టుకొని ఆత్మ పరిశీలన చేసుకొని గౌరవ ప్రధంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారితో కలిసి గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అంకితభావం తో పనిచేయాలని పని కట్టుగొని వ్యక్తి గత విమర్శలు చేస్తే మా నాయకులు కార్యకర్తలు తగిన గుణపాఠం చెపుతారు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి,మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జన్నాయికోడె నగేష్ సీనియర్ నాయకులు తుమ్మల నర్సి రెడ్డి, మాజీ సర్పంచులు కొమిరెల్లి రాం రెడ్డి, సుబ్బారు వెంకటేశ్వర్లు, దయ్యాల రాజు, కోసన కిష్టయ్య, సుంకిశాల ఎల్లయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మా రెడ్డి,మాజీ ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మాజీ దేవస్థాన చైర్మన్ గుండేగాని ఐలయ్య పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఎలగందుల శ్రీను ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తర్ల అనిల్, చీూఖ× జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేగాని కిరణ్,పట్టణ చీూఖ× అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి చీూఖఱ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ వార్డు సభ్యులు ఎలగందుల సైదులు, బూడిది శేఖర్ నాయకులు రంగ శ్రీను,కోరే మల్లేష్,ఉగ్గే నరేష్, తవిటి వెంకటేశ్వర్లు,ఎర్ర లింగారెడ్డి,మెట్టు తిర్మల్ రెడ్డి,పాశం అనంత రెడ్డి,దిగోజు శ్రీను,ఎండి జహంగీర్,కొంగరి పరుషరాములు,ధీగోజు సురేంద్ర చారీ, ఎలిమినేటి సురేష్,గడ్డం హరీష్,రాచమల్ల ప్రసాద్,ఏనుగు అరుణ్,గంధం రాము, పైల్ల మహేష్,పాశం మణికంఠ,ఎలగంధుల సాయి,కందడి మధు,ధిగోజు భరత్,తదితరులు పాల్గొన్నారు...



# ప్రపంచ క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం

**ఎంఎల్ఎఫ్ పీ జ్యోతి**




మంథని, మార్చి - 24, నేటిశుభోదయ : మంథని మండలంలోని ఏక్లాస్పూర్ గ్రామంలో మంగళవారం పల్లె దావఖాన వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఎఫ్ పి జ్యోతి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మార్చి 24ను ప్రపంచ క్షయ దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. టిబి ఒక సంక్రమణ వ్యాధి కాగా ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని చెప్పారు. రెండు వారాలకు పైగా దగ్గు, రక్తంతో దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు రావడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దగ్గేటప్పుడు నోరు మూసుకోవడం, శుభ్రమైన గాలి ఉండేలా చూసుకోవడం, పోషకాహారం తీసుకోవడం ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చని తెలిపారు. టిబి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందుబాటులో ఉందని చెప్పారు. మందులు పూర్తిగా తీసుకోవాలని, మధ్యలో ఆపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గృహ వినియోగ సిలిండర్ లు పక్కదారి పడుతున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**



మంథని, మార్చి -24, నేటిశుభోదయ : మంథని మున్సిపాలిటీలో పెద్ద పెద్ద హోటల్స్, రెస్టారెంట్,టిఫిన్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో వాణిజ్య సిలిండర్ ను వాడకుండా గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్ ను వాడుతున్నారు గృహ నివాసాలకు వినియోగించాల్సిన వంటగ్యాస్ పక్కదారి పడుతున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు సొర చేపను వదిలి చిన్న చేపను పట్టినట్లుగా పెద్ద హోటల్లను ను వదిలి చిన్న హోటల్స్ పై తనిఖీలు నిర్వహించి చిరు వ్యాపారును ఇబ్బందులకు గురి చేస్తున్నారు బస్టాండ్ సమీపంలో ఒక హోటల్లో అక్రమ గ్యాస్ సిలిండర్ల వాడకం కనబడుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం తనిఖీలు నిర్వహించడానికి వెనకడుగు వేస్తున్నారు యదేచ్ఛగా రెవెన్యూ అధికారులకు కనబడే లాగా గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తున్న హోటల్ కానీ దాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఇతర హోటల్స్ పైన దాడి చేసిన సంఘటనలే లేవు గ్యాస్ వినియోగం అంతా ఆన్లైన్ అయినా మోసాలు మాత్రం ఆగడం లేదు వ్యాపారుల వద్ద డొమెస్టిక్ స్టిలిండర్లు కళ్లేదుటే కనిపిస్తున్న రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడరు గ్యాస్ దొరకని నెపంతో కొన్ని హోటల్స్ లో ఒక టిఫిన్ కు యాభై రుపాయలకు కి పైగా వసూలు చేస్తున్నారు యదేచ్ఛగా గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండరర్లు వినియోగిస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారుల చర్యలు శూన్యమనే వాదనలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా నిష్పక్షపాతంగా అన్ని హోటల్స్ పైన తనిఖీలు నిర్వహించి పేదలకు అందె సబ్సిడీ గ్యాస్ తప్పుదారి పట్టకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటన లో తెలిపారు .

## డ్రగ్స్ రహిత సమాజం మన అందరి ధ్యేయం

**: పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: డ్రగ్స్ రహిత సమాజం మన అందరి ధ్యేయమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు కార్యక్రమం ముదిగొండ మండలం మేడేపల్లి నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన పెంచి జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని యువతకు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ కి బానిసలూ కాకుంటే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చన్నారు.



మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైన సామజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తాయన్నారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలు, స్నేహితులపై నిఘా ఉంచి వారి కదలికలను గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు చెడు స్నేహలకు దూరంగా ఉండి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఆల్కహాల్ వినియోగం ఫ్యాషన్ గా మారిపోయిందని ఇది ఎంత మాత్రం మంచిది కాదన్నారు. ముఖ్యంగా యువత విద్యపై దృష్టి కేంద్రీకరించాలని, డ్రగ్స్ వినియోగం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైనా గంజాయి, గ్రామాల్లో డ్రగ్స్ వినియోగానికి సంబంధించి సమాచారం తెలిస్తే తక్షణమే 1908 లేదా పోలీస్ వారికి తెలియజేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించారు. ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ మురళి, నార్కోటిక్ ఏసీపీ సోమనాథం, ఎస్సై సంతోష్,సామినేని వెంకటేశ్వరరావు గ్రామ పెద్దలు, చెరుకుపల్లి జగన్నాథం సర్పంచ్ మేడిపల్లి, తోట వెంకటేశ్వర్లు సర్పంచ్ కట్టుకూరు, కందుల బాలచందర్ వెంకటాపురం సర్పంచ్, పాల్గొన్నారు.

### అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై

## అసెంబ్లీలో తీర్మానం చేయాలి



మంథని, మార్చి -24, నేటిశుభోదయ : మంథ నిలో అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వనజారాని, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్వాడీలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేసి పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఐసిడిఎస్ కు సరిపడా నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ ఈ పి చట్టాన్ని వ్యతిరేకిస్తూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడీలకు ఒక పూట బదులను నిర్వహించాలని మే నెలలో టీచర్లకు ఆయాలకు ఇద్దరికీ ఒకేసారి ఎలాంటి ఆటంకాలు లేకుండా సెలవులు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీలకు క్రమం తప్పకుండా వేతనాలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు కే కుమారి, స్వరూప,సుగుణ,శోభ, సులోచన,భాగ్య,సుజాత తదితర అంగన్వాడి టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివ చారి**

**శివచారిని హౌస్ అరెస్ట్ చేసిన కొత్తూర్ పోలీసులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చ్ 24 :పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివ చారి డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫీజు బకాయిలు చెల్లించాలంటే డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీకి పిలుపునివ్వగా మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ యువ నాయకుడు శివచారిని ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి అక్రమ అరెస్టుల ద్వారా ప్రజా వ్యతిరేకత నుండి ప్రభుత్వం తప్పించుకోలేదన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మాణం అవుతోందని.. వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వం విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరు పూర్తి విరుద్ధంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు.

## వికారాబాద్ జిల్లా బీజేపీకి దిక్సూచి డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి నాయకత్వం



నేటి శుభోదయ వికారాబాద్ జిల్లా ప్రతినిది 24 మార్చి :వికారాబాద్ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీకి ఒక స్పష్టమైన దిశను చూపిస్తూ ముందుకు నడిపిస్తున్న నాయకుడిగా డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పేరు ప్రత్యేకంగా వినిపిస్తోంది. మాజీ జిల్లా అధ్యక్షుడిగా తన అనుభవాన్ని ఉపయోగించుకుంటూ, ప్రస్తుతం తెలంగాణ డాక్టర్ సెల్ కన్వీనర్గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, పార్టీ లో ఉన్న అంతర్గత విభేదాలను పక్కన పెట్టి సమన్వయంతో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.పార్టీ శక్తిని విస్తరించడంలో, కార్యకర్తల్లో నమ్మకం నింపడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పవచ్చు. వికారాబాద్లో బీజేపీ ఉనికిని నిలబెట్టడమే కాకుండా, ప్రజల సమస్యలపై స్పందించే వేదికగా పార్టీని తీర్చిదిద్దడంలో ఆయన కృషి కనిపిస్తోంది. ప్రభుత్వంపై ఏదైనా అసమ్మతి లేదా విమర్శ తెలియజేయాలంటే ప్రస్తుతం పార్టీ తరపున గళం వినిపించగల నాయకుడిగా కార్యకర్తలు ఆయనను భావిస్తున్నారు.ఇక రాబోయే రోజుల్లో ఆయన మరింత ఉన్నత పదవులు చేపట్టాలని, పార్టీకి మరింత బలం చేకూర్చాలని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సమయోచిత నిర్ణయాలు, క్రమబద్ధమైన నాయకత్వం ఉంటే వికారాబాద్లో బీజేపీకి మరింత మంచి భవిష్యత్తు ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఎస్ ఎస్ బి ఇటుక బట్టిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు వినతి పత్రం

**6 వ వార్డు కౌన్సిలర్ శ్రీలత క్రాంతి**



మంథని, మార్చి 24, నేటిశుభోదయ : పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని గంగాపురిబోయిన్పేట్ ప్రధాన రహదారిపై ఉన్న ఎస్ ఎస్ బి ఇటుక బట్టిపై చర్యలు తీసుకోవాలని బోయిన్పేట్ 6వ వార్డ్ కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలతక్రాంతి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ ఇటుక బట్టి కారణంగా ప్రమాదాలు, మరణాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. బొగ్గును అనుమతులు లేకుండా అక్రమంగా వినియోగించడం, మట్టిని అనుమతి లేకుండా సేకరించడం జరుగుతుందన్నారు. వాయు కాలుష్యం, బూడిద రేణువుల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, లారీల రాకపోకలతో విద్యుత్ ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయని తెలిపారు. దుమ్ము కారణంగా స్థానికులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ భూమిపై నిబంధనలు పాటించకుండా బట్టిని నిర్వహిస్తున్నారని, కార్మికులకు కనీస సౌకర్యాలు కూడా లేవని ఆరోపించారు. అలాగే ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేసిన బొక్కలవాగు బ్రిడ్జి పనులకు ఈ బట్టి ఆటంకంగా మారే అవకాశం ఉందన్నారు. వెంటనే చర్యలు తీసుకుని ఇటుక బట్టిని తొలగించి ప్రజల భద్రతను కాపాడాలని కలెక్టర్ను కోరారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు

**చలో అసెంబ్లీ'కి వెళ్లకుండా బిఆర్ఎస్ యువ నాయకుడి గృహ నిర్బంధం**

**మేకల రాఘవేందర్ యాదవ్ కొత్తూర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 24 :రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మేకల రాఘవేందర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమానికి బయలుదేరుతుండగా, మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో పోలీసులు ఆయనను ముందస్తుగా గృహ నిర్బంధం చేసి, అనంతరం పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా మేకల రాఘవేందర్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులు సరికాదు, ప్రజా సమస్యలపై పోరాడుతుంటే అరెస్టులతో అణచివేయాలని చూడటం దుర్మార్గమని, ఇలాంటి చర్యల ద్వారా ప్రభుత్వం ప్రజా వ్యతిరేకత నుండి తప్పించుకోలేదని మండిపడ్డారు.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, అలాంటి విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ను నిలిపివేసి వారి చదువులను ఆటంకపరచడం దారుణమన్నారు.ప్రభుత్వం విద్యార్థుల పట్ల మొండివైఖరి వీడాలని, పెండింగ్లో ఉన్న ప్రతి పైసాను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని, ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రాఘవేందర్ యాదవ్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

### సీఎస్ఆర్ ద్వారా చేపట్టిన అభివృద్ధి

## పనుల పై సమీక్ష నిర్వహించిన

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, మార్చి-24, నేటి శుభోదయ: సి.ఎస్.ఆర్ నిధులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సీఎస్ఆర్ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పైసంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..... సిఎస్ఆర్ క్రింద జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలం పరిధిలో సిఎస్ఆర్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు వాటి ప్రస్తుత స్థితిగతులపై నివేదిక అందించాలని అన్నారు. సింగరేణి ద్వారా రామగుండం పరిధిలో ఐదు కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిఎస్ఆర్ నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పెట్టామని , అవి మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులు ఎప్పటికప్పుడు జరిగేలా చూడాలని అన్నారు. రామగుండం లో ఉన్న గ్రంథాలయ ఆధునికరణ, ఫర్నిచర్, అవసరమైన బుక్స్, ఇతర సదుపాయాల కల్పన కోసం నిధులు వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్టిపిసి యాష్ పాండ్ వద్ద ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వసించాలని కలెక్టర్ సూచించారు. సీఎస్ఆర్ నిధులతో చేసే అభివృద్ధి పనులకు సంబంధించిన యూసి లు ఎప్పటికప్పుడు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు

**-ఈగల్ ఫోర్స్ సి ఐ హేమారాణి.**




ఏన్కూరు, నేటి శుభోదయ::చిన్నతనంలో మత్తుకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని ఈగల్ ఫోర్స్ సీఐ కే హేమా రాణి అన్నారు.మంగళవారం డ్రగ్స్ నిర్మూలన పై ఏన్కూరు కమ్మవారి కళ్యాణ మండపంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రధాని సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. మండల పరిధిలోని గుడ్ న్యూస్ పాఠశాల, తిమ్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జన్నారం గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ.... మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనార్థాలను విద్యార్థులకు వివరించారు.డ్రగ్స్ వీడితేనే భవిష్యత్తు ఉంటుందని ఆమె తెలిపారు. డ్రగ్స్ ను నిర్మూలిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం కల్లూరు సీఐ ముత్తు లింగం మాట్లాడుతూ .....డ్రగ్స్ పై ప్రతి ఒక్కరు సైనికుల్లా యుద్ధం చేయాలని కోరారు. గంజాయి కి పాఠశాల విద్యార్థులు కూడా అలవాటు పడటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నారబోయిన సంధ్య, ఎంఈఓ పి నాగిరెడ్డి, ఏవో నరసింహారావు, పీహెచ్సీ వైద్యులు రాములు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వేమురాజు, సర్పంచులు గుగులోత్ ప్రవీణ్, ఇంజశీ శేషగిరిరావు, మల్కం లక్ష్మి,సురేష్, మనీ,ఉప సర్పంచులు నామా వెంకయ్య, వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు రాఘవరావు, వర్జీనియా తదితరులు పాల్గొన్నారు..





## నూతన సీసీ రోడ్ నిర్మాణపనులు ప్రారంభశీ

**ఎక్లాస్ పూర్ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్**



మంథని, మార్చి -24, నేటిశుభోదయ : రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ల ఆదేశాల మెరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా ఎక్లాస్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో (నెల్లిపల్లె )10వ వార్డ్ లో చల్ల పోచమల్లు ఇంటి నుండి జెట్టి పెద్ద కిష్టయ్య ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణము పనులు ఎక్లాస్ పూర్ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లో ఉపసర్పంచ్ అప్పల పర్వతాలు ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి పెరవేన లింగయ్య యాదవ్ వార్డ్ సభ్యులు గంట ప్రశాంత్, పంచిక దేవేందర్, బండి లావణ్య శంకర్, రాదండి దేవి రాజనర్సు, గువ్వల రాజశేఖర్, గుడిమల్ల తిరుపతి, తగరం రాణి రాజు , ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జంజర్ల శైలందర్ మాజీ ఎంపీటీసీ పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధారపు నితీష్, జడ్పీ అర్జున్ దండే ముత్తయ్య మాజీ వార్డు సభ్యులు జెట్టి శంకర్ ,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

### వంట గ్యాస్ కొరతతో సామాన్యుల

## బతుకు భారమైతే కేంద్రానికి పట్టదా

**: ఎమ్మెల్సీ తాతా మధుసూదన్**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో నెలకొన్న తీవ్రమైన గ్యాస్ సిలిండర్ల కొరతను నిరసిస్తూ, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మంగళవారం అసెంబ్లీ ఎదుట గన్ పార్క్ వద్ద నిరసన చేపట్టారు. చేతిలో గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులు పట్టుకుని, ప్రభుత్వాల వైఖరికి వ్యతిరేకంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన నినదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ "రాష్ట్రంలో గ్యాస్ కొరత వేధిస్తుంటే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏమాత్రం సఖ్యత లేదని మండిపడ్డారు.



కేంద్రం గ్యాస్ పంపడం లేదని రాష్ట్రం, రాష్ట్రమే సరిగ్గా పంపిణీ చేయలేకపోతోందని కేంద్రం ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, కృత్రిమ కొరతను సృష్టిస్తూ సామాన్య గృహిణులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. కేంద్రంతో మాట్లాడి గ్యాస్ నిల్వలను తెప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని, కేవలం ప్రకటనలకే పరిమితమవుతూ ప్రజలను వంచిస్తోందని ధ్వజమెత్తారు. గ్యాస్ దొరక్క హోటళ్లు, చిన్న వ్యాపారులు మూతపడే స్థితికి వచ్చారని, గృహ వినియోగదారులు నెలల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుంటే సామాన్యుడు బలిపశువు అవుతున్నాడని అన్నారు". ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## ధాన్యం నిల్వ చేసేందుకు గోదాములలో స్థలం సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, మార్చి-24, నేటి శుభోదయ: ధాన్యం నిల్వ చేసేందుకు గోదాములలో స్థలం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలో పర్యటించారు. పెద్దపల్లి మండలం లోని ప్రభుత్వ ఆయుర్వేద హోమియో యునాని వైద్య కళాశాల, రాఘవపూర్ లోని జిఎంఆర్ వేర్ హౌసింగ్ గోదాములను, శాంతి నగర్ లోని వేర్ హౌసింగ్ గోదాములను అదనపు కలెక్టర్ వేణు తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... రాబోయే యాసంగి సీజన్ నందు ధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తుగానే ఎస్.డబ్ల్యూ.ఎస్ పరిధిలో ఉన్న గోదాములలో ఖాళీ స్థలం ధాన్యం స్టోర్(నిల్వ) చేసుకునేందుకు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గోదాములలో ఉన్న బియ్యం త్వరగా లిఫ్ట్ చేసి ధాన్యం స్టోర్ చేసుకునేందుకు వీలుగా స్థలం కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.ఆయుష్ ఆసుపత్రి నందు వస్తున్న రోగుల వివరాలు, అందుబాటులో ఉన్న మందులు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రికి అవసరమైన మందుల స్టాక్ ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయూష్ ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి సి హెచ్ ఎస్. డా.శ్రీధర్,డా. మారుతి ,డి.సి.ఎస్.ఓ.శ్రీనాథ్, డి.ఎం. సివిల్ సప్లై శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## షహీదీ దివస్ (అమరవీరుల దినోత్సవం)




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కేంద్ర ప్రభుత్వం మేరా యువభారత్ ఖమ్మం కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఆదేశాల మేరకు అకౌంట్స్, ప్రోగ్రాం అధికారి కమర్తపు భాను చందర్ సహకారంతో యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం రఘునాధపాలెం మండలం బీసీ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. 1931లో భగత్ సింగ్ రాజ్ గురు, సుకుదేవ్ లకు మరణశిక్ష అమలు చేసిన జ్ఞాపకార్థముగా భారత దేశంలో మార్చి 23న షహిద్ దివాస్ అనగా అమరవీరుల దినోత్సవం పాటిస్తారు. ఖమ్మం జిల్లా బీసీ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో షహిద్ దివస్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం, మేరా యువ భారత్ ఆధ్వర్యంలో "నా భారత్ నా బాధ్యత" అనే నినాదం కింద శ్రమదానం, పాదయాత్రలు కార్యక్రమాలు జరగాయని, సేవా కార్యక్రమాల ద్వారా అమరవీరులను గౌరవించుకొని యువతను ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, భాను చందర్ యువతీ యువకులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ ప్రెసిడెంట్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్, కళాశాల ప్రొఫెసర్ స్వాతి, సునీత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘనంగా నిర్వహించడానికి సహకరించినందుకు గాను కళాశాల యాజమాన్యానికి మై భారత్ కృతజ్ఞతలు తెలిపింది.




Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# వన్యప్రాణుల చట్టం క్రింద కేసు నమోదు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి 24.:సిరికొండ మండలం నారాయణ పల్లి గ్రామానికి చెందిన శివరాత్రి గంగాధర్ తండ్రి పేరు గంగారం అను వ్యక్తి ఈనెల 23వ తేదీ రోజున అడవి పంది మాంసం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు అతన్ని పట్టుకొని వన్యప్రాణుల సెక్షన్ 40/187 నీకు నమోదు చేయడమైనది. అని అలాగే ఎవరైన వన్యప్రాణులను వేటాడిన1972 ప్రకారం కేసు నమోదు చేయబడుతుందని అటవీ శాఖ రేంజ్ అధికారి నర్సింగ్ రావు తెలిపారు.

# - అమెరికా సామ్రాజ్యవాదం కు లొంగుబాటు భారత రైతాంగానికి హానికరం

**- రైతు సంఘాల ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం**




వైరా, నేటి శుభోదయ ::: భారత ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదం కు లొంగుబాటు భారత రైతాంగానికి తీవ్రమైన హాని చేస్తుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్ కె ఖాసిం అన్నారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు వైరా లో రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయోద్యమ అమరవీరుల భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 95 వర్ధంతి సందర్భంగా అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు కొండా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్ కె ఖాసిం మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం తమ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రపంచ దేశాలపై యుద్ధం చేస్తూ మరోవైపు ఆర్థిక దిగ్బంధం చేయడం ద్వారా లొంగదీసుకుటుంది అన్నారు. భారత వస్తువులు పైన దిగుమతి సుంకాలు పెంచి ఒత్తిడి ద్వారా వ్యవసాయ వాణిజ్య పై కేంద్ర ప్రభుత్వం తో ఒప్పందం చేసుకుంది అన్నారు. అమెరికా భారత్ వ్యవసాయ వాణిజ్య ఒప్పందం అమలు జరిగితే మొక్కజొన్న, గోదాములు, బియ్యం, పాలు దిగుమతులు పెరగడం వల్ల మన రైతులు తీవ్రంగా నష్టపోతారు అని అన్నారు, భగత్ సింగ్ ,రాజ్ గురు,సుఖదేవ్ దేశం కోసం పసి తనము లోనే ప్రాణాలర్పించిన చరిత్ర ఉందని అన్నారు వలస వాదానికి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత ప్రజలు 200 సంవత్సరాలు పోరాడిన చరిత్ర ఉందని అన్నారు నెహ్రూ కాలం నుంచి అలీన ఉద్యమం ద్వారా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలబడిన భారత ప్రభుత్వం ఇటీవల కాలంలో అమెరికా చేస్తున్న దుర్మార్గాలను ఖండించలేనటువంటి దుస్థితికి దిగజారటం సరికాదని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలు నిలబడాలని కోరారు ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు,రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, గారపాటి అశోక్,కామినేని రవి, యనమద్ది రామకృష్ణ, నర్వనేని సత్యం,తోట నాగేశ్వరరావు, అమరనేని కృష్ణ,వడ్లమూడి మధు, వేల్పుల రాములు, గుంటుపల్లి బాబు,చల్లా ఉపేందర్, యశ్వంత్, లక్ష్మయ్య, వాసు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాదాల్ ఉపాధ్యాయ - ప్రశిక్షణ మహాభియాన్

**ఏకాత్మ మానవతావాదం బిజెపి పార్టీ నాయకులు**



మంథని, మార్చి -24, నేటిశుభోదయ : మంథని లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహానీయ చింతకుడు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారి జయంతిని ఘనంగా నిర్వహించాం.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నాయకులు, దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన "ఏకాత్మ మానవతావాదం" (ఇంటిగ్రాల్ హ్యూమానిసం) సిద్ధాంతం భారత దేశ అభివృద్ధికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన న్యాయం, గ్రామీణాభివృద్ధి, స్వావలంబన వంటి అంశాలు ఆయన



ఆశయాలుగా వివరించారు.ప్రస్తుతం దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదానికి ఆయన ఆలోచనలు ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు కూడా ఆయన సిద్ధాంతాలకు అనుగుణంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా అందరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని సంకల్పం చేశారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల అనాధ, వృద్ధ అశ్రమాల సందర్శన




ఖమ్మం , నేటి శుభోదయ : స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 25, 26 న జరిగే జాతీయస్థాయి టెక్నికల్ అండ్ కల్చరల్ ఫెస్ట్ శ్రీ చైతన్య ఉత్సవ్- 26 లో సామాజిక సేవ అనే అంశం లో భాగంగా ఖమ్మం పట్టణంలోని పదమూడు అనాధ, వృద్ధ అశ్రమాల సందర్శించి వారికి కావలసిన నిత్యావసర సరుకులు వితరణ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ తెలిపారు. బ్యాంక్ కాలనీలోని ఈశ్వరమ్మ ప్రశాంతి సదన్, జీవన్ సంధ్య ఆశ్రమం ఎన్ఎస్పి క్యాంప్, భవ్య శ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్ నాయుడుపేట క్రాస్ రోడ్, మెఫీ స్వచ్ఛంద సేవా సంస్థ ఫర్ చిల్డ్రన్స్ పెద్ద తండా, నేనున్నాను ఓల్డ్ ఏజ్ హోమ్, మదర్ తెరిస్సా ఆశ్రమం బల్లేపల్లి, నేనున్నాను ఫౌండేషన్ ని కళాశాల విద్యార్థులు, సుమారు 500 మంది అనాధ, వృద్ధ ఆశ్రమాలను ఉన్న వారికి కావాల్సిన నిత్యవసరం సరుకులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలోకళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలోని స్థితిగతులపై విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. ఈ



కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థులను అభినందిస్తూ, సమాజంలో వివిధ కారణాల చేత ఓల్డ్ ఏజ్ హోమ్స్ లో నివసిస్తున్న వారికి సహాయం చేయడం ద్వారా విద్యార్థులకి సమాజంలో వాస్తవ పరిస్థితులు అవగాహన చేసుకుని, ఎప్పుడూ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులపై ప్రేమానురాగాలు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు చదువులోనే కాకుండా సమాజంలో అన్ని రంగాలలో ముందుండేలాగా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్, ఏవో వైశాలి,ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి , డాక్టర్ చార్యులు , శ్రీకుమార్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లయ్య పార్థివ దేహానికి ఘన నివాళు

**మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్**



మంథని / రామగిరి , మార్చి -24,నేటిశుభోదయ : మంథని డివిజన్ రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఉడుత మల్లయ్య మృతి చెందగా, వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మల వెంకటేష్, ఏసీ సెల్ మండల అధ్యక్షులు కండెపోషం, జీకే యాదవ్, కొండ అంజయ్య, కొప్పుల రామచంద్రరావు, కన్నవీణ సదానందం, కండె గట్టయ్య, బుద్ధార్తి శ్రీనివాస్, అంగూరి రమేష్, ఉడుత అనిల్, మేరుగైలయ్య, ఉడుత ఐలయ్య, ధర్మల సంజీవ్ కుమార్, రేగళ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

**జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 24:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.మంగళవారం జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్ లతో కలిసి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 10 థీముల తో చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, మున్సిపాలిటీల, గ్రామ పంచాయతీల వారీగా పారిశుధ్యం పనులు, విద్యుత్ కు సంబంధించిన మరమ్మత్తులు, భవనాల మరమ్మత్తులు, పెయింటింగ్ వంటి పనులు పూర్తి చేయాలని, కార్యాలయాల పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్ పూర్తి చేయాలని, ఏ ఒక్క శాఖలో కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్లో ఉండకుండా పరిష్కరించాలని సూచించారు. మంజూరైన పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలతోపాటు వాటి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. జనన మరణ ధృవీకరణ పత్రాల జారీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఫైల్ లు క్లియర్ చేయాలని అన్నారు. 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్లక్ష్య వైఖరితో కాకుండా బాధ్యతతో ప్రతి ఒక్కరూ తమకు నిర్దేశించిన పనులను పూర్తి చేయాలని, నిర్లక్ష్యంగా పని చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతగా నిర్వహించి విజయవంతగా పూర్తి చేసేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని తెలిపారు. ప్రతి శాఖ ఈ-ఆఫీస్ నిర్వహణ చేపట్టాలని సూచించారు.ప్రస్తుతం వేసవి కాలం అయినందున జిల్లాలో ఏ ఒక్క చోట కూడా త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, పైపు లీకేజులు లేకుండా చూడాలని, ఎక్కడ నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, అవసరమైన చోట బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపించాలని అన్నారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను సైతం సందర్శిస్తూ నీటి సరఫరా తీరుతెన్నుల గురించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు, ఎంపిడిఓలు సమన్వయంతో, సమిష్టిగా పని చేయాలని అన్నారు. నీటి కొరత ఏర్పడకుండా చేపడుతున్న చర్యలు ప్రజలకు తెలిసేలా చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె.శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతం, జడ్పీ సి ఈ ఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేశ్ మోహన్, సిపిఓ సౌమ్య, పిడి డీఆర్డీఏ శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, పౌరసరఫరాల శాఖ అధికారి వనజాత, పౌరసరఫరాల శాఖ మేనేజర్ హరీష్, మిషన్ భగీరథ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు రామరావు, నవీన్ కుమార్ రెడ్డి, కేషరామ్, కె.రామవేశ్వరి దేవి, పద్మావతి, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఎంపిఒలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఆస్పత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలి

**మాతా శిశు సంరక్షణ కేంద్రం పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి, మార్చి-24, నేటి శుభోదయ:గర్భిణీ మహిళలకు ఎం.సి.హెచ్ ద్వారా మెరుగ్గా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాతా శిశు సంరక్షణ కేంద్రం పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... ప్రసవానికి దగ్గర్లో ఉన్న గర్భిణుల వివరాలు తప్పనిసరిగా మన ఈ.డి.బీ రిజిస్టర్ లో నమోదు కావాలని కలెక్టర్ తెలిపారు. 102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళలను ఆసుపత్రికి తీసుకొని వచ్చి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలలో 182 ప్రసవాలు ఎం.సి.హెచ్ లో జరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు మరింత పెరగాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు అందించే సమాచారం సూపర్వైజర్లు క్రాస్ చెక్ చేయాలని అన్నారు. 102 అమ్మ ఒడి సేవలు మరింత మెరుగ్గా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రసవం తర్వాత కూడా తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలింతలకు, శిశువులకు రెగ్యులర్ టీకాలు వేయాలని కలెక్టర్ సూచించారు. మంథని ఎం.సి.హెచ్ గతంతో పోలిస్తే మెరుగ్గా పని చేస్తుందని, మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వైద్యులు ఓపి సేవలు టోకేన్ ప్రకారం అందించాలని అన్నారు. ఓపి తర్వాత మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 వరకు డ్యూటీ డాక్టర్ తప్పనిసరిగా ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో అడ్మిషన్ ఎట్టి పరిస్థితుల్లో తిరస్కరించడానికి వీలు లేదని అన్నారు. ఆసుపత్రిలో రోగులకు, సహాయకులకు అవసరమైన సీటింగ్ అరేంజ్మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్యూరిటీ, నర్సింగ్ స్టాఫ్ రోగులతో ప్రవర్తించే తీరు మెరుగుపడాలని అన్నారు. టాయిలెట్స్ రెగ్యులర్ గా క్లీన్ చేస్తూ శుభ్రంగా ఉంచాలని, నిబంధనల మేరకు ఆసుపత్రి పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీ సమావేశం నిర్వహణ



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-:దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ పగడాల రమాదేవి ఆధ్వర్యంలో 01.04.2024 నుండి 31.03.2025 కాలపరిమితి వరకు ఉపాధి హామీ సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం ఇంకుడు గుంతలు, ఉపాధి కూలీల వేతనాలు, మరుగుదొడ్ల తాలుఖా సంబంధించిన బిల్లులు, లబ్ధిదారులకు చెల్లించని, అందని అమౌంట్ వాటి గురించి తెలియచేయడానికి అని తెలియజేశారు, ఈ సమావేశంకి ఉపాధి హామీ హక్కుదారులలో ఒకరు అయిన కునుసోతు నాగమణి ని సమావేశ అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం ఏపీవో మరియు బ్లాక్ రిసోర్స్ పర్సన్ ఎస్.రాజు ఆడిట్ తనిఖీ నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ 2005 లో చట్టం ఏర్పడిన ఈ పథకం అవగాహన కల్పించే విధంగా సమావేశం నిర్వహించబడుతుంది అని, నిజమైన కూలీలు నష్టపోయారా, వర్క్ క్వాలిటీగా జరిగిందా లేదా తనిఖీలో సమాచారం సేకరించబడింది అన్నారు. తదనంతరం బి.ఆర్.పి ఎస్ రాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఉద్దేశ్యం వలస నివారణ, భూగర్భ జలాల అభివృద్ధి, సుస్థిర ఆస్తుల రూపకల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పథకాన్ని తీసుకొచ్చాయని తెలియజేస్తూ ఆడిట్ వివరాలు వివరించారు. హోక్కుదారుల వేతనాలు రూ.21,16,120/-, సామ్రాగ్రి రూ.1,52,643/- మొత్తం రూ. 22,68,753/- అన్నారు. పంచాయతీరాజ్ విభాగంలో మూడు పనులకు గాను రూ.17,57,900/- ఖర్చు చేయడం జరిగింది అని, లేబర్ బడ్జెట్ పూర్తిస్థాయిలో వినియోగించలేదని ఒక కోటి 64 లక్షల రూపాయల గాను 22 లక్షలు ఖర్చు చేయడం జరిగింది అన్నారు. రూ.1,41,41,237/- రూపాయలు మిగులు బడ్జెట్ గా గుర్తించబడింది అన్నారు. మొత్తం 24 పనులు చేశారు అని మట్టి రోడ్డు నిర్మాణం పనులు 1, ఫీల్డ్ ఛానల్ పనులు 5, ఫీడర్ ఛానల్ పనులు 3, చెరువుల పూడిక పనులు 3, ఇంకుడు గుంత నిర్మాణ పనులు 3, నర్సరీ పనులు 2, రోడ్ సైడ్ ప్లాంటేషన్ 1, రెవెన్యూ ప్లాంటేషన్ 1, కొబ్బరి మొక్కల పెంపకం 4, డ్రాగన్ ఫ్రూట్ పెంపకం 1 గా తెలియజేశారు. మూడు ఇంకుడు గుంతల లబ్ధిదారుల అమౌంటు ఒకటిన్నర సంవత్సరం అయినప్పటికీ ఇప్పటికీ ఇద్దరికి మెటీరియల్ తాలుఖా అమౌంట్ అందలేదని ఆడిట్ లో తెలియజేశారు. పని కొరకు డిమాండ్, పని వద్దు అని నో డిమాండ్ తాలుఖా పత్రాలు నిర్వహణ చేయలేదని, జాబ్ కార్డ్ అప్డేషన్ పూర్తిస్థాయిలో జరగలేదని, వేతన రసీదు పంపిణీ పూర్తిస్థాయిలో జరగలేదని, రిజిస్టర్లు పూర్తిస్థాయిలో నిర్వహణ చేయలేదని, ప్రతి నెలకి ఒకసారి నిర్వహించే సమావేశాలు పెట్ట లేదు అని, లబ్ధిదారులు పని చేసే దగ్గర టెంటు, నీళ్ళు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, నర్సు అందుబాటులో ఉండే విధంగా నిర్వహణ చేయలేదని, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయలేదని, వర్కర్ ఇష్యూ డీటెయిల్స్ నోటీసు బోర్డులో అంటించలేదని, ప్రతి పనికి నియమ బోర్డు పెట్ట లేదని, 24 పనులకు గాను 23 పనులకు నియమ బోర్డు పెట్టలేదని, ఈజీఎస్ క్యాష్ బుక్ తనిఖీ వారికి అందించలేదని, నల్లకుంట ప్లాంటేషన్ లో 713 మొక్కలు గాను 53 మొక్కలు బతికి ఉన్నాయి అని, కొబ్బరి మొక్కలు నాలుగు మంది లబ్ధిదారులకు 443 మొక్కలు గాను 163 మొక్కలే బతికి ఉన్నాయి అని 330 మొక్కలు చనిపోయాయి అని, నర్సరీలో 34,000 మొక్కల గాను 6,830 మొక్కలు ఉన్నవని మిగతావి పంపిణీ చేసిన తాలుఖా డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్, హోం స్టేట్ రిజిస్టర్ తనిఖీ వారికి ఇవ్వలేదని, మూడు చెరువుల పూడిక పనులు క్యాపిటల్, ఎన్ఓసి రిజిస్టర్ ఆడిట్ వారికి ఇవ్వలేదని, రెండు వర్క్ బిల్లులు 200 హక్కుదారుల హాజరులో తొమ్మిది పని దినాలకు గాను 12 దినాలకు పేమెంట్ చేయడం జరిగిందని అనగా మూడు రోజుల పని దినాలకు అధిక పేమెంట్ చేశారని, ఇద్దరు లబ్ధి లబ్ధిదారులకు 150 కొబ్బరి మొక్కలు గాను 6950 ఖర్చు చేశారని ఎం.బి పరిశీలించగా మొక్కలు ఖర్చు కంటే ప్లాంట్ మెటీరియల్ ఖర్చు ఎక్కువ చేశారని, 24 మొక్కలకు అదనంగా పేమెంట్ చేశారని తదితర వివరాలు సమావేశంలో వచ్చిన ఉపాధి హామీ హక్కుదారులకు గ్రామస్తులకు తెలియజేయగా కార్యదర్శి బండి అనంత కుమార్ వివరాలను నోట్ చేసుకొని మరొక మారు ప్రజలకి చదివి వినిపించి మరలా నిర్వహించే సమావేశం కు పూర్తి వివరాలు అందించని ఫీల్డ్ అసిస్టెంట్ పై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. తదనంతరం సర్పంచ్ సమావేశం ఉద్దేశించి ప్రజలను మాట్లాడమని అనగా కొందరు సమావేశం నిర్వహణను ముందుగానే హక్కుదారులకు గ్రామస్తులకు చాటింపు ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, పూణేం పోలమ్మ, గ్రామస్తులు, ఉపాధి హామీ హక్కుదారులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న,వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**మార్చి 25, 26 తేదీలలో మండల కేంద్రాలలో ధర్నాలు**

**సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు**



ఖమ్మం, నేటి శుభోదయ :: మార్కె పెడ్ ద్వారా మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 25,26 తేదీలలో జిల్లా వ్యాప్తంగా, మండల తాసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించాలని, పార్టీ శ్రేణులకు, రైతాంగానికి పిలుపునిచ్చారు. మొక్కజొన్న ఎకరానికి 27 క్వింటాలు మాత్రమే కొంటామనే నిబంధనను ఉపసంహరించుకోవాలని, షరతులు లేకుండా రైతులు పండించిన మొక్కజొన్న,వరి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు, పట్టాలు ట్రాన్స్ పోర్టు సమస్యలు పునరావృతం, కాకుండా అధికార యంత్రాంగం తగు చర్యలు చేపట్టాలన్నారు. నెలలు తరబడి రైతులు రాత్రింబవళ్లు కేంద్రాలల్లో పడిగాపులు కాచే పరిస్థితి లేకుండా వెంటవెంటనే కాటాలు వేయటం ట్రాన్స్పోర్ట్ చేయాలని, వారం రోజుల్లో రైతుల ఎకౌంట్లో బోనస్ తో సహా డబ్బులు వేయాలని నున్నా కోరారు. ధర్నా కార్యక్రమాలల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని రైతాంగానికి పిలుపునిచ్చారు.

# బీసీలకు ప్రత్యేక బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి

**బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం.. బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది**

**బీసీలను ఓటు బ్యాంక్గా చూస్తోంది**



రాజేంద్రనగర్ నేటి శుభోదయం :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది అని రాజేంద్రనగర్ సర్కిల్ బీజేఎంపీ బిజెపి కార్యదర్శి నీరుడు పవన్ సాయి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించదన్నారు. కాంగ్రెస్ పార్టీ మరోసారి బీసీలను మోసం చేసిందని విమర్శించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి, మూడేండ్లుగా దగా చేస్తున్నదని మండిపడ్డారు. గత మూడు బడ్జెట్లలో రూ.60 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి, రూ.31,005 కోట్లు కేటాయించిందని, దానిలో కేవలం రూ.5,568 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని విమర్శించారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు పన్నులు చెల్లిస్తున్నప్పటికీ అభివృద్ధిలో నిర్లక్ష్యం జరుగుతోందని విమర్శించారు. బీసీ సబ్ ప్లాన్ అమలు చేసి కనీసం రూ.50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# రక్తదాన శిబిరం విజయ వంతం




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక కవిత డిగ్రీ కళాశాల ఖమ్మం నందు మంగళవారం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్(రక్తదాన శిబిరం) నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాధాకృష్ణమూర్తి, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రోజా రాణి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరు కూడా రక్తదానంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఖమ్మం టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ , ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ రక్తదానంపై వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 50 మంది వాలంటరీగా బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు. జిల్లా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వాలంటీర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి. ఓ, లు పి. ఎస్ కే జానీ మియా సిహెచ్ రాజేశ్వరరావు, ఎన్ ఎస్ ఎస్ క్యాండిడేట్స్, అధ్యాపక, అధ్యాపక ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరినీ కూడా అభినందించారు.



## ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల గడువును పెంచాలి

**తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం (టీఎంజెఎఫ్)**

**హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్**



వరంగల్ ప్రతినిధి : మార్చి 24 నేటి శుభోదయ :రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందించుటకు గడువు పెంచాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొడెపాక భాస్కర్ అన్నారు. హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో ఎస్సీ లబ్ధిదారుల సమావేశంలో మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగాఎస్సీ కులస్తులకు జీవనోపాధి కల్పించి వారి అభివృద్ధి చెందుటకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందించుటకు ఈనెల 24 వరకు ఉన్న గడువును అని ప్రభుత్వం డెడ్ లైన్ పెట్టారు. అందుకు డాక్టర్" బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు పొడిగించాలని మరియు వ్యాపారానికి సంబంధించిన యూనిట్లను కూడా ప్రవేశపెట్టి ఎక్కువ యూనిట్లను పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ కులస్తులకు జీవనోపాధి కల్పిస్తూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందించుటకు ఈనెల 17నుండి 24 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు కానీ రెండు రోజులు సెలవులు ఉండటం వల్ల మండల రెవెన్యూ కార్యాలయంలో సర్టిఫికెట్లు కులం, ఆదాయం,అందక ఇంకా చాలా మంది దరఖాస్తు చేసుకోవాలి కాబట్టి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉన్నందున అప్పటి వరకు గడువు పొడిగించాలన్నారు.అలాగే ఎస్సీ లబ్ధిదారులు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ జనాభా ఉన్నారని ఎస్సీ కార్పొరేషన్ రుణాలను ఎక్కువ యూనిట్లను అందించాలని భాస్కర్ ప్రభుత్వానికి మరియు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు

## రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు "అలైవ్ అరైవ్" కార్యక్రమం



చిన్నంబావి, మార్చి 24: వనపర్తి జిల్లా నేటి శుభోదయ:జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా చిన్నంబావి మండల పోలీసు వారు " అవేర్ నెస్ మరియు రోడ్డు భద్రత పై అవగాహన " కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం చిన్నంబావి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది.మండల ఎస్సై రామన్ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై సూచనలు ఇచ్చారు. హెడ్ కానిస్టేబుల్ మహేశ్వర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు వాహనదారులు జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యమని తెలిపారు.టూ వీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, ఫోర్ వీలర్ డ్రైవర్లు సీట్ బెల్ట్ వేసుకోవాలి అని సూచించారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, ఓటీపీ వంటి గోప్యమైన సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. రైతుబంధు డబ్బులను వృథా చేయకుండా కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు మహేశ్వర్, రాంబాబు, రామకృష్ణ, పార్వతి, అనితతో పాటు వాహనదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

**అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరు.**

**ఏప్రిల్ మొదటివారంలో తిరిగి సమావేశం కానున్న కమిటీ.**



హైదరాబాద్,మార్చి 24(నేటి శుభోదయ):హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ బోర్డు రూమ్‌లో మంగళవారం రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ (ఎస్ఎంఏసీస్టేట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ) సమావేశం జరిగింది.ప్రెస్ అకాడమీ,ఎస్ఎంఏసీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, సమాచారపౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, ఎస్ఎంఏసీ కో-చైర్‌పర్సన్ సీహెచ్ ప్రియాంకతో కలిసి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు.జర్నలిస్టుల నుంచి అందిన ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి,అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ



చేస్తామని,అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు కార్డు మంజూరులో ఎలాంటి లోపం ఉండదని స్పష్టం చేశారు.అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని వచ్చే నెల మొదటివారంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.జిల్లాల వారీగా కలెక్టర్లు పంపే 'జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)'ప్రతిపాదనలను కూడా పరిశీలించి ఆమోదం తెలుపుతుందని వెల్లడించారు.ఈ మేరకు జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లను కోరారు.సమాచారపౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు,అదనపు డైరెక్టర్ డి.ఎస్.జగన్ తోపాటు ఇతర కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ఉపాధి కీలకం

**: సబ్ కలెక్టర్ ఉమా హారతి**




నారాయణఖేడ్ మార్చి 24 నేటి శుభోదయ ప్రతినిధి:మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మహిళా సాధికారత కేంద్రం మరియు బేటి బచావో - బేటి పడావో" కార్యక్రమం నారాయణఖేడ్ పట్టణంలో కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఖేడ్ డివిజన్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఐఏఎస్ చేతుల మీదుగా ప్రారంభించారు.ముఖ్య అతిథిగా మాట్లాడిన ఉమా హారతి మహిళల సాధికారతకు ఉపాధి ఎంతో ముఖ్యమని అన్నారు. కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించడంతో పాటు కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడగలరని తెలిపారు.ఈ శిక్షణ కేంద్రం మహిళలలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, చిన్న స్థాయి వ్యాపారాలను ప్రారంభించేందుకు మంచి వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. జిల్లా సంక్షేమ అధికారిణి కె. లలిత కుమారి మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సాధికారత కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలియజేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా




ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆడపిల్లల సంరక్షణ, అభివృద్ధి ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ఎన్. సుజాత, జిల్లా:మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, బాలసదనం సూపరింటెండెంట్ విజయ, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, శిక్షణ కేంద్రం సిబ్బంది, మహిళలు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

## కలెక్టర్ పి ప్రావీణ్య బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం

సంగారెడ్డి, మార్చి 24 నేటి శుభోదయ ప్రతినిధి :ఉమ్మడి మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంకుల లావాదేవీలు , ఆర్థిక పరిస్థితిపై మంగళవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయములో పర్సన్ ఇన్‌చార్జ్ చైర్పర్సన్ /జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంకు ప్రస్తుత ఆర్థిక స్థితిగతులు, ఆదాయం-ఖర్చుల సమతుల్యత, రుణాల మంజూరు, వసూళ్ల పురోగతి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బ్యాంకు ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేయడానికి సమన్వయంతో పనిచేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే, రైతులకు ,ఖాతా దారులకు సులభమైన, నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులతో మహాజన సభ 2026-27 బడ్జెట్ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి డీసీసీబీ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ / జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరై అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఖర్చుల వివరాలను సమీక్షించి, ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.75,24,60,000 బడ్జెట్ అంచనాను సిద్ధం చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్‌ను పాలకవర్గం ఆమోదించింది. బ్యాంకు ప్రస్తుత ఆర్థిక స్థితిగతులు, ఆదాయం-ఖర్చుల సమతుల్యత, డిపాజిట్ల వృద్ధి, రుణాల మంజూరు, లోన్ రికవరీలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా పిఎసిఎస్ సంఘాల ద్వారా రుణాల వసూళ్ల ,, దీర్ఘకాలిక , లాంగ్ స్టాండింగ్ రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు . అలాగే 28-02-2026 నాటికి పరిపాలన



నివేదిక , ఆర్థిక పట్టికలను సమీక్షించి, మహాజన సభకు సమర్పించారు .సభ అజెండాలో గత సమావేశాల , తీర్మానాల ధృవీకరణ, వాటిపై తీసుకున్న చర్యల సమీక్ష, తాజా పరిపాలన నివేదిక ఆమోదం వంటి అంశాలను చేర్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్వల్పకాలిక ,దీర్ఘకాలిక రుణాల అందించడంలో పురోగతి ఉన్నప్పటికీ, పెండింగ్ రుణాల రికవరీపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. రైతులకు విస్తృతంగా రుణాలు అందించడమే కాకుండా, వ్యవసాయ యంత్రీకరణను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచాలని సూచించారు. వ్యవసాయ రుణాలు, వ్యవసాయేతర రుణాలు, రూరల్ హౌసింగ్, రైతు నేస్తం పథకాల్లో ఇచ్చిన రుణాల వసూళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకు ఆర్థిక స్థిరత్వం కోసం ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాద బీమా పరిమితిని రూ.1 లక్ష నుండి రూ.2 లక్షలకు పెంచేందుకు పాలకవర్గం ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మొత్తం 105 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉండగా, అందులో 83 సంఘాలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుతో అనుబంధంగా పనిచేస్తున్నాయి. నాబార్డు సహకారంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో 38 ఏటీఎంలు , 3 మొబైల్ ఏటీఎం వాహనాలు ఏర్పాటు చేసి ఖాతాదారులకు సేవలు అందిస్తున్నారు. అదేవిధంగా గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం వంటి యూపీఐ సేవలు ఖాతాదారులకు అందుబాటులో ఉన్నాయని, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్నామని,ఆర్థికంగా బ్యాంకు గణనీయమైన పురోగతి సాధించినట్లు సమావేశంలో కార్యవర్గ సభ్యులకు ఉమ్మడి మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సీఈఓ సురేష్ వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో డిపాజిట్లు సుమారు 11.54 శాతం వృద్ధి సాధించగా, రుణాల పంపిణీ , లాభాల్లో కూడా పెరుగుదల నమోదైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ జనరల్ మేనేజర్ కృష్ణ చైతన్య. టీజీ సి ఏ బి సురేఖ, డి సి ఓ కిరణ్ కుమార్, పాలకవర్గం సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు ఉద్యమం కొనసాగిస్తాం:సిపిఐ నేతల హెచ్చరిక

**ఇందిరా పార్క్ వద్ద భారీ నిరసన.**

**పేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్**

**:సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య.**




రాజేంద్రనగర్,మార్చి 24(నేటి శుభోదయ):హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇళ్ల స్థలాల ఉద్యమం భారీగా జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య,రాష్ట్ర నాయకులు ఆనగంటి పర్వతాలు,రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు,శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తదితరులతో పాటు వేలాదిమంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఎన్నికల ముందు తెలంగాణ ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇళ్ల స్థలాలు లేని పేదలు ఇబ్బందులు పడుతున్నారని,ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.పేదల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు.ఇళ్ల స్థలాల కేటాయింపులో ఆలస్యం అసహనానికి గురి చేస్తోందని పేర్కొన్నారు.ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే చొరవతో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత



నారాయణఖేడ్ మార్చి 24 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంలో సాగునీటి సమస్యల పరిష్కారానికి కీలక ముందడుగు పడింది. నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. పట్లోళ్ల సంజీవరెడ్డి తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలపై వివరంగా చర్చించారు. ముఖ్యంగా నల్లవాగు, బసవేశ్వర, సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రాధాన్యతను వివరించి, ఈ ప్రాజెక్టులు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అంది రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందించి, ప్రాజెక్టుల పనులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీ నారాయణఖేడ్ ప్రాంత రైతులకు ఆశాజనకంగా మారి, వ్యవసాయాభివృద్ధికి దోహదపడనుందని అన్నారు.

## యూరియా యాప్‌తో రైతులకు ఇబ్బందులు



కేశంపేట,నేటి శుభోదయ:యూరియా యాప్ వినియోగంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రంగారెడ్డి జిల్లా బీజేపీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి తెలిపారు. యాప్ ద్వారా యూరియాను బుక్ చేసినప్పటికీ, వ్యవసాయ శాఖ సిబ్బంది మరోసారి పొలం పాస్‌బుక్, ఆధార్ కార్డు వంటి పత్రాలు తీసుకురావాలని రైతులను కోరడం అనవసరమని ఆయన విమర్శించారు. యాప్‌లో బుకింగ్ చేసిన కోడ్ నెంబర్ చూపితే సరిపోతుందని, కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని పేర్కొన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందకపోవడం వల్ల వ్యవసాయ పనులు ఆలస్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల స్థాయిలో ఇన్‌చార్జ్ అధికారుల బదులుగా పూర్తి స్థాయి వ్యవసాయ అధికారిని నియమించి రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## జాలిగామలో వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు



గజ్వేల్ నియోజకవర్గం, 24 మార్చి 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా : గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ, గణపతి, నందీశ్వర, రామలింగేశ్వర స్వామి మరియు నవగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ సీతారామ ఆలయ కమిటీ, భక్త బృందం మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మార్చి 23 నుండి 28 వరకు ఈ ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం (మార్చి 24) ఉదయం 9 గంటల నుండి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. అర్చకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఉదయం ఆవాహిత దేవత పూజ, జానాది వాసం, ఆవాహిత దేవత హవనం, మూలమంత్ర హవనం నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటకు స్వామివార్లకు మహాభిషేకం, చతుర్వద బలి కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 4 గంటల నుండి శయ్యాధి వాసం, పుష్ప ఫలాది వాసాలు, అధివాస హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అనంతరం మంగళహారతి, మంత్రపుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేయనున్నారు. ఈ వేడుకల్లో ప్రధాన ఘట్టమైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవం మార్చి 27, శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ శుభకార్యానికి జాలిగామ గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కోరుతున్నారు.

## లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయిన వైరా ఎం వి ఐ వరప్రసాద్



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, వైరా రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ రమేష్ తో పాటు ఆ శాఖ సిబ్బంది దాడులు నిర్వహించారు. కార్యాలయంలో ఎంవిఐ వరప్రసాద్, అసిస్టెంట్ రాజశేఖర్,ఇటుక బట్టి వ్యాపారి నుంచి 24 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకొన్నారు. కారులో అనధికారికంగా ఏజెంట్ ద్వారా తీసుకున్న 50వేల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లంచం తీసుకున్న కేసులో ఎంవిఐ వరప్రసాదను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. వ్యాపారి నుంచి లంచం తీసుకుంటూ అసిస్టెంట్ రాజశేఖర్ పరారు కావడంతో అతని పట్టుకునేందుకు ఏసీబీ సిబ్బందికి అప్పజెప్పారు. కార్యాలయంలో ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకున్నామని ఏసిబి రమేష్ తెలిపారు. ఖమ్మంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ఇంటిపై సోదాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అరెస్ట్ అయిన ఎం వి ఐ ను అసిస్టెంట్ ను వరంగల్ కోర్టుకు తరలిస్తామని తెలిపారు.




## శశాంక్ గౌడ్ పేరుతో విద్యార్థులకు సహాయం

**బిఎంఈఓ చంద్రశేఖర్ అభినందనలు**



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల పరిధిలో మరణించిన కుమారుని పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన రాజమోని వెంకటయ్య గౌడ్ కుమారుడు శశాంక్ గౌడ్ అమెరికాలో ఉంటూ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం మార్చి 24న జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో గొప్ప విషయమని ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడే ఈ ప్రయత్నం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, అంజయ్య గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని శశాంక్ గౌడ్‌కు నివాళులర్పించారు

## శ్రీ వాసవి మాత చలివేంద్రాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ సీఐ

**చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం**

**ఆర్యవైశ్యులు సామాజిక సేవలో ముందుంటారు**



గజ్వేల్ 24 మార్చి 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'శ్రీ వాసవి మాత చలివేంద్రాన్ని' గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో భానుడి భగభగలకు తట్టుకోలేక ఇబ్బంది పడే బాటసారులు, వాహనదారులు, సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని, ఆర్యవైశ్య సంఘం ఎప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని, కేవలం మంచినీరే కాకుండా అంబలి, మజ్జిగ పంపిణీ చేయడం వారి సేవా నిరతికి నిదర్శనం అన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రాకూడదని సూచించారు. ప్రయాణికులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ చలివేంద్రం



ఏర్పాటుకు కృషి చేసిన ఆర్యవైశ్య సంఘం నాయకులను, ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్.సి. రాజమౌళి, పిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుకు శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు డాక్టర్ ఎలిశాల లింగం, డాక్టర్ ఎలిశాల కాశీనాథ్ , శివకుమార్, నంగునూరి సత్యనారాయణ, తోట బిక్షపతి, సిద్ధి బిక్షపతి, సిద్దిపేట శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్, ఎన్.సీ. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రవికంటి చంద్రశేఖర్, గందె సంతోష్, నేతి శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎంవిఐ అరెస్ట్




ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవీఐ) ఎ. వరప్రసాద్ ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఓ కాంట్రాక్టర్ నుంచి రూ. 24,800 మొత్తాన్ని లంచంగా స్వీకరిస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని, అదుపులోకి తీసుకున్నట్లు ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ వెల్లడించారు. పెనుబల్లి నుంచి ఖమ్మానికి ఇటుక తోలుకునేందుకు నాలుగు ట్రాక్టర్లు, ఐదు టిప్పర్ల నుంచి నెలకు రూ. 24,800 మొత్తాన్ని ఎంవీఐ వరప్రసాద్ డిమాండ్ చేసినట్లు ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో బాధిత కాంట్రాక్టర్ తమను ఆశ్రయించగా, వలవేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ పేర్కొన్నారు. వైరాలోని తన కార్యాయలంలోనే వరప్రసాద్ లంచం స్వీకరిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన చెప్పారు.

# అకాల వర్షం.. పంటలకు నష్టం

**వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి**

**పంట నష్టం అంచనా వేయాలని రైతులు డిమాండ్!**



నేటిశుభోదయ: (మార్చి: 24 )తలకొండపల్లి:అకాల వర్షం.. పంటలకు నష్టం అకాల వర్షంలో పంటలకు తీవ్రనష్టం జరిగింది.మంగళవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామలలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది.వేరుశెనగ, మొక్కజొన్న, వరి,కూరగాయ పంటలకు నష్టం జరిగిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.మండలాల్లో వర్షం కురిసింది.కూరగాయ పంటలు పూర్తిగా నేలమట్టంకాగా,మొక్కజొన్న,వరి పంటలకు నష్టం జరిగింది.వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు.

## అశోక్ నాయక్ తండ్రిని పరామర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్ తండ్రిని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్‌లో వెన్నుపూస శస్త్రచికిత్స చేయించుకుని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర కిషోర్ నాయక్, కౌన్సిలర్ కడవ నవీన్ కుమార్, ధరావత్ నారాయణ, భూక్యా సర్వర్ సింగ్, పసుపులేటి సత్యం, సప్పిడి రాధాకృష్ణ, పుల్లారావు, వెలుగు సుధాకర్, పోతుల కృష్ణ, బానోత్ శంకర్, బానోత్ సాయి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగిరి లో ఈరోజు మండల తాసిల్దార్ గారికి నగిరిలోయున్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు

నేడు శుభోదయ, చిత్తూరు జిల్లా :పెద్ద ఎత్తున ప్రజల సమీకరిం చుకొని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు వాగ్దానాల ను నివర్తించడంలో విఫలమైనందున దానికి సంబంధించి వారు ఎన్నికల్లో చెప్పిన విధంగా పేదవారికి టిట్కోయిన్లు మరియు మునిసిపాలిటీలో ఉన్న పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకొనుటకు రుణ సౌకర్యము మరియు పంచాయితీలో ఉన్న పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకున్నటకు రుణ సౌకర్యము కల్పిస్తాము అని చెప్పడం జరిగింది మరియు మహిళలకు ప్రతి ఇంటిలో ఎన్ని మంది ఉంటే అన్ని మందికి అంచలు లేకుండా నెలకు 1500 ఇస్తామని చెప్పడం జరిగింది మరియు ఎస్టీ ఎస్టీ మైనార్టీలకు 50 సంవత్సరాలకే 4000 పెన్షన్ ఇస్తామని చెప్పినారు మరియు వితంతువులకు బాధ్యత చనిపోయిన మరుసటి నెల 4000 పెన్షన్ ఇస్తామన్నారు ఇదివరకు ఒక్కటి కూడా అమలు చేయలేదు దీనికి సంబంధించి కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాలను అమలు చేయాలని నగిరి మండల తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఇల్లు లేని పేదలు మరియు పెన్షన్ అర్హత ఉండి రానివారు సిపిఐ పార్టీ నాయకులు వేలన్ సబీర్ భాష శ్రీనివాసులు విజయ్ కుమార్ రాజేంద్రన్ గోపాల్ మరియు నాయకులు పాల్గొనడం జరిగింది

## గోకవరం లో ప్రపంచ టి.బి.దినోత్సవం

గోకవరం–నేటిసుబోదయ.:మండల కేంద్రమైనా గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు సూపరిండెంట్ డాక్టర్. రామలక్ష్మి అధ్యక్షతన ఆసుపత్రి వైద్యులు డాక్టర్. పవన్ దత్త, డాక్టర్. అభినవ్, డాక్టర్. మౌనిక, డాక్టర్. వైశాలి సమక్షంలో ప్రపంచ టి . బి.డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాజా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, కొత్తపల్లి పి హెచ్. సి వైద్య సిబ్బంది ర్యాలీని నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని డాక్టర్. పవన్ దత్త ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కల్పించి “అవును మనం టి. బి ని ముగించగలం” అనే ఈ ఏడాది నినాదంతో ముందుకు వెళ్లాలని టి. బి. ని నియంత్రిశీచడంలో ప్రతీ ఒకరి భాగస్వామ్యం కావాలని తెలిపారు. టి. బి అనుమానిత లక్షణాలు కనబడగానే దగ్గరలోనున్న ప్రభుత్వ ఆసుపత్రిలో కళ్లె పరీక్ష చేయంచు కోవాలన్నారు. ఈ ర్యాలీ గోకవరం ఆసుపత్రి నుండి దేవి చౌక్ సెంటర్ వరకు టి.బి ని అరికడతాం, నిర్మూలిస్తామని వివిధ నినాదాలతో ర్యాలీగా వెళ్లి దేవి చౌక్ సెంటర్ నందు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస్, ఏ.అరుణ, పిట్టా అరుణ్,హెడ్ నర్స్ విమల, ఎన్. సి. డి, సి. డి స్టాఫ్ నర్స్ లు,హెచ్. వి. రాజేశ్వరి టి. బి యూనిట్ ఎల్. టి. దేవి, ఏమ్. ఎల్. హెచ్పిలు అరుణ, అనూష,పవన్, శ్రీనివాస్, ఏ. ఎన్. ఎమ్ లు అమ్మాయి, నాగరత్నం, బాపనమ్మ, విశ్వనాధం, ఆశాలు, రాజా స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## వీరవెంకట రమణ,దేవికి ఉత్తమ సేవా పురస్కారం

గోకవరం–నేటిసుబోదయ.:గోకవరం మండలం నందు ప్రపంచ టి. బి.దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వైద్య ఆరోగ్య శాఖాధికారి, తూర్పు గోదావరి జిల్లా క్షయ నియంత్రణాధికారి వారి చేతులమీదుగా ఉత్తమ సేవలకు గాను జి. కొత్తపల్లి పి. హెచ్. సి హెల్త్ అసిస్టెంట్ గంద్రేడ్డి వీర వెంకట రమణ కు సామాజిక ఆరోగ్య కేంద్రం లో టి .బి సెక్షన్లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేయుచున్న దేవి కి ప్రసంశా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సి.హెచ్.సి సూపరిండెంట్ డా.రామలక్ష్మి జి. కొత్తపల్లి పి. హెచ్. సి వైద్యులు డా. తిరన్, డా. నిఖిత వైద్యసిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలలో 1,03,507అవకతవకలు

గోకవరం–నేటిసుబోదయ. :మండల కేంద్రమైన గోకవరం మండల పరిషత్ కార్యాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గోకవరం మండలంలోని 2024 నుండి 2025 ఆర్థిక సంవత్సరానికి చేపట్టిన పనులపై మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ తనిఖీల్లో 14 గ్రామపంచాయతీలలో జరిపిన పనులకు సామాజిక తనిఖీ డ్వామా పిడి ఏ నాగమహేశ్వరరావు, ఏపీడి రాంప్రసాద్, జిల్లా విజిలెన్స్ అధికారిణి పి రత్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో 894 పనులకు గాను 15.77 కోట్లు, పంచాయితీ రాజ్ మెటీరియల్ పనులకు గాను 9.23 కోట్లు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో 8 పనులకు గాను 11.35 లక్షల పనులు నిర్వహించినట్లు తెలిపారు. ఒకటి మార్చి 2024 నుండి 31 మార్చి 2025 వరకు చేపట్టిన ఉపాధి హామీ, పంచాయతీరాజ్ మెటీరియల్ పనులలో 1,03,507రూపాయలు అవకతకులు జరిగినట్లు తెలిపారు. ఈ సొమ్ములు వెంటనే రికవరీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం గోవిందు, ఏవో శ్రీనివాసరావు, ఏపీవో పిఎస్ అప్పలరాజు, ఎస్ ఆర్ పి కే వెంకటరమణ, మండల ఇంజనీరింగ్ అధికారులు, సామాజిక తనిఖీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సేల్స్ టాక్స్ వృత్తి పన్ను శాఖ అధికారులచే అవగాహన సదస్సు

యాడికి మార్చి 24 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ; మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి శాలలో జీఎస్టీ రవి ఆధ్వర్యంలో సేల్స్ టాక్స్ వృత్తి పన్ను శాఖ అధికారులచే అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వ్యాపారస్తులందరూ పాల్గొన్నారు. 40 లక్షల రూపాయల సంవత్సరం టన్నోవర్ ఉంటే కచ్చితంగా జిఎస్టి తీసుకోవాలని అంతకన్నా తక్కువ ఉంటే కాంపొజిషన్ తీసుకుని గవర్నమెంట్ కు మూడు నెలలకు ఒకసారి టాక్స్ లు కట్టాలని టాక్స్ కట్టకపోతే మీ దగ్గర ఉన్న డబ్బంతా బ్లాక్ మనీ అవుతుందని బ్లాక్ మనీ తో మీ డబ్బులు లకు మీ హక్కు ఉండదని మీరు ఏమి చేయలేరని అదే గవర్నమెంట్ టాక్స్ కట్టి ఆ డబ్బులను వైట్ మనీ గా చేసుకుంటే గవర్నమెంట్ పరంగా అది మీ డబ్బు అవుతుందని ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఏవైనా రాజమార్గంలో వ్యాపారాలు కానీ బ్యాంకు డిపాజిట్లు గాని చేసుకోవచ్చని తెలిపినారు ఇంకా మీకు ఏవైనా సమస్యలు ఉంటే మాకు చెప్పాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సి టి ఓ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, డి సి టి ఓ శ్రీనివాసులు, వెంకటేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యాడికి మండల వ్యాపారస్తులు, కిరాణా వ్యాపారస్తులు, క్లాత్ బిజినెస్ వారు,పట్టు చీరల వ్యాపారస్తులు పాల్గొని సమస్యలు తెలియజేశారు. అధికారులు వారి సమస్యలకు చట్టపరంగా పరిష్కరిస్తామని తెలిపారు...

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.

రాజేంద్రనగర్, మార్చి24 (నేటి శుభోదయ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి,శ్రీనివాస్ లతో కలిసి ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా..కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 10 థీముల తో చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని,మున్సిపాలిటీల,గ్రామ పంచాయతీల వారీగా పారిశుధ్యం పనులు,విద్యుత్ కు సంబంధించిన మరమ్మత్తులు,భవనాల మరమ్మత్తులు,పెయింటింగ్ వంటి పనులు పూర్తి చేయాలని, కార్యాలయాల పరిశుభ్రత,ఫైళ్ళ క్లియరెన్స్ పూర్తి చేయాలని,ఏ ఒక్క శాఖలో కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్లో ఉండకుండా పరిష్కరించాలని సూచించారు.మంజూరైన పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాలతోపాటు వాటి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు.జనన మరణ ధృవీకరణ పత్రాల జారీ,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఫైల్ లు క్లియర్ చేయాలని అన్నారు.99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్లక్ష్య వైఖరితో కాకుండా బాధ్యతతో ప్రతి ఒక్కరూ తమకు నిర్దేశించిన పనులను పూర్తి చేయాలని,నిర్లక్ష్యంగా పని చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో సమార్ధవంతగా నిర్వహించి విజయవంతగా పూర్తి చేసేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని తెలిపారు.ప్రతి శాఖ ఈ–ఆఫీస్ నిర్వహణ చేపట్టాలని సూచించారు.ప్రస్తుతం వేసవి కాలం అయినందున




జిల్లాలో ఏ ఒక్క చోట కూడా త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని,అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని,పైపు లీకేజులు లేకుండా చూడాలని,ఎక్కడ నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని,అవసరమైన చోట బోరు మోటార్లు,హ్యాండ్ పంపులు,ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపించాలని అన్నారు.జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను సైతం సందర్శిస్తూ నీటి సరఫరా తీరుతెన్నుల గురించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు.ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు,మిషన్ భగీరథ,ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు,ఎంపిడిఓలు సమన్వయంతో,సమిష్టిగా పని చేయాలని అన్నారు.నీటి కొరత ఏర్పడకుండా చేపడుతున్న చర్యలు ప్రజలకు తెలిసేలా చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)కె.శ్రీనివాస్,డీఆర్ఓ సంగీతం, జడ్పీ సిఈఓ కృష్ణారెడ్డి,డిపిఓ సురేశ్ మోహన్,సిపిఓ సౌమ్య,పిడి డీఆర్డీఏ శ్రీలత,వ్యవసాయ శాఖ అధికారి ఉషా,పౌరసరఫరాల శాఖ అధికారి వనజాత,పౌరసరఫరాల శాఖ మేనేజర్ హరీష్,మిషన్ భగీరథ అధికారులు,ఆర్ అండ్ బి అధికారులు,సంక్షేమ శాఖ అధికారులు రామరావు, నవీన్ కుమార్ రెడ్డి,కేషురామ్,కె.రామవేశ్వరి దేవి, పద్మావతి, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఎంపిఒలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ ఎంజిఎంలో దారుణం

**డజన్ మందిని ఒకే అంబులెన్స్ లో కుక్కి**

**కేఎంసీకి తరలింపు**

**రోగులకు నరకం ఆటోల్లా మారుతున్న అంబులెన్స్**

వరంగల్ ప్రతినిధి : మార్చి 24 నేటి శుభోదయ:వరంగల్ మహాత్మా గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ప్రభుత్వాసుపత్రుల నుంచి మెరుగైన వైద్య సేవలు అందడం లేదు. మౌలిక సౌకర్యాలు, వసతి, సిబ్బంది కొరత వేధిస్తుండడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు.ప్రధానంగా ఎమర్జెన్సీ కేసులను రిఫరల్ చేస్తున్నారు.దీంతో వివిధ జిల్లాల నుండి వచ్చిన రోగులు కార్పోరేట్ ప్రైవేటు హాస్పటలకు పరుగులు పెట్టాల్సి వస్తోంది. ఎంజీఎం ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు లేరు. ఇక్కడ ఎంఆర్ఐ స్కానింగ్, ఐసీయూ వంటి సదుపాయాలు లేవు. సీజన్లో బెడ్లు చాలక రోగులు నానా అవస్థలు పడాల్సి వస్తోంది.ఆసుపత్రిలో వైద్య సేవల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. వేరే పొరుగు జిల్లాల నుండి పేద ప్రజలు అనారోగ్యంతో పెద్ద ఆసుపత్రికి రావడం జరుగుతుంది.కానీ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేక రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎంజీఎం హాస్పిటల్ కు మంగళవారం గురువారం కిడ్నీకి సంబంధించిన రోగులు వస్తుంటారు,అల్ట్రా స్కానింగ్,డయాలసిస్ మరియు 2ఊ ఎకో వంటి కీలక సేవలు కొరకు వస్తుంటారు.ఎంజిఎం హాస్పిటల్లో ఇలాంటి సేవలు అందుబాటులో లేకపోవడంతో,రోగులను ప్రతిరోజూ (కేఎంసీ) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించాల్సి వస్తోంది.

### ఎమర్జెన్సీ సమయంలో ప్రైవేట్ వాహనాలే దిక్కు

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో అంబులెన్స్ సదుపాయం సరిగ్గా లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర, క్రిటికల్ కేసులను హైదరాబాద్ వంటి నగరాలకు తరలించాల్సి వచ్చినప్పుడు అంబులెన్స్ లు సకాలంలో అందుబాటులో ఉండటం లేదు. దీనివల్ల ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తోంది, కొన్నిసార్లు సమయానికి వాహనం దొరక్క ప్రాణాపాయం కూడా సంభవిస్తోంది. ఆసుపత్రి మొత్తానికి ఒకే అంబులెన్స్ అందుబాటులో ఉండటంతో, అందులోనే ప్రైవేటు ఆటోలు, జీపుల్లో మాదిరిగా రోగులందరినీ కుక్కి తరలిస్తున్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను ఇలా గొర్రెల మందలా తరలించడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్న ఒక రోగిని హైదరాబాద్‌కు తరలించాల్సి వచ్చినప్పుడు వెంటిలేటర్ ఉన్న అంబులెన్స్ అందుబాటులో లేక ప్రైవేటు వాహనాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. ఇలాంటి సంఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి

### అంబులెన్స్‌ల సంఖ్యను పెంచాలి

ఇప్పటికైనా ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం స్పందించి అంబులెన్స్‌ల సంఖ్యను పెంచాలని,ఈ సమస్యను పరిష్కరించాలని, ఆసుపత్రిలో అదనపు అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకురావాలని రోగులు మరియు వారి బంధువులు కోరుతున్నారు.

# డెలిమిటేషన్ ఎఫెక్ట్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రకంపనాలు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, “నేటి శుభోదయ“ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఉమ్మడి నల్గొండ జిల్లాలో భవిష్యత్ లో డెలిమిటేషన్ నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెరుగుదలపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఈ జిల్లాలో సుమారు 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా, జనాభా పెరుగుదల, భౌగోళిక విస్తీర్ణం, పట్టణీకరణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య 14 నుంచి 15 వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేకంగా మిర్యాలగూడ, నల్గొండ, మునుగోడు ప్రాంతాల్లో జనాభా అధికంగా ఉండటం, పట్టణ విస్తరణ వేగంగా జరగడం వల్ల కొత్త నియోజకవర్గాల ఏర్పాటుకు అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. మిర్యాలగూడలో పట్టణ–గ్రామీణ విభజన ఆధారంగా రెండు స్థానాలుగా విభజించే అవకాశముండగా, నల్గొండ నియోజకవర్గం విస్తీర్ణం దృష్ట్యా అదనంగా ఒక సీటు ఏర్పడే అవకాశం ఉంది. మునుగోడుచౌటుప్పల్ పరిసర ప్రాంతాలు హైదరాబాద్ ప్రభావంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నందున అక్కడ కూడా కొత్త నియోజకవర్గం ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు ఉన్నట్లు భావిస్తున్నారు. దేవరకొండ వంటి విస్తారమైన గిరిజన నియోజకవర్గంలో భౌగోళిక పరిమాణం ఎక్కువగా ఉండటంతో, భవిష్యత్‌లో మరో ఎస్ టి రిజర్వ్ సీటు సృష్టించే అవకాశాన్ని కూడా నిపుణులు సూచిస్తున్నారు. హుజూర్‌నగర్, కోదాడ బెల్ట్‌లో జనాభా సాంద్రతను బట్టి స్వల్ప మార్పులు లేదా సరిహద్దు సవరణలు జరిగే అవకాశం ఉంది.మొత్తంగా చూస్తే, ఉమ్మడి నల్గొండ జిల్లాలో కనీసం 2 నుంచి 3 అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉండగా, ఈ మార్పులు ప్రాంతీయ రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేయడమే కాకుండా కొత్త నాయకత్వానికి అవకాశాలను కూడా తీసుకురానున్నాయి. జనాభా, ప్రాంతీయ సమతౌల్యం, పరిపాలనా సౌలభ్యం వంటి అంశాల ఆధారంగా తుది నిర్ణయం తీసుకోబడనుంది.ఎప్పుడూ చర్చలోనే మిర్యాలగూడ నియోజకవర్గం. డెలిమిటేషన్‌తో మళ్లీ ఫోకస్ తో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. మళ్లీ హాట్ టాపిక్‌గా మిర్యాలగూడ రాజకీయ చర్చల్లో ముందుండే మిర్యాలగూడ కారణాలేంటి. మారుతున్న సమీకరణాలు. ఫోకస్‌లోకి మిర్యాలగూడ.ఉమ్మడి నల్గొండ జిల్లాలో భవిష్యత్‌లో జరగబోయే డెలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం విభజనకు అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం మిర్యాలగూడ నియోజకవర్గంలో పట్టణంతో పాటు విస్తారమైన గ్రామీణ ప్రాంతాలు ఉండటంతో, జనాభా, భౌగోళిక విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతాన్ని రెండు భాగాలుగా విభజించే అవకాశం కనిపిస్తోంది.ఈ క్రమంలో మిర్యాలగూడ పట్టణం మరియు పరిసర అర్బన్ ప్రాంతాలను కలిపి ఒక ప్రత్యేక అర్బన్ నియోజకవర్గంగా, అలాగే దామరచర్ల, సమీప గ్రామీణ మండలాలను కలిపి మరో కొత్త రూరల్ నియోజకవర్గంగా రూపుదిద్దుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ విభజన జరిగితే పట్టణ ప్రాంతంలో అభివృద్ధి, ఉద్యోగాలు, మౌలిక వసతులు ప్రధాన అంశాలుగా మారగా, గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం, నీటిపారుదల, స్థానిక సామాజిక సమీకరణాలు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.మొత్తంగా చూస్తే, మిర్యాలగూడ నియోజకవర్గ విభజన వల్ల ప్రాంతీయ రాజకీయ సమీకరణాల్లో మార్పులు చోటు చేసుకోవడంతో పాటు కొత్త నాయకత్వానికి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది.




# మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం

**ఈగల్ ఫోర్స్ జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. విజయ్ రామ్ కుమార్**

**ప్రతి తల్లి తండ్రి పిల్లలను డ్రగ్స్ నుంచి కాపాడుకోవాలి**

**బోనకల్ ఎస్ఐ పొదిలి వెంకన్న**

**మాదకద్రవ్యాలు ప్రమాదకరం**

**మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి**

బోనకల్, మార్చి 24 :: మాదకద్రవ్యాలతో కొన్ని జీవితాలు నాశనం అవుతాయని ఈగల్ ఫోర్స్ ఖమ్మం జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. విజయ్ రామ్ కుమార్ అన్నారు. ప్రతి తల్లి తండ్రి పిల్లలను డ్రగ్స్ నుంచి కాపాడుకోవడానికి కృషి చేయాలని బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు. మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి ఎంతో ప్రమాదకరమని మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి అన్నారు. ఈగల్ ఫోర్స్ ఖమ్మం జిల్లా, బోనకల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయము నందు మాదకద్రవ్యాల వినియోగం పై మంగళవారం అవగాహన సదస్సును బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. మోటమర్రి లో సర్పంచ్ మర్రి సురేష్ , ముష్టికుంట్లలో సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, కలకోటలో పైడిపల్లి అనిత అధ్యక్షతన కూడా అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈగల్ ఫోర్స్ జిల్లా ఇన్స్పెక్టర్ వి విజయ్ రామ్ కుమార్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాలు అంటే ఏమిటి పోషకాలు లేదా శరీరానికి అవసరమైన ఆహార పదార్థాలు కాకుండా ఒక జీవి శరీరంలోకి ప్రవేశించినప్పుడు దానిపై జీవక్రియ ప్రభావం చూపే ఏ రసాయన పదార్థానైనా డ్రగ్ అంటారని తెలిపారు. ఈ డ్రగ్స్ తీసుకోవడం ద్వారా చర్మంపై ప్యాచ్ ద్వారా గ్రహించటం సపోజిటరి లేదా నాలుక కింద కరిగించుకోవడం వంటి వివిధ మార్గాల ద్వారా సేవిస్తున్నారన్నారు. ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు.ప్రధానంగా యువత వీటికి బానిసగా మారుతున్నారన్నారు. సైకో యాక్టివ్ డ్రగ్స్ అనేవి కేంద్ర నాడీ వ్యవస్థ పనితీరుపై ప్రభావం చూపి అవగాహన మానసిక స్థితి స్పృహను మార్చే పదార్థాలని తెలిపారు. డ్రగ్స్ వాడే వ్యక్తులు మానసిక అస్థిరతకు గురై అది హింసకు దారితీస్తుంది అని తెలిపారు పిల్లల కూడా డ్రగ్స్ బారిన పడటం ప్రస్తుతం అత్యంత ఆందోళనకరమైన విషయం అన్నారు. మాదకద్రవ్యాలు మన భవిష్యత్తును నాశనం చేస్తాయని, మాదక ద్రవ్యాల వ్యసనం కుటుంబాలను బలహీన పరుస్తుంది అన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు వచ్చి మాదగద్రవ్యాల నుండి తెలంగాణను రక్షించడానికి ఐక్యంగా ముందుకు నిలబడాలని కోరారు. డ్రగ్స్ తీసుకున్న వ్యక్తి స్నేహితులకు కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటారన్నారు. డ్రగ్స్ వాడటానికి నిరంతరం ఏదైనా ప్రైవేట్ లేదా రహస్య స్థానం కోసం వెతుకుతుంటారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై నిత్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రధానంగా యువత దీనికి బానిసగా మారుతుందని ఇందులో తల్లిదండ్రుల వైఫల్యం కూడా అక్కడక్కడ కనిపిస్తుందన్నారు.డ్రగ్స్ ఒక వ్యసనామని, కేవలం ఒక వ్యక్తి జీవితాన్ని మాత్రమే నాశనం చేయదని ఆ కుటుంబాన్ని మొత్తాన్ని నాశనం చేస్తుందని , డ్రగ్స్ దారిలోకి వెళ్లే ముందు తల్లిదండ్రులు తోబుట్టువులు స్నేహితులు గుర్తుతెచ్చుకోవాలని సూచించారు. ఎంపీడీవో రురావత్ రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, సర్పంచ్ బానోత్ జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా బోనకాలు ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అధికారులు పంపిణీ చేశారు. అనంతరం బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడే మానవహారం నిర్వహించారు. డ్రగ్స్ కి దూరంగా ఉంటాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మధిర డిప్యూటీ డిఆర్ఓ నిమ్మతోట వెంకటలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పంతంగి రమాదేవి, హెల్త్ సూపర్వైజర్ టి స్వర్ణ మారతమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, బోనకల్, ముష్టికుంట్ల, కలకోట, మోటమర్రి ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా చోద్యం చూస్తున్న రాష్ట్రప్రభుత్వం

- అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు ఇవ్వరా అంటున్న కాంటాక్టర్లు
- ఆస్తులు అమ్మి, బంగారం కూదవ పెట్టి, అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు ఇవ్వడంలో జాప్యం ఎందుకు
- ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం పనిచేసే కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వరా ?
- ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క 20% కమిషన్ ఇస్తేనే బిల్లు ఇస్తాం అంటున్న ఆర్థిక శాఖ
- జీవో 94 ను ఇంప్లిమెంట్ చేయని అధికారులు పట్టించుకోని ఉన్నతాధికారులు ఇంజనీరింగ్ అధికారులు చదువుకున్నారా లేక సర్టిఫికెట్ కొనుకున్నారా అన్న అనుమానం సంగిశెట్టి రవీందర్ సాగర్



గంగి కృష్ణ హైదరాబాద్ మార్చ్ 25 (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న ఆర్థిక శాఖ అంటున్న కాంట్రాక్టర్ గౌని సైదులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ గౌని సైదులు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంజనీరింగ్ సంస్థలలో అభివృద్ధి పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు సంవత్సరాల కొద్దీ బిల్లులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ఆర్థిక శాఖ 20%



సంగిశెట్టి రవీందర్ యం యం సి వైస్ ప్రెసిడెంట్

కమిషన్ కోసం ఇబ్బంది పెడుతున్నారు అంటూ ఆయన తెలిపారు. అప్పులు తెచ్చి, నగలు కుదువ పెట్టి, ఆస్తులు అమ్మి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తూ వాళ్ల బతుకు చిన్న బిన్నం అయ్యేలా ప్రభుత్వం, అధికారులు చేస్తున్నారంటూ ఆయన తెలిపారు. ఒక పనిని టెండర్లో తీసుకొని పని పూర్తి చేసి బిల్లు తీసుకోవాలంటే అధికారులకు 15%, ఆర్థిక శాఖకు 20% లంచాలు ఇస్తే నాణ్యత ఎక్కడ ఉంటుంది అందులో మిగులుబడి ఎంతఅని, అన్ని కోణాలలో ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలని ప్రభుత్వం మాకు ఇచ్చే రేటులో బయట దొరికే మెటీరియల్ రేట్లలో 15 నుంచి 20 శాతం వరకే మాకు మిగులుబడి ఉంటుందని అది కూడా అధికారులు, ఆర్థిక శాఖ తీసుకుంటే మాకు మిగులుబడి ఎక్కడ ఉంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వ్యాపారి వ్యాపారం చేస్తే మిగులుబడి చూస్తాడు తప్ప లోటులో పనిచేయాలని ఏ వ్యాపారి కూడా అనుకోడని, అలా అయితే ఏ వ్యాపారం కూడా నిలవదని అందుకే రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేయాలంటే కాంట్రాక్టర్లు ఆలోచిస్తున్నారని అధికారులు ఆర్థిక శాఖ ఈ రెండు వ్యవస్థలలో మార్పు రాకుంటే కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో వాళ్ళ బతుకులు చిన్నాభిన్నమే కావడం కాకుండా అభివృద్ధి పనులు కుంటుపడతాయని, జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న కాంట్రాక్టర్లకు ఆరు నెలలు 9 నెలలు సంవత్సరం కూడా కాలం గడుస్తుందని, జిహెచ్ఎంసి లో గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం ఒకే రీతిలో వ్యవహరిస్తున్నారని కాంట్రాక్టర్కు ఇచ్చే బిల్లును బ్యాంకుతో అనుసంధానం చేసి మాకు ఇచ్చే డబ్బులని బ్యాంకుతో లింకు చేసి లోన్ రూపంలో ఇస్తూ అక్కడ బ్యాంకుకు వడ్డీ కట్టడం, మున్సిపాలిటీలలో పనులకు ఆర్థిక శాఖకు, అధికారులకు ఇంత మొత్తంలో పోతే ఏ మొత్తంలో మిగులుతుందని ఒక్కసారి ఇంజనీరింగ్ శాఖ నిపుణులు అంటున్నారని ఆయన అన్నారు.

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేసిన కాంట్రాక్టర్ కు బిల్లు రాక ఇబ్బందులు

ఈ ప్రొక్యూర్మెంట్ లో పాల్గొని టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ గంగి కృష్ణ 20 లక్షల పనిని పూర్తి చేయడం జరిగిందని అందులో 15.7 లక్షలు రికార్డు కాగా 8 లక్షల రూపాయలు బ్యాంకు చెక్కు ఇచ్చారని, ఇంకా 7.5 డబ్బులు లేవంటూ ఎస్ టి ఓ చెక్కు గత సంవత్సరం 26-5-2025, రూ. 7.70 తేదీనాడు చెక్కు ఇవ్వగా ఆ మరుసటి రోజు ఎస్ టి ఓ ఆఫీస్ లో చెక్కు సమర్పించగా ఇప్పటివరకు చెక్కు పాస్ కాలేదు అంటూ ఆర్థిక శాఖలో 20% డబ్బులు ఇస్తేనే బిల్లు పాస్ అవుతుందని, 20% డబ్బులు ఇవ్వలేక ఆవేదన చెందుతున్న కాంట్రాక్టర్ గంగి కృష్ణ అని ఆయన అన్నారు.

బిల్లులపై అధికారుల కమిషన్లు లంచాలు:

బిల్లులు ఇచ్చే పద్ధతిలో లంచాల వివరాలు : రాష్ట్రంలో ప్రతి సంస్థలు ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కాంట్రాక్టర్ టెండర్ లో పని తీసుకొని పని పూర్తి చేసిన తర్వాత అసిస్టెంట్ ఇంజనీర్ కు 3%, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు 2%, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు 2%, డిప్యూటీ కమిషనర్ కు 1%, జోనల్ కమిషనర్ కు 1%, క్వాలిటీ కంట్రోల్ కు 0.5%, ఆడిట్ సెక్షన్కు 0.5%, అకౌంట్ సెక్షన్ 0.5%, బడ్జెట్ స్టిక్కరింగ్ సెక్షన్కు 0.5% ఇలా సుమారు 15% వరకు అధికారులు లంచాల రూపంలో తీసుకుంటే కాంట్రాక్టర్లకు మిగిలేది ఎంత అని ఇంజనీరింగ్ శాఖ నిపుణులు అంటున్నారని తెలిపారు.

ప్రభుత్వ సంస్థలో పనిచేసిన కాంట్రాక్టర్ల ఆవేదన :

అప్పులు తెచ్చి, నగలు కుదువ పెట్టి, ఆస్తులు అమ్మి తెచ్చిన డబ్బులు అభివృద్ధి పనుల చేస్తే బిల్లులు ఇవ్వకుండా అధికారులు ఇబ్బంది పెట్టడం, ఆర్థిక శాఖ నిధులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం, మెటీరియల్ తెచ్చుకున్న సంస్థల వ్యక్తుల వద్ద మాట పోవడం ఇన్ని ఇబ్బందుల మధ్యన కాంట్రాక్టర్ కుటుంబంలో జరిగే శుభకార్యాలు, అశుభ కార్యాలకు చిన్న చిన్న శుభకార్యాలకు ఇబ్బందులు పడుతూ అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు ఇవ్వకపోవడంతో గతంలో ఎంతోమంది కాంట్రాక్టర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, హార్ట్ ఎటాక్ వచ్చి మరణించిన దాఖలాలు ఎన్నో ఉన్నాయని ఇవన్నీ పరిగణంలోకి తీసుకొని బిల్లును త్వరగా ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టి పెట్టి కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా ఇచ్చినట్లయితే మన రాష్ట్రం మన దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని లేకుంటే అభివృద్ధి కుంటుపడుతుందని, అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లు ఆత్మహత్యలకు పాల్పడం ఇది ఎంతవరకు సమంజసమని మేధావులు ఆర్థిక నిపుణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ వైస్ ప్రెసిడెంట్ సంగిశెట్టి రవీందర్ సాగర్ వివరణ: సంగిశెట్టి రవీంద్ర సాగర్ వివరణ కోరగా ప్రభుత్వం అభివృద్ధి




బోడుప్పల్ సర్కిల్ ఆఫీస్ గంజి కృష్ణ కాంట్రాక్టర్ చెక్

చేసే కాంట్రాక్టర్ల పట్ల వివక్ష చూపుతున్నారని కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించాలని చెల్లించకుంటే అభివృద్ధి పనులు కుంటుపడతాయని, కొంతమంది అధికారులు కాంట్రాక్టర్లను ఇబ్బంది పెడుతూ అక్రమంగా ముడుపులు తీసుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కొంతమంది ఇంజనీరింగ్ అధికారులకు 94 జీవో పూర్తి స్థాయిలో ఇంప్లిమెంటేషన్ చేయడం లేదంటూ ఆయన తెలిపారు. ఉదాహరణకు: 94 జీవోలోని పేజి నెంబర్ 7లో క్రమసంఖ్య 5 లో ఉన్నటువంటి ఈఎండి కి సంబంధించిన విషయంలో ఎస్టిమేట్ కాంట్రాక్ట్ వ్యాల్యూ, కాంట్రాక్టు వ్యాల్యూవుకు తేడా లేకుండా కాంట్రాక్టర్లను ఇబ్బంది పెడుతూ అగ్రిమెంట్ సమయంలో నానా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని ఆయన తెలిపారు.



చిలుక సైదులు కాంట్రాక్టర్

ఈ సమస్యను పరిష్కరించడానికి భారత్ చర్చల ద్వారా పరిష్కారాన్ని ఎంచుకుంది అని మోదీ చెప్పారు.

## హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఎస్‌సి హోదాకు అర్హులు



న్యూఢిల్లీ : హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఎస్‌సి హోదాను పొందగలరన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు మంగళవారం సమర్థించింది. క్రైస్తవ మతం సహా ఒక వ్యక్తి ఏ మతంలోకి మారినా, ఎస్‌సి కమ్యూనిటీ సభ్యులకు లభించే ప్రయోజనాలను పొందలేరని పేర్కొంది. "హిందూ మతం కాకుండా వేరే మతాన్ని అనుసరించే ఏ వ్యక్తి కూడా షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తిగా పరిగణించబడరు" అని నిర్దేశించే రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఉత్తర్వు, 1950లోని క్లాజ్ 3ను జస్టిస్ పి.కె.మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పులో ప్రస్తావించింది. ఈ నిబంధన కింద ఉన్న పరిమితి సంపూర్ణమైనదని పేర్కొంది. 1950లోని క్లాజ్ 3లో పేర్కొనబడని ఏ మతంలోకి అయినా ఎస్‌సి సభ్యుడు మారితే, అతను రిజర్వ్ కేటగిరీ హోదాను కోల్పోవడానికి దారితీస్తుందని కోర్టు పేర్కొంది. క్రైస్తవమతంలోకి మారిన ఎస్‌సి వ్యక్తి, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నివారణ) చట్ట ఉల్లంఘన జరిగిందని వాదించలేరని తెలిపింది. క్రైస్తవమతంలోకి మారి, ప్రస్తుతం పాస్టర్‌గా వ్యవహరిస్తున్న ఒక వ్యక్తి, తనపై దాడికి పాల్పడ్డారంటూ కొంతమంది వ్యక్తులపై షెడ్యుల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నివారణ ) చట్ట కింద దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులిచ్చింది.ు

## యుద్ధం వల్ల భారత్‌కు ఈ సవాళ్లు ఎదురయ్యాయి

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం వేళ చోటుచేసుకున్న పరిస్థితులపై ఇవాళ రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. చర్చలు, దౌత్యం ద్వారానే ఇరాన్ యుద్ధానికి పరిష్కారమని, ఉద్రిక్తత తగ్గించేందుకు భారత్ ప్రయత్నాలు చేసిందని అన్నారు. దేశం ఐక్యంగా ఉంటే ఏ సవాలునైనా ఎదుర్కోగలమని తెలిపారు. 'యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. భారత్‌కు ఆర్థిక, భద్రత, మానవతా సవాళ్లు ఎదురయ్యాయి. గల్ఫ్ దేశాల్లో దాదాపు కోటి మంది భారతీయులు ఉన్నారు. వారి భద్రతకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. ఇప్పటివరకు 3.75 లక్షల భారతీయులు స్వదేశానికి తిరిగి వచ్చారు. ఇరాన్ నుంచి సుమారు 1,000 మంది భారతీయులను తరలించాం. అందులో 700 మందికి పైగా మెడికల్ విద్యార్థులు ఉన్నారు. విదేశాల్లోని భారత మిషన్లు 24/7 సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. హెల్ప్‌లైన్‌లు, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశాం. హోర్మూజ్ జలసంధిలో నౌకాయానం కష్టతరం. అయినప్పటికీ ఇంధన సరఫరా అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నాం. భారత్ వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నుల చమురు నిల్వలు ఉన్నాయి. ప్రస్తుతం 41 దేశాల నుంచి ఇంధన దిగుమతులు జరుగుతున్నాయి. ఎల్పీజీలో దేశీయ వినియోగానికి ప్రాధాన్యం ఇస్తున్నాం. దేశీయ ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టాం. ఎథనాల్ బ్లెండింగ్ వల్ల చమురు దిగుమతులు తగ్గిస్తున్నాం. రైల్వే విద్యుతీకరణతో డీజిల్ వినియోగం తగ్గిస్తున్నాం. ఎరువుల సరఫరా కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. విద్యుత్ డిమాండ్‌కు తగిన బొగ్గు నిల్వలు ఉన్నాయి. రిన్యూవబుల్ ఎనర్జీలో భారత్ పురోగతి సాధించింది. తప్పుడు ప్రచారం, బ్లాక్ మార్కెటింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటాం. మనముందు చాలా సవాళ్లు ఉన్నాయి. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుంది. విదేశాల్లో ఉన్న భారతీయులందరి రక్షణకు చర్యలు తీసుకుంటున్నాం. గల్ఫ్ దేశాల్లోని భారతీయులు యుద్ధ సంక్షోభంలో చిక్కుకున్నారు' అని మోదీ చెప్పారు.



## అక్కడ నుంచే విజయ్ ఎన్నికల ప్రచారం?



చెన్నై: ఎన్నికల పనులను పర్యవేక్షించడం కోసం చెన్నైలోని పెరంబూర్ ప్రాంతంలో తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ఓ బంగ్లాను కొనుగోలు చేసినట్లు సమాచారం. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న ఒకే విడతలో జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో డీఎంకే కూటమి, ఏఐఏడీఎంకే కూటమి, నామ్ తమిళర్ కట్చి, తమిళగ వెట్రి కళగం మధ్య చతుర్ముఖ పోటీ నెలకొంది. మొదటిసారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతోంది. ఇప్పటికే పుదుచ్చేరి అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినప్పటికీ, తమిళనాడు అభ్యర్థుల జాబితాను ఇంకా విడుదల చేయలేదు. అయితే, చెన్నైలోని పెరంబూర్ నియోజకవర్గం నుంచి విజయ్ స్వయంగా పోటీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే, పెరంబూర్ పరిధిలోని కొడుంగయ్యూర్ సమీపంలోని కన్నదాసన్ నగర్‌లో విజయ్ ఓ బంగ్లాను సొంతంగా కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రచార సమయంలో ఈ బంగ్లాలోనే ఉండి పనులు పర్యవేక్షించాలని విజయ్ భావిస్తున్నారని.. రేపు ఉదయం(బుధవారం) ఈ బంగ్లాలో పూజా కార్యక్రమాలు జరగనున్నాయని సమాచారం. తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, ఈ నెల 30 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతోంది. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# ఇరాన్ ఊబిలో ట్రంప్!

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాల దురాక్రమణ యుద్ధం పద్దెనిమిదో రోజుకు చేరుకున్నా ఆ రెండు దేశాలకూ దారీతెన్నూ తోచడం లేదు. మంగళవారం కీలకమైన ఇద్దరు ఇరాన్ నేతలు అలీ లారిజానీ, సులేమానీలనూ, బుధవారం మరో అగ్రశ్రేణి నేత ఇస్మాయిల్ ఖతీబ్‌నూ హతమార్చామని అమెరికా, ఇజ్రాయెల్ ఘనంగా చెప్పుకున్నా ఈ పరిణామాల తక్షణ ప్రభావం పెద్దగా లేదని ఇరాన్ సాగిస్తున్న ప్రతిదాడులే నిరూపిస్తున్నాయి. యుద్ధకాలంలో ఎవరి ఆదేశాల కోసమూ ఎదురుచూడకుండా ఏయే దశల్లో ఎలా స్పందించాలో దేశం నలుమూలలా మోహరించి ఉన్న సైనిక దళాలకు ముందే నిర్దేశించి ఉండటం ఇందుకు కారణం. యుద్ధరంగంలో సాధిస్తున్న విజయాల గురించి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏం చెప్పుకుంటున్నా ఆయనకు ప్రతికూలతలే ఎదురవుతున్నాయని మంగళవారం నాటి రెండు పరిణామాలు చాటుతున్నాయి. హోర్మూజ్ జలసంధి విముక్తికి యుద్ధ నౌకలతో, విమానాలతో తరలి రావాలన్న ట్రంప్ పిలుపును నాటో దేశాలు తిరస్కరించాయి. 'మీ యుద్ధంతో మాకేమిటి సంబంధమ'ంటూ ఎదురు ప్రశ్నించాయి. దానికితోడు అమెరికా జాతీయ ఉగ్రవాద వ్యతిరేక కేంద్రం (ఎన్‌సీటీసీ) చీఫ్ జో కెంట్ తన పదవికి రాజీనామా చేశారు. అమెరికా భద్రతకు ఏమాత్రం ముప్పులేని ఇరాన్‌పై యుద్ధం ప్రకటించటం అనైతికమని ఆయన ప్రకటించారు. జో కెంట్ మొదటి నుంచీ ట్రంప్‌కు గట్టి మద్దతుదారు. 'మాగా' ఉద్యమ సూత్రధారుల్లో ఒకరు. ట్రంప్ చుట్టూ చేరిన పాలనా వ్యవస్థలోని ఇజ్రాయెల్ అనుకూలురు, ప్రధాన మీడియా ఆయన్ను పక్కదోవ పట్టించాయన్నది కెంట్ అభియోగం. ట్రంప్‌ది అమాయకత్వమా, మూర్ఖత్వమా అన్న సంగతలా ఉంచి అమెరికా అధ్యక్షులుగా ఎవరున్నా ఇజ్రాయెల్ మాటే చెల్లుబాటవుతున్నదని చరిత్ర చూస్తే తెలుస్తుంది. అయితే ప్రస్తుత యుద్ధం ఇజ్రాయెల్ కోసమే అయినా రెండు దేశాలూ సమాన స్థాయిలో ఇరాన్‌పై విరుచుకుపడుతున్నాయి. అమెరికా ఇంతవరకూ 7,000 లక్ష్యాలపై విరుచుకుపడగా, ఇజ్రాయెల్ 7,600 దాడులు చేసిందని సోమవారం అమెరికా సెంట్రల్ కమాండ్ లెక్కలు చెబుతున్నాయి. సైనికంగా ఇరాన్‌ను బలహీనపరచటం శక్తిమంతమైన అమెరికాకు



పెద్ద కష్టం కాకపోవచ్చు. ఇరాన్ దగ్గరున్న డ్రోన్‌లూ, క్షిపణులూ కాలం గడుస్తున్నకొద్దీ తగ్గిపోవచ్చు. అదే పరిస్థితి కాస్త వెనకో ముందో ఇజ్రాయెల్, అమెరికాలకు కూడా ఎదురవుతుంది. కానీ దీర్ఘకాలం ఈ యుద్ధాన్ని సాగదీయటం ద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థనూ, ఆ తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థనూ కోలుకోలేని విధంగా దెబ్బతీసే శక్తి ఇరాన్‌కుంది. గత నెల 24న జాతినుద్దేశించి ట్రంప్ ప్రసంగించినప్పుడు అందులో ఎక్కడా ఇరాన్ ప్రస్తావన లేదు. ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలు, ద్రవ్యోల్బణం గురించే ఆయన ఏకరువు పెట్టారు. ఇప్పుడు హోర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించటంతో అవి పట్టపగ్గాల్లేకుండా విజృంభిస్తున్నాయి. మున్ముందు మరింత ఉగ్రరూపం దాలుస్తాయి. అందుకే ట్రంప్ విజయాలేవీ అమెరికన్లను రంజింప జేయలేక పోతున్నాయి. కనుకనే అందరిపైనా ట్రంప్ ఆగ్రహావేశాలతో రగిలిపోతున్నారు. మాట వినని నాటో మాత్రమే కాదు... నిలదీస్తున్న రిపబ్లికన్లు, యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న 'మాగా' ఉద్యమ కారులు ఆయన్ను కుదురుగా ఉండనీయటం లేదు. ఆయన చేస్తున్న పరస్పర విరుద్ధ ప్రకటనలే అందుకు రుజువు. తొలుత బ్రిటన్ సాయాన్ని అర్థించి, ఆ తర్వాత హోర్మూజ్ విముక్తికి సహకరించమని నాటోతోపాటు చైనాను కూడా వేడుకుని, వారంతా నిరాకరించాక ఇరాన్‌ను ఒంటరిగానే ఎదుర్కొంటామంటూ ఆర్భాటంగా ప్రకటించడం ఆయన మానసిక స్థితిని వెల్లడిస్తోంది. నాటోను కోరడంలో వింతేమీ లేదు. కానీ ఆర్థిక రంగంలో సవాలుగా మారిన చైనాను అర్థించటం ట్రంప్ బలహీనతను బయటపెడుతోంది. 2003 నాటి ఇరాక్ దురాక్రమణ అమెరికాను ఆర్థికంగా దెబ్బతీస్తే, ఆ మేరకు చైనా లాభపడింది. ఇప్పుడు సైతం చైనా అలాంటి అవకాశం కోసమే ఎదురుచూస్తుండగా, అది సాయ పడుతుందని ట్రంప్ ఎలా అనుకున్నారో అనూహ్యం. మొత్తానికి ఆయన ఇరాన్ అనే ఊబిలో దిగబడ్డారు. దాన్నుంచి బయటపడటం సులభమేం కాదు.